సూర్య www.suryaa.com 18వ వసంతంలోకి ...
visit us @ http://epaper.suryaa.com

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...
APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్ఎడిషన్
www.suryaepaper.com చూడండి.

సంపుటి 18 | సంచిక 230
గురువారం | 12 జూన్ 2025 | హైదరాబాద్
| పేజీలు 10+8 | వెల: రూ. 6.50
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

అనుగ్రహం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : ఉత్తరాయణం - వసంత ఋతువు, జ్యేష్ఠ బహుళ పాడ్యమి మ.1.32, మూల రా.9.32 వర్జ్యం రా.7.50 నుంచి 9.32 వరకు
రాహుకాలం మ.1.30 నుంచి 3.00 వరకు దుర్ముహూర్తం ఉ.9.47 నుంచి 10.39 వరకు తిరిగి మ.2.59 నుంచి 3.51 వరకు

## ఉగ్రవాదంపై ప్రపంచానికి
# ఐక్య సందేశం

● ఉగ్రవాదం ప్రపంచ దేశాల సమస్య ● కేవలం భారత్-పాక్ అంశం కాదని స్పష్టీకరణ ● పశ్చిమ దేశాల ద్వంద్వ వైఖరి ● సమస్యల పరిష్కారానికి యుద్ధాలు మార్గం కాదు ● చర్చలకే భారత్ ప్రాధాన్యం ● ఐరోపా కంపెనీలకు చైనా కంటే భారత్ ఎంతో మెరుగైన, సురక్షితమైన భాగస్వామి ● ప్రతిపక్షాలను ప్రశంసించిన ప్రధాని నరేంద్ర మోడీ

ఉగ్రవాదానికి వ్యతిరేకంగా భారతదేశం ఐక్యంగా ఉందన్న సందేశాన్ని ప్రపంచానికి తెలియజేయడంలో దౌత్య బృందాలు విజయం సాధించాయని ప్రధాని మోడీ అన్నారు. పాకిస్థాన్ ఉగ్రవాద వైఖరిని ప్రపంచ దేశాలకు తెలియజేసేందుకు అధికార-ప్రతిపక్షాలతో కూడిన ఏడు బృందాలను ఆయా దేశాలకు కేంద్రం పంపించింది. ఆపరేషన్ సిందూర్ గురించి ప్రపంచ అధినేతలకు వివరించారు. అయితే మంగళవారం ప్రధాని మోడీ తన నివాసంలో దౌత్య బృందాలకు ప్రత్యేక విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా దౌత్య బృందాలతో ప్రత్యేకంగా చర్చించారు. దౌత్య బృందాలను ప్రత్యేకంగా మోడీ ప్రశంసించారు.



6లో

## పహల్గాం ఉగ్రదాడి తర్వాత - భద్రతా చర్యలపై చర్చించరా?

● పార్లమెంటులో చర్చించాలని కాంగ్రెస్ డిమాండ్ ● చైనా, పాక్‌ల విషయంలో అఖిలపక్షం అభిప్రాయాన్నీ తీసుకోండి ● ప్రధాని మోడీని డిమాండ్ చేసిన కాంగ్రెస్ పార్టీ

6లో

## ప్రధానితో భేటీ కావాలంటే కోవిడ్ టెస్టు తప్పనిసరి!



6లో

● దేశంలో 7వేలు దాటిన కరోనా కేసులు ● ఈ క్రమంలోనే ప్రధానిని కలిసే వారికి పరీక్షలు ● మంత్రులు, ఇతర ప్రముఖులకు తప్పనిసరి ● ఆర్టీపీసీఆర్ టెస్టులు చేయించుకునేలా ఏర్పాట్లు

## ట్రంప్‌తో గొడవపై మస్క్ పశ్చాత్తాపం



6లో

● పోస్టులు చాలా దూరం వెళ్లాయని వ్యాఖ్య ● తను చేసిన వ్యాఖ్యలపై విచారం ● సోషల్ మీడియా వేదికగా టెస్లా అధినేత ఎలాన్ మస్క్ ప్రకటన

## రేర్ ఎర్త్ మెటీరియల్స్‌పై అమెరికా-చైనా మధ్య డీల్

### ప్రకటించిన డొనాల్డ్ ట్రంప్

వాణిజ్య ఒప్పందంలో భాగంగా అమెరికా, చైనాల మధ్య ముందస్తుగా రేర్ ఎర్త్ మెటీరియల్, చైనా విద్యార్థులకు వీసాలపై డీల్ పూర్తయినట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బుధవారం ప్రకటించారు.



6లో

## విజయవంతంగా
# కులగణన

● మేము పాటించిన విధానాన్ని కర్నాటకకు తెలియజేయడానికి ఢిల్లీకి వచ్చా ● నాతో సహా కర్నాటక సీఎం, ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే, కేసి వేణుగోపాల్, రాహుల్ గాంధీ సమావేశమయ్యాం ● నా దగ్గర ఉన్న శాఖలే కొత్త మంత్రులకు ఇస్తా ● ఒక్కడినే నిర్ణయం తీసుకోలేను కదా? ● పనిభారం ఎక్కువైందని ఏ మంత్రి అయినా చెప్తే..అప్పుడు ఆలోచిస్తా ● ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



2లో

## గంజాయి వివాదంలో చిక్కుకున్న సింగర్ మంగ్లీ?

మంగ్లీపై కేసు నమోదు చేసిన పోలీసులు

2లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## అమ్మ మాట
# అంగన్వాడి బాట

● పునఃప్రారంభమైన అంగన్వాడి కేంద్రాలు ● చిన్నారులకు గ్రాండ్ వెల్కమ్ ● మంత్రి సీతక్క ఆదేశాలతో అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులకు ఎగ్ బిర్యానీ ● చిన్నారుల ఆనందం ● ప్రారంభించిన మంత్రి సీతక్క



వేసవి సెలవుల అనంతరం రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడి కేంద్రాలు నేడు తిరిగి ప్రారంభమయ్యాయి. అమ్మ మాట అంగన్వాడి బాట బ్యానర్లతో ర్యాలీలు నిర్వహించి అంగన్వాడి కేంద్రాల వద్ద చిన్నారులకు అంగన్వాడి టీచర్లు, హెల్పర్లు స్వాగతం పలికారు. మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు ప్రారంభ దినం సందర్భంగా ప్రత్యేకంగా ఎగ్ బిర్యానీ లంచ్‌లో వడ్డించారు.

## రైతుకు కలిగే లాభనష్టాలను
# అంచనా వేయాలి

● అధికారులకు మంత్రి తుమ్మల ఆదేశం ● మార్కెటింగ్ అధికారులతో అత్యవసర సమీక్ష నిర్వహించిన మంత్రి తుమ్మల



2లో

## కేసీఆర్ అంటే ఒక చరిత్ర

● ఇరిగేషన్ విషయంలో కేసీఆర్‌ను విచారణకు పిలిచారంటే, హనుమంతుడి ముందు కుప్పిగంతులు లాంటిది ● ఈ దేశంలోని సమకాలీన రాజకీయ నాయకులలో ఎవరికీ ఉండదు : కేటీఆర్

## మహోద్యమంలా
# వనమహోత్సవం

● నాటిన ప్రతి మొక్కను బతికించాలి ● నీటి సదుపాయం విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి ● పండ్ల మొక్కలకు ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వాలి ● అన్నివర్గాల వారు ఈ బృహత్తర కార్యక్రమంలో భాగస్వామ్యం అయ్యేలా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలి ● రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ



2లో

## అంతా ఇంతే!




ఇంతకూ వస్తానన్నది ఎవరు...?

## బీసీల చరిత్ర
# తిరగరాస్తాం

● బీసీలను అందరు వాడుకొని వదిలేశారు ● ఇకపైగా అగ్ర కులాల ఆటలు సాగవు ● మేమెంతో మాకంతా అని ప్రజల్లోకి వెళ్తాం ● బీసీలను ఏకం చేస్తాం, రాజ్యాధికారాన్ని సాధిస్తాం ● మాస్ వ్యవస్థాపక అధ్యక్షులు కటకం నర్సింగరావు మన ఆలోచన సాధన సమితి (మాస్) నూతన కమిటీ ప్రకటన



మన ఆలోచన సాధన సమితి ఆధ్వర్యంలో ప్రజలను జాగృతం చేసి చరిత్ర సృష్టిస్తామని మన ఆలోచన సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు కటకం నర్సింగరావు అన్నారు. మన ఆలోచన సాధన సమితి స్థాపించి ఏడాదైన సందర్భంగా రాష్ట్ర రాజధానిలో బుధవారం రాష్ట్ర కమిటీని ప్రకటించారు.

## ముగిసిన కేసీఆర్
# విచారణ



2లో

● దైవ సాక్షిగా ప్రమాణం చేసిన గులాబీ బాస్ ● 50 నిమిషాల పాటు కొనసాగిన విచారణ ● 18 ప్రశ్నలను అడిగిన కమిషన్ చైర్మన్ పీసీ ఘోష్ ● రీ ఇంజనీరింగ్ చేయడానికి ప్రధాన కారణాలను సుదీర్ఘంగా వివరించిన కేసీఆర్

## కాళేశ్వరం రిపోర్ట్ వచ్చాక
# చర్యలు తప్పవు

● ఎంత పెద్దవాళ్లు ఉన్నా చట్టపరమైన చర్యలు ఉంటాయి ● జాతిపితగా చెప్పుకునే పెద్ద మనిషి కూడా విచారణకు హాజరు కావాల్సి వచ్చింది ● రిపోర్ట్ వచ్చాక చర్యలు తప్పవు.. ఎంత పెద్దవాళ్లు ఉన్నా వదలం : పొంగులేటి

కాళేశ్వరం ప్రాజెక్టుపై కేంద్ర కమిషన్ రిపోర్ట్ వచ్చాక చట్టపరమైన చర్యలు తప్పవని, ఎంత పెద్దవాళ్లు ఉన్నా వదలం అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హెచ్చరించారు. కాళేశ్వరం విచారణలో ఎలాంటి రాజకీయ కక్ష వేధింపులు ఉండవని స్పష్టం చేశారు. కమిషన్ ఇచ్చే రిపోర్ట్ ఆధారంగానే.. అందులో ఎవరి పాత్ర ఉంటే వారిపైనే చర్యలు ఉంటాయన్నారు.





# పునఃప్రారంభమైన అంగన్వాడి కేంద్రాలు

తెలంగాణ బ్యూరోప్రతినిధిః వేసవి సెలవుల అనంతరం రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడి కేంద్రాలు నేడు తిరిగి ప్రారంభమయ్యాయి. అమ్మ మాట అంగన్వాడి బాట బ్యానర్లతో ర్యాలీలు నిర్వహించి అంగన్వాడి కేంద్రాల వద్ద చిన్నారులకు అంగన్వాడి టీచర్లు, హెల్పర్లు స్వాగతం పలికారు. మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు ప్రారంభ దినం సందర్భంగా ప్రత్యేకంగా ఎగ్ బిర్యానీ లంచ్లో వడ్డించారు. పిల్లలు ఆనందంగా భోజనం చేయగా, ఎగ్ బిర్యానీను ఎంతో ఉత్సాహంగా ఆస్వాదించారు. తెలంగాణ చరిత్రలో తొలిసారిగా అంగన్వాడి కేంద్రాల్లో వెరైటీ ఫుడ్గా ఎగ్ బిర్యానీ వడ్డించడం గమనార్హం. ప్రతి రోజు ఒకే రకమైన భోజనం కాకుండా చిన్నారుల అభిరుచులకు అనుగుణంగా ఆహారంలో మార్పులు చేయాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. వీలైన చోట్ల చిన్నారులకు వెరైటీ ఫుడ్ అందించేందుకు మహిళా శిశు సంక్షేమ శాఖ చర్యలు తీసుకుంటోంది. ఈ తరహా పోషకాహారం అందించడం ద్వారా అంగన్వాడీ కేంద్రాల్లో అడ్మిషన్లు, హాజరు పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. టేస్ట్, న్యూట్రిషన్ రెండింటినీ సమపాళ్లలో అందిస్తూ అంగన్వాడీలపై పిల్లలు, తల్లిదండ్రుల్లో నమ్మకం పెరుగుతుందన్న విశ్వాసంతో ప్రభుత్వం ముందడుగు వేస్తోంది. ఈ సందర్భంగా రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్పర్సన్ సీతా దయాకర్ రెడ్డి, సభ్యులు పదుల సంఖ్యలో అంగన్వాడి కేంద్రాలను సందర్శించారు. అందిస్తున్న ఆహారం, విద్యా సేవలపై సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వం అంగన్వాడీల బలోపేతం కోసం తీసుకుంటున్న చర్యలను స్వయంగా పరిశీలించిన కమిషన్ హర్షం వ్యక్తం చేసింది.

హైదరాబాదులోని సైదాబాద్ లో గల సింగరేణి కాలనీలో అంగన్వాడి కేంద్రంలో వడ్డించిన ఎగ్ బిర్యానీనీ చిన్నారులు ఎంజాయ్ చేశారు.

చిన్నారుల అభిరుచి మేరకు మంత్రి సీతక్క ఆదేశానుసారం మొదటిరోజు ఎగ్ బిర్యానీ వడ్డించినట్లు అంగన్వాడీ టీచర్ అన్నపూర్ణ తెలిపారు. ప్రభుత్వ ప్రోత్సాహంతో అంగన్వాడి కేంద్రాల బలోపేతం కోసం తమ వంతు కృషి చేస్తామని వెల్లడించారు. అయితే ఉత్తరాది రాష్ట్రాల్లో అంగన్వాడి కేంద్రాల్లో కనీసం కోడిగుడ్లను కూడా ఇవ్వటం లేదు. అలాంటిది తెలంగాణలో ఏకంగా అంగన్వాడీ కేంద్రాల్లో ఎగ్ బిర్యాని వడ్డించడం విశేషం.

# తెలంగాణలో విజయవంతంగా కుల గణన

- మేము పాటించిన విధానాన్ని కర్నాటకకు తెలియజేయడానికి ఢిల్లీకి వచ్చా
- నాతో సహా కర్నాటక సీఎం, ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే, కేసి వేణుగోపాల్, రాహుల్ గాంధీ సమావేశమయ్యాం
- నా దగ్గర ఉన్న శాఖలే కొత్త మంత్రులకు ఇస్తా
- ఒక్కడినే నిర్ణయం తీసుకోలేను కదా?
- పనిభారం ఎక్కువైందని ఏ మంత్రి అయినా చెప్తే..అప్పుడు ఆలోచిస్తా
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



తెలంగాణ బ్యూరోప్రతినిధిః తన దగ్గర ఉన్న శాఖలే కొత్త మంత్రులకు ఇస్తానని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. హైదరాబాద్కు వెళ్లగానే అందరితో సంప్రదించి కొత్త మంత్రుల శాఖలపై నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. పనిభారం ఎక్కువైందని ఏ మంత్రి అయునా చెప్తే అప్పుడు ఆలోచిస్తానన్నారు. మంత్రుల శాఖల మార్పులు, చేర్పులపై తాను ఒక్కడినే అధిష్టానంతో చర్చించి నిర్ణయం తీసుకోలేనన్నారు. ఇటీవల జరిగిన మంత్రివర్గ విస్తరణ, శాఖల కేటాయింపుపై ఢిల్లీలో ఎలాంటి చర్చ జరగలేదని సీఎం తెలిపారు. మూడు రోజులుగా సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీలో ఉన్న విషయం తెలిసిందే.

ఢిల్లీలో మీడియాతో నిర్వహించిన చిట్చాట్లో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు. నా దగ్గర ఉన్న శాఖలే కొత్త మంత్రులకు ఇస్తాను. హైదరాబాద్కు వెళ్లగానే అందరితో సంప్రదించి కొత్త మంత్రులకు శాఖలకు కేటాయిస్తాను. పనిభారం ఎక్కువైందని ఏ మంత్రి అయినా నాకు చెప్తే అప్పుడు ఆలోచిస్తాను. ఇక్కడ మీకో విషయం చెప్పాలి.. మంత్రుల శాఖల మార్పులు, చేర్పులపై నేను ఒక్కడినే అధిష్టానంతో చర్చించి నిర్ణయం తీసుకోలేను. తెలంగాణ ఉప ముఖ్యమంత్రి, పీసీసీ అధ్యక్షుడు, తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జి లేకుండా.. మంత్రుల శాఖల మార్పులు, చేర్పులపై ఎలా నిర్ణయం తీసుకుంటాం అని సీఎం రేవంత్ పేర్కొన్నారు. తెలంగాణలో విజయవంతంగా పూర్తి చేసిన కుల గణనపై మేము పాటించిన విధానాన్ని కర్నాటకకు తెలియజేయడానికి నేను ఢిల్లీకి వచ్చాను. నాతో సహ కర్నాటక సీఎం, ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే, కేసి వేణుగోపాల్, రాహుల్ గాంధీ సమావేశమయ్యాం. కుల గణనలో కుల జనాబా లెక్కింపు ఒక అంశం మాత్రమే. వాస్తవానికి కుల గణన అన్నది సామాజిక, ఆర్థిక, విద్య, రాజకీయ సర్వే. స్థానిక సంస్థల్లో మేం చేసిన కుల గణన ప్రకారమే 42 శాతం బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు కాంగ్రెస్ పార్టీ అవకాశం ఇస్తుంది అని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు

# మహోద్యమంలా వనమహోత్సవం

- నాటిన ప్రతి మొక్కను బతికించాలి
- నీటి సదుపాయం విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి
- పండ్ల మొక్కలకు ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వాలి
- అన్నివర్గాల వారు ఈ బృహత్తర కార్యక్రమంలో భాగస్వామ్యం అయ్యేలా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలి
- రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ
- పీసీసీఎఫ్ డాక్టర్ సువర్ణతో పాటు వన మహోత్సవం 2025 పోస్టరు ఆవిష్కరించిన మంత్రి



తెలంగాణ బ్యూరోప్రతినిధిః తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టదలిచిన వనమహోత్సవం కార్యక్రమాన్ని ఫారెస్టు డిపార్టుమెంటు అధికారులు మహోద్యమంలా తీసుకొని ముందుకు వెళ్ళాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ చెప్పారు. వృక్షో రక్షిత రక్షితః నినాదాన్ని బలంగా ప్రజల్లోకి తీసుకెళ్ళాల్సిన అవసరం ఉందని ఆమె పునరుద్ఘాటించారు. వన మహోత్సవం–2025 పోస్టరు బుధవారం జూబ్లీహిల్స్ లోని తన నివాసంలో ఆవిష్కరించారు. పోస్టరు ఆవిష్కరణలో తెలంగాణ అటవీ ప్రధాన సంరక్షణాధికారిణి డాక్టర్ సువర్ణ, సీసీఎఫ్ ప్రియాంక వర్గీస్, సోషల్ ఫారెస్టు రామలింగం తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ... ఈ ఏడాది తలపెట్టబోయే వనమహోత్సవ కార్యక్రమం వంద శాతం విజయవంతం అయ్యేలా చూడాలన్నారు. అన్నివర్గాల వారు ఈ బృహత్తర కార్యక్రమంలో భాగస్వామ్యం అయ్యేలా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. నాటిన ప్రతీ మొక్కను బతికించడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. నాటిన మొక్కలకు నీటి సదుపాయం విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. పండ్ల మొక్కలకు ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. జిల్లాల్లో జూన్, జూలై, ఆగస్టు మాసాల్లో మొక్కలు నాటేందుకు ప్రణాళికతో ముందుకు వెళ్ళాలని సూచించారు. 2024 సంవత్సరం డిపార్టుమెంటువారీగా, డిస్టిక్ వారీగా రాష్ట్రవ్యాప్తంగా 20.02 కోట్ల మొక్కలు నాటాలని ప్రణాళికలు వేసుకోగా... 19.04 కోట్లు నాటినట్టు మంత్రి సురేఖ గుర్తు చేశారు. 95 శాతం మేరకు అంచనాలు రీచ్ అయినట్టు వెల్లడించారు. ఈ సారి 100 శాతం మనం పెట్టుకున్న టార్గెట్ రీచ్ కావాలని దిశానిర్దేశం చేశారు. ప్రతి గ్రామంలో వన నర్సరీల ద్వారా మొక్కలు పెంచి అదే గ్రామంలో నాటించడానికి ఏర్పాట్లు చేయాలని సూచించారు. గతంలో ఎదురైన అనుభవాలు, తప్పిదాలు పునరావృతం కాకుండా అవసరమైన జాగ్రత్తలను అధికారులు తీసుకోవాలన్నారు. ప్రతీ ఇంటికి మొక్కలు ఇచ్చి నాటేందుకు ప్రోత్సహించాలని చెప్పారు. ప్రజలు అడిగిన మొక్కలను అందజేయడానికి అధికారులు సిద్ధంగా ఉండాలన్నారు. ఇండ్లలో ప్రధానంగా పెంచే గులాబీ, మందార, సీతాఫలం, జామ, ఉసిరి, అల్ల నేరేడు, మునగ, కానుగ, తులసి, ఈత మొక్కలతో పాటు పలు ఔషధ మొక్కలు, పూల మొక్కలను సిద్ధం చేయాలని ఆదేశించారు. పూల మొక్కలను ప్రభుత్వ స్థలాలు, రహదారులకు ఇరువైపులా, పొలం, చెరువు గట్లు, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రైవేటు సంస్థలు, పరిశ్రమలు, కమ్యూనిటీ కేంద్రాలు, వైద్య శాలలు, అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల ఆవరణల్లో నాటేందుకు ప్రణాళిక రూపొందించాలని మంత్రి సురేఖ ఆదేశించారు. గతం కంటే ఈసారి మాన్ సూన్ ముందే వచ్చిందని... ఈ నేపథ్యంలో అందరూ సన్నద్ధంగా ఉండాలన్నారు. ఏ ఏరియాలో ఎటువంటి చెట్లు నాటాలో గుర్తించి ఆ విధంగా ముందుకు వెళ్ళాలని మంత్రి సూచించారు. ఈ దఫా వనమహోత్సవంలో ఈత, తాటి, వేప, చింత, కుంకుడు మొక్కలు నాటించాలన్నారు. పెద్ద ఎత్తున మొక్కలు నాటిన వారికి గుర్తించి ప్రోత్సాహకాలు ఇవ్వాలని మంత్రి సురేఖ అధికారులను ఆదేశించారు. మొక్కల పెంపకంలో ప్రత్యేకంగా కృషి చేసిన వారికి పలు విధాలుగా గుర్తింపు ఇవ్వాలని అటవీ శాఖ ఉన్నతాధికారులకు తెలిపిన మంత్రి కొండా సురేఖ.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం



తెలంగాణ బ్యూరోప్రతినిధిః రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, అందుకోసమే వారికి ఉచిత విద్యుత్, సాగునీరు, పెట్టుబడి సాయం, మద్దతు ధర అందిస్తున్నామని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. బుధవారం హుస్నాబాద్ నియోజకవర్గం పందిళ్ళ గ్రామంలో ఏరువాక పౌర్ణమి సందర్భంగా మంత్రి పొన్నం నాగలి దున్నారు. ఈ సందర్భంగా రైతులతో కలిసి పెసర విత్తనాలు చల్లారు. అనంతరం మంత్రి పొన్నం మాట్లాడుతూ

ఏరువాక పౌర్ణమి సందర్భంగా రైతు సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈరోజు రైతులు దుక్కి దున్ని విత్తనాలు వేస్తారు. రైతులు ఒక్క గుంట కూడా బీడు లేకుండా వరి, మొక్కజొన్న , ఆయిల్ ఫాం ఇతర ఏదైనా పంటలు వేయాలి

రైతులు ఎక్కడ ఖాళీ జాగా బీడు లేకుండా చూడాలి. రైతులకు ఏ ఇబ్బంది లేకుండా రైతుల సంక్షేమం కోసం కట్టుబడి ఉండే ప్రభుత్వం మాది. ఏరువాక పౌర్ణమి సందర్భంగా తెలంగాణ రైతాంగానికి శుభాకాంక్షలు. ఈసారి మంచి వర్షాలు పాడి పంటలతో ఉండాలి తెలంగాణ రాష్ట్రం దేశంలో ఉత్పత్తులు ఎగుమతి చేసే రాష్ట్రంగా ఎదగాలని ఆకాంక్షిస్తున్న. అందుకు రైతుల శ్రమ ప్రకృతి సహకారం అవసరం. హుస్నాబాద్ నియోజకవర్గం లో అన్ని రాజకీయ మిత్రులు అధికారులు ఎక్కడ ఖాళీ స్థలం లేకుండా చూసుకోవాలి. విత్తనాలు వేసుకునే శక్తి లేని వారికి మా కార్యాలయాన్ని సంప్రదించండి. మేము విత్తనాలు అందిస్తాం..మీరు ఖాళీ జాగా లేకుండా పంటలు వేయాలి. మొన్ననే హుస్నాబాద్ లో మూడు రోజుల పాటు రైతు మహోత్సవం కార్యక్రమం జరిగింది. ఈ ప్రాంత రైతాంగానికి వ్యవసాయ విధానాలు పద్ధతులు పై మూడు రోజుల కాన్ఫరెన్స్ జరిగింది. పంటలు ,యాంత్రీకరణ తదితర అంశాలపై రైతులు అవగాహన చేసుకున్నారు అని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.

## రైతుకు కలిగే లాభనష్టాలను అంచనా వేయాలని

# అధికారులకు మంత్రి తుమ్మల ఆదేశం

### మార్కెటింగ్ అధికారులతో అత్యవసర సమీక్ష నిర్వహించిన మంత్రి తుమ్మల



తెలంగాణ బ్యూరోప్రతినిధిః పత్తి రైతులకు ప్రైస్ డెఫిసియెన్సీ పేమెంట్ స్కీం వలన కలిగే లాభనష్టాలను అంచనా వేయాలని మార్కెటింగ్ శాఖ డైరెక్టర్ ను మంత్రి తుమ్మల ఆదేశించారు. పత్తి కొనుగోళ్ల విషయంలో కనిష్ట మద్దతు ధర స్థానంలో కేంద్రం పద్ధతిని ప్రవేశపెట్టనున్న నేపథ్యంలో మార్కెటింగ్ డైరెక్టర్, అధికారులతో అత్యవసర సమీక్ష నిర్వహించిన మంత్రిగారు పద్ధతి వలన రైతులకు కలిగే లాభాలు, నష్టాలను ముందుగానే అంచనా వేసి రిపోర్టు తయారుచేయాలని అధికారులను ఆదేశించారు. పత్తి కొనుగోళ్లలో కేంద్రం కనిష్ట మద్దతు ధర స్థానంలో పద్ధతిని ప్రవేశపెట్టాలని చూస్తుందని, అందుకోసం రాష్ట్రంలోని ఆదిలాబాద్ జిల్లాను పైలట్ జిల్లాగా ఎంచుకుందన్నారు. ఈ విషయంపై ఈ నెల 19న నీతి ఆయోగ్ మీటింగ్ జరుగనుందని, అందుకు ముందుగానే రిపోర్టు తయారుచేయాలని అధికారులకు మంత్రి సూచించారు. అదేవిధంగా వ్యవసాయ ఖర్చులు మరియు ధరల కమిషన్ () దేశంలోని అన్ని ప్రధాన పంటలకు కనీస మద్ధతు ధరను సిఫారసు చేస్తుందని దానికి మార్కెటింగ్ డిపార్ట్ మెంట్ నోడల్ ఆఫీస్ గా ఉంటుందన్నారు.

**కోహెడ మార్కెట్ యార్డులో యూనిట్ ను త్వరగా అందుబాటులోకి తెచ్చేందుకు చర్యలు తీసుకోవాలి:**

ప్రపంచ స్థాయిలో నిర్మించదలచిన కొహెడ మార్కెట్ యార్డులోని యూనిట్ నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేసి, వచ్చే మామిడి సీజన్ వరకు రైతులకు అందుబాటులోకి తీసుకురావాలని మంత్రి గారు అన్నారు. ఇప్పటికే కావాల్సిన భూమిని కేటాయించామని, వెంటనే యూనిట్ ను పూర్తి చేసి రైతులకు అందుబాటులోకి వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అలాగే గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించినట్టు కోహెడ మార్కెట్ యార్డు నిర్మాణం చేపట్టాలని ఈ సందర్భంగా మంత్రిగారు అధికారుకు ఆదేశించారు.

# కేసీఆర్ అంటే ఒక చరిత్ర

- ఇరిగేషన్ విషయంలో కేసీఆర్ను విచారణకు పిలిచారంటే.. హనుమంతుడి ముందు కుప్పిగంతులు లాంటిది
- ఇరిగేషన్ మీద కేసీఆర్కు ఉన్న అవగాహన.. ఈ దేశంలోని సమకాలీన రాజకీయ నాయకులలో ఎవరికి ఉండదు
- చివరకు ధర్మం, న్యాయమే గెలుస్తది
- తెలంగాణను సాధించిన, సస్యశ్యామలం చేసిన కేసీఆర్ పేరు చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించబడుతది
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



తెలంగాణ బ్యూరోప్రతినిధిః కేసీఆర్ అంటే ఒక చరిత్ర.. ఇరిగేషన్ విషయంలో కేసీఆర్ను విచారణకు పిలిచారంటే.. హనుమంతుడి ముందు కుప్పిగంతులు లాంటిది. ఇరిగేషన్ మీద కేసీఆర్కు ఉన్న అవగాహన బహుషా ఈ దేశంలోని సమకాలీన రాజకీయ నాయకులలో ఎవరికి ఉండదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. చివరకు ధర్మం, న్యాయమే గెలుస్తది. తెలంగాణను సాధించిన నాయకుడిగా, సస్యశ్యామలం చేసిన నాయకుడిగా కేసీఆర్ పేరు చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించబడుతది అని కేటీఆర్ తెలిపారు. రేవంత్ రెడ్డి కూలగొట్టడానికి వచ్చాడు తప్ప కట్టడానికి రాలేదు. విధ్వంసకరమైన ఆలోచనలతో పేదల ఇండ్లు కూలగొట్టడం, ప్రాజెక్టులను కూలగొట్టడం.. రాజకీయ వేధింపులు, కక్ష సాధింపులు తప్ప ఈ సన్నాసికి ఏం చేతకాదు అని అర్థమైతుంది. 100 జన్మలు ఎత్తినా రేవంత్ రెడ్డి అనే చిల్లర గాడికి కేసీఆర్ గొప్పతనం అర్థం కాదు. రేవంత్ రెడ్డి గురువు, ఆయన జేజమ్మతో గొడవ పడి ఇక్కడ నుండి తరిమిన వాడే కేసీఆర్. రేవంత్ రెడ్డి అనే చిల్లరగాడు ఏం చేసినా, ఆయన ప్రభుత్వం ఏం చేసినా కేసీఆర్ వెంట్రుక కూడా పీకలేడు. రేవంత్ రెడ్డిని వదిలిపెట్టం.. కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టేదాకా వెంటాడుతాం అని కేటీఆర్ తేల్చిచెప్పారు. ఈ చిల్లర రాజకీయాలను పట్టించుకోవద్దని రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నా. ఆరు గ్యారెంటీలు, 420 హామీలపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీస్తూనే ఉండాలి. రేవంత్ రెడ్డిని ప్రజాక్షేత్రంలో బట్టలిప్పి నిలబెట్టే రోజులు వస్తాయి. రేవంత్ రెడ్డి లాంటి చిల్లర నాయకుడికి కేబినెట్ అంటే అర్థం కాదు.. కేబినెట్ ఎట్ల పని చేస్తదో తెలియదు. రైతుల ప్రయోజనాల కంటే రాజకీయ ప్రయోజనాలు ముఖ్యం ఆయనకు. విచారణల పేరిట రేవంత్ రాక్షసానందం పొందుతున్నారు. నిజం నిలకడగా తేలుతుంది. కొన్ని రోజులు కాళేశ్వరం అని, ఫోన్ ట్యాపింగ్ అని, ఈ ఫార్ములా అని డ్రామాలు ఆడుతున్నారు. మంత్రి వర్గ విస్తరణ చేయలేని సీఎం.. చివరకు శాఖలు కేటాయించుకోలేని అసమర్థ సీఎం రేవంత్ రెడ్డి అని కేటీఆర్ ధ్వజమెత్తారు.

# అప్పుడు గొప్పలు చెప్పుకుని ఇప్పుడు తప్పించుకుంటున్నారు

- కాళేశ్వరం పేరుతో కేసీఆర్ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారు
- కాళేశ్వరంలో అవినీతి జరిగినా ప్రాజెక్ట్ కూడా మిగలలేదు
- మిగతా రాష్ట్రాలతో పోల్చుకుంటే తెలంగాణకు ఎక్కువ నిధులు



ఒకప్పుడు మాజీ సీఎం కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టుపై గొప్పలు చెప్పుకుని.. ఇప్పుడు తప్పించుకుంటున్నారు అని బీజేపీ ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో తెలంగాణలో వరి దాన్యం దిగుబడి పెరగలేదని, కాళేశ్వరం పేరుతో కేసీఆర్ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారన్నారు. కాళేశ్వరం మంచి అయినా, చెడు అయిన బాధ్యుడు కేసీఆర్ అని పేర్కొన్నారు. ప్రపంచంలో అతి పెద్ద ఇంజనీరింగ్ బ్లండర్ కాళేశ్వరం అని, కాళేశ్వరంలో అవినీతి జరిగినా ప్రాజెక్ట్ కూడా మిగలలేదు అని ఎద్దేవా చేశారు. తాను బీఆర్ఎస్ పార్టీని వీడేందుకు కాళేశ్వరం కూడా ఓ కారణం అని కొండ విశ్వేశ్వర్ రెడ్డి చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో తెలంగాణలో వరి దాన్యం దిగుబడి పెరగలేదు. కాళేశ్వరం పేరుతో కేసీఆర్ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ డిజైన్ అన్ని విధాలుగా తప్పు. మేడిగడ్డను బ్యారేజ్గా కాకుండా.. డ్యాంగా వాడుకోవడం వల్లనే దెబ్బతింది. అప్పుడు కాళేశ్వరంపై గొప్పలు చెప్పుకుని.. ఇప్పుడు కేసీఆర్ తప్పించుకుంటున్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ స్వయం ప్రత్యక్షం అయిందా?. గవర్నర్ కేసీఆర్ గారిని కాళేశ్వర్ రావు అని పిలిచారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా ప్రతి రైతు ప్రతి ఏడాది 91 వేలు రూపాయలు లబ్ధి పొందుతున్నారు. బీజేపీ ఎంపీలు వేస్ట్ అని ఆరోపిస్తున్నారు. తెలంగాణను ఆదుకుంటుంది కేంద్రం. నవోదయ స్కూల్స్, టూరిజం నిధులు, పీఎం శ్రీ, పీఎం కుసుమ్ పథకం కింద మిగతా రాష్ట్రాలతో పోల్చుకుంటే.. తెలంగాణకు ఎక్కువ నిధులు వచ్చాయి అని బీజేపీ ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి చెప్పారు.కాళేశ్వరం మంచి అయినా, చెడు అయిన బాధ్యుడు కేసీఆర్. ప్రపంచంలో అతి పెద్ద ఇంజనీరింగ్ బ్లండర్ కాళేశ్వరం. కాళేశ్వరంలో అవినీతి జరిగినా.. కనీసం ప్రాజెక్ట్ కూడా మిగలలేదు. మిగతా ప్రాజెక్టుల్లో అవినీతి జరిగినా.. ప్రాజెక్ట్ మాత్రం మిగిలింది. కేబినెట్ అంటే కేసీఆర్.. కేసీఆర్ అంటే కేబినెట్. కమిషన్ అడిగిన దానికి ఈటల రాజేందర్ సమాధానం చెప్పారు. కేసీఆర్ గురుంచి అడిగి ఉంటే ఈటల చెప్పే వారు. నేను బీఆర్ఎస్ పార్టీని వీడేందుకు కాళేశ్వరం కూడా ఓ కారణం అని ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి చెప్పుకొచ్చారు.కేసీఆర్ ఆహ్వానం మేరకు కొండ విశ్వేశ్వర్ రెడ్డి 2013లో రాజకీయాల్లోకి వచ్చారు . 2014 సార్వత్రిక ఎన్నికల్లో చేవెళ్ల లోక్సభ నియోజకవర్గం నుండి గెలిచారు. 2018లో భారత రాష్ట్ర సమితికి రాజీనామా చేసి.. కాంగ్రెస్లో చేరారు. 2019లో చేవెళ్ల నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. మార్చి 2021లో కాంగ్రెస్ పార్టీకి కూడా రాజీనామా చేసి భారతీయ జనతా పార్టీలో చేరారు. 2024 లోక్సభ ఎన్నికల్లో చేవెళ్ల నుండి బీజేపీ అభ్యర్థిగా పోటీ చేసి గెలిచారు.

# ముగిసిన కేసీఆర్ విచారణ

- దైవ సాక్షిగా ప్రమాణం చేసిన గులాబీ బాస్
- 50 నిమిషాల పాటు కొనసాగిన విచారణ
- 18 ప్రశ్నలను అడిగిన కమిషన్ చైర్మన్ పీసీ ఘోష్
- రీ ఇంజనీరింగ్ చేయడానికి ప్రధాన కారణాలను సుదీర్ఘంగా వివరించిన కేసీఆర్

తెలంగాణ బ్యూరోప్రతినిధిః మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కాళేశ్వరం కమిషన్ విచారణ ముగిసింది. దాదాపు 50 నిమిషాల పాటు విచారణ సాగింది. కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి కేసీఆర్ను కమిషన్ చైర్మన్ పీసీ ఘోష్ ప్రశ్నించారు. ఈ సందర్భంగా కమిషన్కు కేసీఆర్ పలు డాక్యుమెంట్లను అందించారు. మొదట దైవసాక్షిగా వాస్తవాలు చెబుతానని కేసీఆర్ చేత ప్రమాణం చేయించిన కమిషన్ చైర్మన్ పీసీ ఘోష్. మొత్తం 18 ప్రశ్నలను ఘోష్ అడిగారు. రీ ఇంజనీరింగ్, కార్పొరేషన్ ఏర్పాటు, కేబినెట్ ఆమోదంపై కమిషన్ ప్రశ్నలు వేసింది. రీ ఇంజనీరింగ్ చేయడానికి ప్రధాన కారణాలను కేసీఆర్ సుదీర్ఘంగా వివరించారు. ప్రతిదీ కేబినెట్ ఆమోదంతో జరిగిందని కేసీఆర్ వివరణ ఇచ్చారు. కేబినెట్ ఆమోదంతోనే ప్రభుత్వం అన్ని నిర్ణయాలు తీసుకుందన్నారు. స్థల మార్పు నీటి లభ్యత, కాళేశ్వరం నిర్మాణంపై వ్యాప్కోస్ నివేదిక ఇచ్చిందని కమిషన్కు చెప్పారు. లైఫ్ లైన్ కాళేశ్వరం పుస్తకాన్ని కమిషన్కు అందజేశారు. అందులో కాళేశ్వరం ఉద్దేశ్యాలను వివరించారు. నిధుల సమీకరణ కోసం కార్పొరేషన్ ఏర్పాటు చేశామని.. బ్యారేజీల్లో నీటి నిలువ అనేది ఇంజనీర్లు తీసుకునే నిర్ణయం తనకు సంబంధం లేదని కేసీఆర్ వెల్లడించారు. బ్యారేజీల్లో నీటి నిల్వ కోసం మీరేమైనా ఆదేశాలు ఇచ్చారా అని కమిషన్ ప్రశ్నించగా... తాను అలాంటి ఆదేశాలు ఇవ్వలేదని.. బ్యారేజీలు నీటిని ఎత్తిపోయడానికి నిర్మించినవి అని కేసీఆర్ సమాధానమిచ్చారు. ప్రాజెక్ట్ లొకేషన్ మార్పు నిర్ణయం ఎవరిది అంటూ కమిషన్ మరో ప్రశ్న సంధించింది. లొకేషన్ ఎందుకు మార్చాల్సి వచ్చిందో కేసీఆర్ సుదీర్ఘంగా వివరించారు. సీడబ్ల్యూసీ తుమ్మిడి హట్టి వద్ద నీటి లభ్యత లేదని చెప్పిందని.. వ్యాప్కోస్ సర్వే చేసి నివేదిక ఇచ్చిందన్నారు. టెక్నికల్ టీం మూడు బ్యారేజీలు నిర్మించాలని చెప్పిందన్నారు. తుమ్మిడిహెట్టి వద్ద ప్రాజెక్టు నిర్మాణానికి మహారాష్ట్ర అంగీకరించలేదని చెప్పారు. టెక్నికల్ టీం ఇచ్చిన నివేదిక మేరకు లోకేషన్ మార్పు జరిగిందన్నారు. నిర్ణయాలన్నీ కేబినెట్ ఆమోదంతోనే జరిగాయని కేసీఆర్ చెప్పారు. విచారణ ముగిసిన తర్వాత బీఆర్కే భవన్ ముందు కార్యకర్తలకు అభివాదం చేశారు మాజీ సీఎం. అనంతరం అక్కడ నుంచి కేసీఆర్ వెళ్లిపోయారు. కాగా.. కాళేశ్వరం విచారణలో భాగంగా బుధవారం సిద్ధిపేటలోని ఫాంహౌస్ నుంచి హైదరాబాద్లోని బీఆర్కే భవన్కు కేసీఆర్ చేరుకున్నారు. విచారణ నిమిత్తం లోపలికి వెళ్లిన కేసీఆర్ తనకు జలుబు ఉందని కమిషన్కు చెప్పారు. ఈ క్రమంలో విచారణ విషయంలో కమిషన్ కీలక నిర్ణయం తీసుకుంది. కేసీఆర్ ఓపెన్ కోర్టు విచారణను రద్దు చేసింది. కేసీఆర్ ఆనారోగ్యం కారణంగా బహిరంగ విచారణను రద్దు చేసిన కమిషన్.. ఇండోర్లో ముఖాముఖిగా మాజీ సీఎంను విచారించారు. ఇప్పటి వరకు కాళేశ్వరం కమిషన్ 114 మందిని విచారించింది.



యశోదా ఆస్పత్రికి కేసీఆర్

కాళేశ్వరం కమిషన్ విచారణ ముగిసిన తర్వాత కేసీఆర్ నేరుగా యశోదా ఆస్పత్రికి బయలుదేరి వెళ్లారు. జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్రెడ్డిని కేసీఆర్ పరామర్శించారు. కేసీఆర్ కాళేశ్వరం విచారణ సందర్భంగా పల్లా రాజేశ్వర్ రెడ్డి సిద్దిపేటలోని ఫాంహౌస్కు వెళ్లారు. అయితే అక్కడ ప్రమాదవశాత్తు ఎమ్మెల్యే జారి పడ్డారు. ఈ క్రమంలో ఆయన తుంటి ఎముకలో గాయమైంది. వెంటనే ఆయనను హుటాహుటిన అంబులెన్స్లో హైదరాబాద్లోని యశోదా ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం ఆస్పత్రిలో పల్లా రాజేశ్వర్ రెడ్డి చికిత్స పొందుతున్నారు.

## గంజాయి వివాదంలో

# చిక్కుకున్న సింగర్ మంగ్లీ?

### మంగ్లీపై కేసు నమోదు చేసిన పోలీసులు



తెలంగాణ బ్యూరోప్రతినిధిః ప్రముఖ సింగర్ మంగ్లీ పుట్టి రోజు వేడుకల్లో గంజాయి కలకలం రేగింది. ఈ వేడుక ల్లో భారీగా గంజాయి, విదేశీ మద్యాన్నిపోలీసులు స్వాధీనం చేసుకున్నట్లుగా తెలుస్తోంది. ఈ పార్టీకి హాజరైన పలువురికి వైద్య పరీక్షలు నిర్వహించగా డ్రగ్స్ పాజిటివ్గా తేలినట్లు సమాచారం. సింగర్ మంగ్లీ పుట్టినరోజు వేడుకలు జూన్ 10 పదవ తేదీ మంగళవారం నిర్వహించగా.. అదే మంగళవారం సాయంత్రం ఆమె చేవెళ్లలోని త్రిపుర రిసార్టులో బర్త్ డే పార్టీని ఇచ్చింది. కుటుంబ సభ్యులు, సన్నిహితులు, సినీ ఇండస్ట్రీకి చెందిన వారు మొత్తం 48 మంది వరకు ఈ పార్టీకి హాజరు అయ్యారని తెలుస్తోంది.

పోలీసులకు వచ్చిన సమాచారం మేరకు ఈ రిసార్టు పై అర్ధరాత్రి రెండు గంటల తరువాత ఎస్ఓటీ పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 48 మందికి గంజాయి పరీక్షలు నిర్వహించగా 9 మందికి పాజిటివ్ నిర్ధరణ అయింది.

దీంతో ఎన్డీపీఎస్ యాక్ట్, సౌండ్ పొల్యూషన్ యాక్ట్ కింద పోలీసులు కేసు నమోదు చేశారు. గంజాయి తీసుకుంటూ దామోదర్ అనే వ్యక్తి పట్టుబడినట్లుగా తెలుస్తోంది. అనుమతి లేకుండా బర్త్ డే పార్టీని నిర్వహించడం...

దీంతోపాటు గంజాయి, విదేశీ మద్యం, దొరకడంతో ఫోక్ సింగర్ మంగ్లీ, త్రిపురా రిసార్ట్ జిఎం శివరామకృష్ణ ల పై కేసు నమోదు చేశారు. అనుమతి లేకుండా డీజేప్లే చేసినందుకు డిజెను పోలీసులు సీజ్ చేశారు.



# గిరిజన విద్యార్థులకు మెరుగైన విద్యను అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది

నరసరావుపేట: గిరిజన విద్యార్థులకు మెరుగైన విద్యను అందించేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. రానున్న ఏడాది కాలంలో జిల్లాలో మరో రెండు గురుకులాలు అందుబాటులోకి రానున్నట్లు పేర్కొన్నారు. నాణ్యమైన విద్యను పిల్లలకు అందిస్తేనే వారికి మంచి భవిష్యత్తు ఉంటుందని చెప్పారు. బుధవారం నాడు మంత్రులు గొట్టిపాటి రవి కుమార్, గిరిజన సంక్షేమ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు గుమ్మిడి సంధ్యారాణి పల్నాడు జిల్లాలో పర్యటించారు.

ఈ పర్యటనలో భాగంగా నరసరావుపేట నియోజకవర్గంలోని పెద్దతురకపాలెంలో మొత్తం రూ.9.40 కోట్లతో నిర్మించిన అభివృద్ధి కార్యక్రమాలను మంత్రులు ప్రారంభించారు.

రూ. 8.20 కోట్లతో నిర్మించిన గిరిజన గురుకుల పాఠశాలను మంత్రులు గొట్టిపాటి రవి కుమార్, గుమ్మడి సంధ్యా రాణి, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయులు ప్రారంభించారు. అనంతరం పెద్దతురకపాలెం నుంచి గురుకులానికి రూ.1.20 కోట్లతో నిర్మించిన సీసీ రోడ్లను ప్రారంభించారు. అనంతరం మంత్రులు ఆశ్రమ పాఠశాలలోని వసతి గృహాలు, వంటశాల, తరగతి గదులను పరిశీలించారు. విద్యార్థుల భవిష్యత్తు మెరుగుపరచాలన్నదే తమ సంకల్పమని, ప్రభుత్వం గిరిజన విద్యార్థులకు అన్ని విధాలా అండగా ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నరసరావుపేట శాసనసభ్యులు అరవింద్ బాబు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# పారిశ్రామికవేత్తలుగా గ్రామీణ యువత

- పెనుకొండలో సీ డాప్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు
- 25 రకాల చిన్న తరహా పరిశ్రమల ఏర్పాటుపై శిక్షణ
- స్థానిక అవసరాలకు తగ్గట్లు పరిశ్రమల ఏర్పాటు
- రుణాలు, సబ్సిడీలపై అవగాహన
- భారీగా తరలొచ్చిన యువత
- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : గ్రామీణ యువతను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దనున్నట్లు రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత వెల్లడించారు. యువతకు ఉద్యోగాల కల్పనతో పాటు పలువురికి ఉపాధి కల్పించేలా 25 రకాల చిన్నతరహా పరిశ్రమల ఏర్పాటుపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంతో పాటు యువతను పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దే బృహత్తర కార్యక్రమానికి సీఎం చంద్రబాబు శ్రీకారం చుట్టారన్నారు. సొసైటీ ఫర్ ఎంప్లాయిమెంట్ జనరేషన్ మరియు ఎంటర్ ప్రైజెస్ డెవలప్మెంట్ ఇన్ ఆంధ్ర ప్రదేశ్ (సీ డాప్ ), సెంచూరియన్ యూనివర్శిటీ ఆధ్వర్యంలో పరిశ్రమల ఏర్పాటు–ఉపాధి అవకాశాలపై యువతకు అవగాహన సదస్సును స్థానిక మంత్రి క్యాంపు కార్యాలయంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి సవిత మాట్లాడారు. స్వర్ణాంధ్ర 2047 లక్ష్య సాధనలో భాగంగా రాష్ట్రంలో ప్రతి ఇంటి నుంచి పారిశ్రామికవేత్తను తీర్చిదిద్దే లక్ష్యంతో సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. గ్రామీణ నిరుద్యోగ యువతకు ఉపాధి ఆధారిత, మార్కెట్ ఆధారిత నైపుణ్య కార్యక్రమాలపై శిక్షణ అందజేస్తూ, పల్లెల్లో చిన్న తరహా పరిశ్రమలను నెలకొల్పాలని నిర్ణయించిందన్నారు. దీనిలో భాగంగా 25 రకాల పరిశ్రమలను ఏర్పాటు చేయడంపై యువతకు శిక్షణ ఇవ్వడంతో పాటు సబ్సిడీ రుణాలు అందజేయనుందన్నారు. అదే సమయంలో వారు చేసే ఉత్పత్తులకు కూడా ప్రభుత్వమే మార్కెట్ సదుపాయం కల్పించనున్నట్లు తెలిపారు. దీనిలో భాగంగా సొసైటీ ఫర్ ఎంప్లాయిమెంట్ జనరేషన్ మరియు ఎంటర్ ప్రైజెస్ డెవలప్మెంట్ ఇన్ ఆంధ్ర ప్రదేశ్ (సీ డాప్ ), సెంచూరియన్ యూనివర్శిటీ ఆధ్వర్యంలో పరిశ్రమల ఏర్పాటు–ఉపాధి అవకాశాల కల్పనపై అవగాహనతో పాటు శిక్షణా కార్యక్రమాలను తమ ప్రభుత్వం నిర్వహిస్తోందన్నారు.

పరిశ్రమల ఏర్పాటుపై యువతలో ఉన్న అపోహలను ఈ శిక్షణా కార్యక్రమం ద్వారా తొలగిస్తామన్నారు. రుణ సదుపాయలు, సబ్సిడీలపైనా ఈ సదస్సులో వివరించనున్నట్లు తెలిపారు. నియోజక వర్గంలోని అయిదు మండలాల్లోనూ ఈ తరహా అవగాహనతో కూడిన శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. పెనుకొండలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున యువత తరలొచ్చిందని మంత్రి సవిత ఆనందం వ్యక్తంచేశారు.

**20 లక్షల ఉద్యోగాలు కల్పించి తీరుతాం...**

ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పించి తీరుతామని మంత్రి సవిత స్పష్టంచేశారు. సీఎం చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేశ్ రేయింబవళ్లు శ్రమిస్తూ... ఏపీలో భారీ ఎత్తున పెట్టుబడులు పెట్టేలా కృషి చేస్తున్నారన్నారు. ఎన్నో దిగ్గజ సంస్థలు రాష్ట్రానికి తరలొస్తున్నాయన్నారు. పారిశ్రామికాభివృద్ధిలో పెనుకొండ నియోజక వర్గానికి ప్రథమ నిలిపేలా కృషి చేస్తున్నట్లు మంత్రి సవిత వెల్లడించారు.

**మహిళలకు ఎంతో మేలు**

ఆయా ప్రాంతాల అవసరాలు, స్థానికంగా లభ్యమయ్యే రా మెటీరియల్లకు అనుగుణంగా పరిశ్రమల ఏర్పాటుపై ఉత్సాహవంతులైన యువతకు అవగాహన కల్పించనున్నట్లు మంత్రి సవిత వెల్లడించారు.

అవసరమనుకుంటే పంచాయతీ స్థాయిలోనూ ఇటువంటి అవగాహన సదస్సులు నిర్వహిస్తామని వెల్లడించారు. ఈ శిక్షణా కార్యక్రమాలతో మహిళలకు ఎంతో మేలు కలుగుతుందన్నారు. ప్రాంతీయ అవసరాలకు అనుగుణంగా పరిశ్రమల ఏర్పాటు ఉంటుందని, మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి కోరారు. వ్యక్తిగతంగా, సామూహికంగా చిన్నతరహా పరిశ్రమల ఏర్పాటులో మహిళలకు అండగా ఉంటామని మంత్రి సవిత స్పష్టంచేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సదస్సులో అధికారులు మాట్లాడుతూ, పరిశ్రమల ఏర్పాటు–ఉపాధి అవకాశాలపై యువతకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు సీ డాప్ అధికారులు, భారీ సంఖ్యలో యువత పాల్గొన్నారు.

## నాలా చట్టం రద్దు ట్యాక్స్ కూడా తగ్గింపు

- ముసాయిదా ప్రతిపాదనల రూపకల్పనకు ఆదేశాలు
- మంత్రివర్గ ఉపసంఘం భేటీలో నిర్ణయం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : వ్యవసాయ భూమిని వ్యవసాయేతర భూములుగా మార్పిడి చేసుకునేందుకు ఉద్దేశించిన ఏపీ అగ్రికల్చర్ ల్యాండ్(కన్వర్షన్ ఆఫ్ నాన్ అగ్రికల్చరల్ పర్పసెస్) యాక్ట్ 2006ను రద్దు చేసేందుకు విధివిధానాలు రూపొందించాలని అధికారులను ఆదేశించినట్లు రాష్ట్ర ఆర్థిక శాఖా మంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు. వ్యవసాయేతర అవసరాలకు భూములను మార్పిడి చేసుకునేందుకు నాలా చట్టం వల్ల ఇప్పటి వరకు అనేక రకాల కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఉందని, దీన్ని గమనించే ముఖ్యమంత్రి చంద్రబాబు మూడో కలెక్టర్ల కాన్ఫరెన్స్ లో నాలాను రద్దు చేస్తున్నట్లు ప్రకటించినట్లు చెప్పారు. ముఖ్యమంత్రి నిర్ణయం మేరకు నాలా ను రద్దు చేసి ప్రజలు ట్యాక్స్ కట్టేస్తే ఆటోమేటిక్ గా భూ మార్పిడి జరిగేలా ముసాయిదా విధివిధానాలు రూపొందించాలని అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. ఎవరైనా ఏదైనా మున్సిపాల్టీలో వెంచర్ వేస్తే వారికి భూ మార్పడి ఎలా చేయాలి, ఎవరైనా పరిశ్రమ పెడితే వారికి భూ మార్పడి అత్యంత సులభంగా కార్యాలయాల చుట్టూ తిరిగే పని లేకుండా ఎలా చేయాలో ప్రతిపాదనలు సిద్ధం చేయమని అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. తదుపరి సమావేశంలో అధికారులు ఇచ్చిన ప్రతిపాదనలపై చర్చించి నిర్ణయించిన విధివిధానాలను మంత్రివర్గం ముందు పెడతామని చెప్పారు. అనంతరం రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖా మంత్రి నారాయణ మాట్లాడుతూ ప్రజలకు ఇబ్బందిగా మారిన నాలాను రద్దు చేయాలని నిర్ణయించినట్లు చెప్పారు. అంతేకాక నాలా ట్యాక్స్ కూడా ఎక్కువగా ఉందని పలు సంఘాల నుండి అభ్యంతరాలు వచ్చాయని, ఆ ట్యాక్స్ ను కూడా ఎంతమేరకు తగ్గించవచ్చో ప్రతిపాదనలు ఇవ్వాల్సిందిగా అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. వీలైతే ఈ ప్రతిపాదనలను ఈనెల 19న జరిగే మంత్రివర్గ సమావేశంలో పెట్టి చర్చిస్తామని తెలిపారు. రెవెన్యూ శాఖలో సంస్కరణల కోసం ఆరుగురు మంత్రులతో ఏర్పాటైన మంత్రివర్గ ఉపసంఘం బుధవారం నాడు వెలగపూడిలోని సచివాలయంలో మూడోసారి భేటి అయ్యింది. రాష్ట్ర రెవెన్యూ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ అధ్యక్షతన ఈ భేటి జరిగింది. ఇందులో అనగాని సత్యప్రసాద్ తోపాటు మంత్రులు పయ్యావుల కేశవ్, పి.నారాయణ, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ప్రైవేటు జాబ్‌లో.. కొత్త సిస్టం



- ఎనిమిది కాదు పది గంటల పని
- ఏపీ ప్రభుత్వం సంచలన నిర్ణయం
- 8 గంటల నుంచి 10 గంటలకు మార్పు
- కార్మిక చట్టంలో సవరణ చేసిన సర్కారు
- పెట్టుబడులు ఆకర్షించేందుకేనని స్పష్టత
- ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ కోసమేనట
- స్పష్టం చేసిన మంత్రి పార్థసారథి
- పని గంటలు 10కి పెంచుతూ ఉత్తర్వులు జారీ
- కేరళ, అసోం, తమిళనాడు, బెంగాల్ రాష్ట్రాల్లోనూ ఇదే విధానం

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. ప్రైవేటు పరిశ్రమల పని గంటలను పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసింది. ఇకపై ప్రైవేటు రంగంలో పనిచేసే ఉద్యోగులు పది గంటలు పని చేయాల్సి ఉంటుంది. ప్రైవేట్ రంగంలో పనిచేసే ఉద్యోగుల కోసం కార్మిక చట్టాల్లో భారీ మార్పులు చేపట్టింది. సవరించిన ఆంధ్రప్రదేశ్ ఫ్యాకరీల చట్టం ప్రకారం ఇప్పటి వరకు 9 గంటలు పని చేసిన ఉద్యోగులు రోజుకు 10 గంటలు పని చేయాల్సి ఉంటుంది.

**కార్మిక చట్టంలోని సెక్షన్ 54లో మార్పులు..**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఉద్యోగులు రోజుకు గరిష్టంగా 8 గంటలు పని చేయడానికి పరిమితి ఉండేది. కొత్త రాష్ట్రం ఏర్పాటు తర్వాత పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. పెట్టుబడులు భారీగా ఆకర్షిం చేందుకు చేస్తున్న ప్రయత్నాల్లో పని గంటల పెంపు కూడా ఒకటి. మ్యాన్పవర్ అధికంగా ఉన్న ఆంధ్రప్రదేశ్లో పని గంటలు కూడా 10 గంటలు చేస్తే పరిశ్రమలు వచ్చేందుకు మొగ్గు చూపుతాయని ప్రభుత్వం భావిస్తోంది. అందుకే పదేళ్లక్రితం 8గంటలుగా ఉన్న వర్కింగ్ అవర్స్ ను 9 గంటలకు పెంచారు. ఇప్పుడు సెక్షన్ 54 కింద మార్పులు చేర్పులు చేసి 10 గంటలు చేశారు. దీనితో పాటు సెక్షన్ 55లో కూడా సవరణలు చేశారు. మొదట ఐదు గంటల పని తర్వాత అరగంట విరామం తప్పనిసరిగా ఉండేది. దీన్ని ఇప్పుడు ఆరు గంటల పని తర్వాత ఒక గంట విరామంగా మార్చారు.

**ఓవర్ టైం గరిష్ట పరిమితిలో కూడా మార్పు**

ఓవర్ టైం గరిష్ట పరిమితిలో కూడా మార్పులు చేశారు. మొదట ఇది 75 గంటలు ఉండగా, ఇప్పుడు 144 గంటలకు పెంచారు. రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల మంత్రి కె. పార్థసారథి మాట్లాడుతూ.. ఈ మార్పులు ప్రభుత్వ ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' విధానంలో భాగమని అన్నారు. నిబంధనలను కొద్దిగా సడలించడం వల్ల ఆంధ్ర ప్రదేశ్ లో ఎక్కువ పెట్టుబడులు వస్తాయని, వ్యాపారం చేయడం సులభం అవుతుందని ఆయన అన్నారు.

**నిర్ణయాన్ని వ్యతిరేకించిన కార్మిక సంఘాలు..**

పని గంటలు పెంచడాన్ని కార్మిక సంఘాలు వ్యతిరేకించాయి. కొత్త నిబంధనల కారణంగా ఫ్యాక్టరీ యజమానులు కార్మికులతో నిర్ణీత సమయం కంటే ఎక్కువ. అంటేరెండు గంటలు అదనంగా పని చేయించుకోవచ్చని వారు అంటున్నారు. దీనివల్ల ఉద్యోగులు రోజుకు 12 గంటలు లేదా అంతకంటే ఎక్కువ పని చేయాల్సి రావొచ్చు, ఇది వారి ఆరోగ్యం, వ్యక్తిగత జీవితంపై పెను ప్రభావం చూపుతుందని అంటున్నారు.

**ప్రత్యేక వెసులుబాటు ఉన్న రాష్ట్రాలివే..**

భారత్ కార్మిక చట్టాలు, ఫ్యాక్టరీస్ ఆక్ట్ 1948, షాప్స్ అండ్ ఎస్టాబ్లిష్మెంట్ ఆక్ట్1953 ప్రకారం ఎనిమిదీ గంటల వర్కింగ్ అవర్స్ మాత్రమే అమలులో ఉంది. కానీ ప్లాంటేషన్స్ శ్రామిక చట్టం, 1951 వంటి కొన్ని ప్రత్యేక చట్టాల ప్రకారం కొన్ని రాష్ట్రాల్లోని ప్రత్యే క వెసులుబాటు పొందుతున్నాయి. 10 గంటల వర్కింగ్ అవర్స్ ను అమలు చేస్తున్నాయి. అవి అస్సాం (టీ ఎస్టేట్స్), తమిళనాడు టేషన్స్, టెక్స్టైల్స్), కేరళ (ప్లాంటేషన్స్, కొన్ని ఇండస్ట్రీలు), కర్ణాటక (కాఫీ ఎస్టేట్స్, కొన్ని ప్యాకరీలు), మహారాష్ట్ర (కొన్ని ప్యాకరీలు, టెక్స్టైల్స్), పశ్చిమ బెంగాల్ (టీ ఎస్టేట్స్, కొన్ని ఫ్యాక్టరీలు) ఇప్పుడు ఈ జాబితాలోకి ఆంధ్రప్రదేశ్ కూడా చేరిపోయింది.

## విజయవాడ-గుంటూరు మధ్య ఎలక్ట్రిక్ వాహనాలు

- పలు ప్రాంతాల్లో చార్జింగ్ పాయింట్లు
- యూనిట్‌కు రూ.7 చార్జి



ఏపీ ఎనాలిసిస్, మంగళగిరి : విజయవాడ, గుంటూరు మధ్య ఎలక్ట్రిక్ వాహనాలను ప్రవేశపెట్టేందుకు ఆర్టీసీ చర్యలు తీసుకుంటుంది. మంగళగిరికి 50, గుంటూరుకు 100 బస్సులు కేటాయించనున్నారు. మంగళగిరి ఆర్టీసీ డిపోలో ఛార్జింగ్ సెంటర్ను ఏర్పాటు చేస్తున్నారు. ఎలక్ట్రిక్ వాహనాల కోసం కేంద్రంగా 7 మెగావాట్ల సామర్థ్యంతో ఛార్జింగ్ పాయింట్స్ ఏర్పాటు చేయనున్నారు. ఈ మేరకు విద్యుత్ శాఖ నుంచి గ్రీన్ సిగ్నల్ రాగా.. విద్యుత్ సరఫరా చేస్తోంది. గంటూరు జిల్లా పాతూరులో 1.8 మెగావాట్ల సామర్థ్యంతో ఒక ప్రైవేటు సంస్థ 60 బస్సులకు ఛార్జింగ్ పెట్టుకునే సౌకర్యంతో ఛార్జింగ్ సెంటర్ను ఏర్పాటు చేసింది. గుంటూరు జిల్లా కాజాలో 3 కేంద్రాలు ఉన్నాయి.. ఇక్కడ ఒక్కో కేంద్రంలో 250 కిలోవాట్ల సామర్థ్యం ఉంది. కుంచనపల్లిలో 2, ఆత్మకూరులో 1, పెదవడ్లపూడిలో ఒక కేంద్రాలను ప్రైవేటు సంస్థలు నిర్మిస్తున్నాయి. ఇప్పటికే రెండు కేంద్రాలు అందుబాటులోకి వచ్చాయి.. మిగిలినవి కూడా పూర్తిచేసే పనిలో ఉన్నారు. ఇక్కడ ఒక్కో ఛార్జింగ్ గన్కు 45 కిలోవాట్ల సామర్థ్యం ఉండగా.. ఈ మేరకు అక్కడ అవసరానికి తగ్గట్టుగా మరికొన్ని గన్లను ఏర్పాటు చేసుకుంటారు. అమరావతిలో రాజధాని పనులు చేస్తున్న మరో కంపెనీ కూడా కృష్ణాయపాలెంలో ఛార్జింగ్ సెంటర్ కావాలని దరఖాస్తు చేసుకుంది. ఛార్జింగ్ చేయడానికి యూనిట్కు రూ.7 మాత్రమే వసూలు చేస్తోంది. ఎంత వాడుకున్నా యూనిట్కు రూ.7 మాత్రమే వసూలు చేస్తారు.మంగళగిరికి మొదటి దశలో ఆర్టీసీ 50 బస్సులు రానున్నాయి.. గుంటూరుకు 100 బస్సులు కేటాయించనున్నారు. ఆ తర్వాత మెల్లిగా వీటి సంఖ్య పెరగనుంది. అటు గుంటూరు డిపోకు కూడా ఎలక్ట్రిక్ బస్సులు రానున్నాయి.

## మనుషులా? మృగాలా

- సజ్జలకు సమాజంలో తిరిగే హక్కులేదు
- మంత్రి గుమ్మడి సంధ్యారాణి



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : మహిళలను సంకర జాతి అంటారా? ఇంత నీచులా? మనుషులా? మృగాలా..! సజ్జల కు సమాజంలో తిరిగే హక్కులేదు అని మంత్రి గుమ్మిడి సంధ్యారాణి మండిపడ్డారు. మంగళవారం ప్రకటన విడుదల చేశారు. చేయకూడని తప్పులు చేస్తున్నారు. కాలగర్భంలో కలిసిపోతారు. మహిళల విషయంలో జగన్రెడ్డి, సజ్జల, కొమ్మినేని తీరు అసహ్యంగా ఉంది. వైసీపీని, సాక్షి చానల్ను మూసేసే సమయం దగ్గర పడింది. సజ్జల రామకృష్ణారెడ్డి సంకర జాతి అని వ్యాఖ్యానించడం మరింత దురదృష్టకరం. జగన్, సజ్జల, సాక్షి బేషరతుగా క్షమాపణలు చెప్పాలి అని మంత్రి డిమాండ్ చేశారు.

**రాజధానిపై విషం కక్కుతున్నారు: మంత్రి కొండపల్లి**

రాజధాని అమరావతిపై జగన్ తన మీడియాతో విషం కక్కిస్తున్నారని, దీన్ని రాష్ట్ర ప్రజలంతా ముక్తకంఠంతో ఖండిస్తున్నారని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. సాక్షి డిబేట్లో అమరావతిపై చేసిన వ్యాఖ్యలను వైఎస్ జగన్, భారతిరెడ్డి ఎందుకు ఖండించలేదని ప్రశ్నించారు. మంగళవారం విజయనగరంలో మాట్లాడుతూ... ఆ రోజున సాక్షిలో వచ్చిన డిబేట్ను పరిశీలిస్తే వైసీపీ నాయకుల ప్రోద్భలంతోనే కృష్ణంరాజు ఆ వాఖ్యలు చేశారన్నారు. కొమ్మినేని కూడా వాటిని ఖండించకపోవడం ఏంటని ప్రశ్నించారు.

## విశాఖలో సివిల్ ఏవియేషన్ యూనివర్సిటీ ఏర్పాటు పరిశీలించండి

- కేంద్ర పౌర విమానయాన శాఖకు సీఎం చంద్రబాబు సూచన
- విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయ టెర్మినల్ భవనం డిజైన్లు విభిన్నంగా ఉండాలి
- విజయవాడ విమానాశ్రయ పనుల పురోగతిపై సీఎం చంద్రబాబు సమీక్ష
- నిర్దేశిత గడువులోగా టెర్మినల్ భవనం పూర్తి చేయాలని ఆదేశం

(మేజర్ న్యూస్, విశాఖ బ్యూరో) : విశాఖలో సివిల్ ఏవియేషన్ యూనివర్సిటీ ఏర్పాటు పరిశీలించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులకు సూచించారు. విజయవాడ, విశాఖ సహా రాష్ట్రంలోని వివిధ విమానాశ్రయాల నుంచి దేశంలోని వివిధ నగరాలకు, అంతర్జాతీయ నగరాలకు కనెక్టివిటీ విషయంలోనూ శ్రద్ధ పెట్టాలని సీఎం సూచించారు. విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయం టెర్మినల్ భవనాల నిర్మాణ పురోగతిపై బుధవారం సచివాలయంలో సీఎం సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షకు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్ నాయుడు, ఆ శాఖ ఉన్నతాధికారులు, ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా ఛైర్మన్ వర్చువల్గా హాజరయ్యారు. విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయ టెర్మినల్ భవన నిర్మాణం డిజైన్లు అత్యంత ఆకర్షణీయంగా, విభిన్నంగా ఉండాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. సమీక్షలో ఆయన ఈ అంశాలపై ఎయిర్ పోర్టు అధికారులకు దిశా నిర్దేశం చేశారు. టెర్మినల్ బిల్డింగ్ నిర్మాణం, జాతీయ రహదారిని అనుసంధానించేలా ర్యాంప్ నిర్మాణం తదితర అంశాలపై ముఖ్యమంత్రి స్పష్టమైన ఆదేశాలిచ్చారు. టెర్మినల్ భవనం ఎలివేషన్, డిపార్చర్, అరైవల్ బ్లాక్ లు, ప్రయాణికుల లాంజ్లు ఇలా వేర్వేరు ప్రాంతాల్లో ఆంధ్రప్రదేశ్ సంస్కృతీ సంప్రదాయాలు ఉట్టిపడేలా డిజైన్లు ఉండాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. మన సంప్రదాయ నృత్యకళ కూచిపూడి, కొండపల్లి బొమ్మలు, అమరావతి చిహ్నాలు, లేపాక్షి కళాకృతులతో డిజైన్లు రూపొందించాల్సిందిగా సీఎం చెప్పారు. మరోవైపు రాష్ట్రంలో కడప, రాజమహేంద్రవరం టెర్మినల్ భవన నిర్మాణాలకు సంబంధించిన పురోగతిని కూడా కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్ నాయుడు సీఎంకు వివరించారు.

దగదర్తి, కుప్పం, శ్రీకాకుళం జిల్లా పలాస విమానాశ్రయాల టెక్నికల్ ఫీజిబిలిటి రిపోర్టు పై పనిచేస్తున్నామని తెలిపారు. అమరావతిలో విమానాశ్రయం ఏర్పాటుకు సంబంధించి భూ పరిశీలన జరుగుతోందని.. దీనికి సంబంధించి రైట్స్ బృందం త్వరలో నివేదిక ఇస్తుందని కేంద్ర మంత్రి సీఎంకు వివరించారు. ల్యాండ్ పూలింగ్ ప్రక్రియ పూర్తి చేస్తే రెండేళ్లలో ప్రాజెక్టును చేపడతామని రామ్మోహన్ నాయుడు తెలిపారు. విజయవాడ, విశాఖ విమానాశ్రయాల నుంచి 40 శాతం మేర ఆపరేషన్స్ పెరిగాయని వివరించారు.

విజయవాడ , తిరుపతి, రాజమహేంద్రవరం, కర్నూలు విమానాశ్రయాల నుంచి దేశీయంగా వివిధ నగరాలకు కనెక్టివిటి పెంచేందుకు ఆపరేటర్లు ముందుకు వస్తున్నారని తెలిపారు. ట్రూజెట్ సంస్థ విశాఖ నుంచి వివిధ ప్రాంతాలకు అక్టోబరు నుంచి సర్వీసులు నడిపేందుకు ముందుకు వచ్చిందన్నారు. మరోవైపు విజయవాడ– సింగపూర్, తిరుపతి – మస్కట్ ల మధ్య కూడా త్వరలోనే ఫ్లైట్ సర్వీసు కూడా మొదలు కానున్నట్టు కేంద్ర మంత్రి వివరించారు. సెప్టెంబరు తర్వాత సీ ప్లేన్ ఆపరేషన్స్ కూడా ప్రారంభమవుతాయన్నారు. ఖతార్ ఏవియేషన్ ఫండ్... భోగాపురం విమానాశ్రయం వద్ద పెట్టుబడులకు ఆసక్తి కనపరుస్తోందని తెలిపారు.

## జగన్ అమరావతి మహిళా రైతుల్ని అగౌరవ పరచడం అసమంజసం

- జగన్ పేటియం బ్యాచ్‌తో పిచ్చి కూతలు కూయించడం మానాలి
- జగన్ వికృత మనస్కుడని తేటతెల్లమౌతోంది
- రాష్ట్ర లిడ్ క్యాప్ ఛైర్మన్ పిల్లి మాణిక్యరావు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రంలో చిందర వందర పరిస్థితిని సృష్టించే ప్రయత్నంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఉన్నారని .రాష్ట్ర లిడ్ క్యాప్ ఛైర్మన్ పిల్లి మాణిక్యరావు అన్నారు. మంగళగిరిలోని టీడీపీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ...రాష్ట్రంలో మంటలు రేపి చలికాచుకోవాలని చూస్తున్నాడన్నారు. అందుకుగాను సాక్షి పత్రిక, టీవీ లను ఆయుధాలుగా మలచుకుంటున్నాడు. అందుకు పేటియం బ్యాచ్ సహకరిస్తోంది. వైసీపీ కార్యకర్తలకు మానవత్వంలేదు. కూటమి పాలనా కాలం ప్రారంభమై సంవత్సరం గడచిన సందర్భంగా సంబరాలు చేసుకుంటుంటే.. విషపుగొట్టు వైసీపీ దాన్ని నాశనం చేయాలని చూస్తోంది. దేశంలోని 29 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంత ప్రజలు ఢిల్లీ రాజధానిపట్ల గర్వపడినట్లే అమరావతి పట్ల ప్రజలు గర్వపడుతుంటే.. వైసీపీ నాయకులు కారుకూతలు కూస్తున్నారు. అవాకులు, చవాకులు పేలుస్తున్నారు. వైసీపీ నాయకులు అమరావతి రైతుల ఆక్రోషానికి గురికాకతప్పదు.

# సముద్ర ఉత్పత్తుల రవాణాలో.. విశాఖ నెంబర్1

- అగ్రస్థానాన్ని నిలబెట్టుకుంటున్న జిల్లా
- 202324 ఆర్థిక సంవత్సరంలోనూ అదే జోరు
- ఈ వాణిజ్య సంవత్సరంలో 3,14,199 టన్నుల ఎగుమతులు
- రూ.17,983 కోట్ల విలువైన సముద్ర ఉత్పత్తుల నిర్వహణ
- తర్వాత స్థానాల్లో మహారాష్ట్ర, కొచ్చిన్ పోర్టులు

(మేజర్ న్యూస్, విశాఖ బ్యూరో) : సముద్ర ఉత్పత్తుల రవాణాలో విశాఖ అగ్రస్థానంలో దూసుకుపోతోంది. వరుసగా రెండో ఏట కూడా నెంబర్1 స్థానాన్ని దక్కించుకుంది. గత రెండు ఆర్థిక సంవత్సరాల్లోనే కాకుండా.. ప్రస్తుత వాణిజ్య ఏడాదిలో కూడా తన స్థానాన్ని పదిల పర్చుకునే దిశగా అడుగులు వేస్తోంది. ప్రపంచ వాణిజ్య అవసరాలకు అనుగుణంగా సాంకేతికతను అందిపుచ్చుకుంటూ.. సామర్థ్యాన్ని పెంచుకుంటున్న విశాఖ పోర్టు అథారిటీ.. సరకు రవాణాలో కూడా సరికొత్త రికార్డులు నెలకొల్పుతోంది. సముద్ర ఉత్పత్తుల ఎగుమతుల్లో దేశంలోని అన్ని పోర్టులను వెనక్కినెట్టి వరుసగా రెండో ఏడాదీ నంబర్ వన్గా నిలిచింది. మూడోసారి కూడా అదే జోరును కొనసాగిస్తోంది. గడిచిన వాణిజ్య సంవత్సరంలో రూ.17,983 కోట్ల విలువైన సముద్ర ఉత్పత్తులు రవాణా చేసింది. ఓవైపు మౌలిక వసతుల కల్పనతో పాటు జెట్టీలు, కంటైనర్ టెర్మి నల్ విస్తరణ, రవాణా, అనుసంధాన ప్రాజెక్టుల పనులను శరవేగంగా చేపడుతోంది. మరోవైపు కార్గో రవాణాపై ప్రత్యేక దృష్టి సారించి.. దేశంలోని మేజర్ పోర్టుల్లో నంబర్ వన్గా నిలిచేందుకు అడుగులు వేస్తోంది.

**దేశంలోనే అగ్రస్థానం :** మెరైన్ ఉత్పత్తుల ఎగుమతుల సెగ్మెంట్లో విశాఖపట్నం పోర్టు మరోసారి దేశంలోనే నంబర్ వన్గా నిలిచింది. సముద్ర ఉత్పత్తుల ఎగుమతి అభివృద్ధి అథారిటీ(ఎంపెడా) విడుదల చేసిన నివేదికలను అనుసరించి సముద్ర ఉత్పత్తులు ఎగుమతుల్లో దేశంలోనే విశాఖపట్నం పోర్టు అత్యధిక వాటాను కలిగి ఉండటం విశేషం. 2024 వాణిజ్య సంవత్సరానికి గాను దేశ వ్యాప్తంగా ఉన్న పోర్టుల నుంచి రూ. 60,523.89 కోట్ల విలువైన 17,81,602 మెట్రిక్ టన్నుల సముద్ర ఉత్పత్తుల ఎగుమతులు జరిగాయి. 202223లో రూ.63,969.14 కోట్ల విలువైన 17,35,286 మెట్రిక్ టన్నులు నిర్వహించారు. విశాఖపట్నం పోర్టు నుంచి రూ.17,983 కోట్ల విలువైన 3,14,199 మెట్రిక్ టన్నులు ఎగుమతి కావడం విశేషం. 202223లో రూ. 16,877 కోట్ల విలువైన 2,64,214 మెట్రిక్ టన్నుల ఉత్పత్తులు ఎగుమతి జరిగింది.



**132 దేశాలకు ఎగుమతులు :** భారత్ నుంచి 132 దేశాలకు సముద్ర ఉత్పత్తులను ఎగుమతులు జరుగుతున్నాయి. ఇందులో అమెరికా, చైనా ప్రధాన దిగుమతి దారులుగా ఉన్నాయి. ఎగుమతులలో రొయ్యలు ప్రధాన పాత్ర పోషిస్తున్నాయి. ఏపీలో గత కొన్నేళుగా అభివృద్ధి చెందుతున్న ఆక్వాకల్చర్ పరిశ్రమ కూడా విశాఖ పోర్ట్ మొదటి స్థానంలో నిలవడానికి ప్రధాన కారణం. వనామి రకం రొయ్యలు అధికంగా ఉత్పత్తి కావడం, అదే సమయంలోనూ ఎగుమతిలోనూ సింహభాగంలో ఉండటం కూడా కలిసొచ్చిన అంశం. ఒడిశాకు సంబంధించిన సముద్ర ఉత్పత్తులను విశాఖ పోర్ట్ నుంచి ఎగుమతి చేయడం కూడా పోర్ట్ మొదటి స్థానంలో నిలవడానికి దోహదం చేస్తోంది. దేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న సముద్ర ఉత్పత్తుల పరిశ్రమ ప్రాధాన్యతకు ఈ గణాంకాలే నిదర్శనంగా నిలుస్తున్నాయి.



**విశాఖ వైపు పక్క రాష్ట్రల చూవు :** పోర్టు పక్కనే ఫిషింగ్ హార్బర్.. దానికి ఆనుకుని సముద్ర ఉత్పత్తుల ఎగుమతి సంస్థలు ఎక్కువ సంఖ్యలో ఉండటమే విశాఖ పోర్టు మొదటి స్థానంలో నిలవడానికి ప్రధాన కారణం. దీంతో పాటు గతంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మత్స్యకారులకు అందిస్తున్న ప్రోత్సాహకాలు కూడా దోహదపడుతున్నాయి. విశాఖ సమీప సముద్ర తీరంలో నాణ్యమైన ఉత్పత్తులు లభిస్తున్నాయి. దీంతో పాటు ఎగుమతులకు సరైన సౌకర్యాలు ఇక్కడ ఉండటంతో ఏపీతో సమీప రాష్ట్రాలు కూడా విశాఖ వైపు మొగ్గు చూపుతున్నాయి. ముఖ్యంగా ఒడిశాకు చెందిన ఎగుమతిదారులు కూడా విశాఖ పోర్టుపైనే ఆధారపడుతుండటం కలిసొస్తున్న అంశంగా మారింది. ఈ కారణంగానే మహరాష్ట్ర, కొచ్చి, కోల్కతా పోర్టులను వెనక్కునెట్టి.. విశాఖ పట్నం పోర్టు సముద్ర ఉత్పత్తుల ఎగుమతుల్లో నంబర్ వన్గా నిలిచింది.

**సరకు రవాణాలోనూ సత్ఫలితాలు :** ఎగుమతులను ప్రోత్సహించేలా గత వైఎస్సార్సీపీ ప్రభుత్వం తీసుకొచ్చిన సంస్కరణలు, కేంద్ర ప్రభుత్వ సహకారం.. సరకు రవాణాలో సత్ఫలితాలను అందించాయి. విశాఖపట్నం పోర్టులో 32 బెర్తులుండగా.. సమీపంలోని గంగవరం పోర్టులో 9 బెర్తులున్నాయి. ఇందులో మొత్తం 23 బెర్త్ ద్వారా కార్గో కంటైనర్ ఎక్స్పోర్ట్స్ జరుగుతున్నాయి. విశాఖ నుంచి ఎక్కువగా అమెరికా, చైనా, యూఏఈ, రిపబ్లిక్ ఆఫ్ కొరియా, ఇటలీ, వియత్నాం, జపాన్, కెనడా దేశాలకు ఎగుమతులు చేస్తారు. చానల్స్, బెర్తులను మరింత లోతుగా విస్తరించడం ద్వారా అంతర్గత వనరుల నుంచి సైతం ఆదాయం ఆర్జించేలా వైజాగ్ పోర్టు మార్గాలను అన్వేషిస్తోంది. ఎగుమతుల్లో వద్ధికి ఉన్న అన్ని అంశాలను సద్వినియోగం చేసుకుంటూ.. వీపీఏ జోరు కొనసాగిస్తోంది.

తెలంగాణ ప్రభుత్వం
నీటిపారుదల మరియు ఆయకట్టు అభివృద్ధి శాఖ, ఇరిగేషన్ సర్కిల్, హిల్ కాలనీ, నల్లగొండ జిల్లా
టెండరు ప్రకటన
టెండరు నోటీసు నెం. 09SE/ICHC/2025-26, తేది: 10-06-2025
నల్లగొండ జిల్లా, హిల్ కాలనీ, ఇరిగేసన్ సర్కిల్ నుండి టెండర్లు ఆహ్వానించుచున్నారు. పనిపేరు: "Removal of Jungle and deposited earth from Km 23.30 to Km 30.00 on Mudimanikyam Major and Construction of Protection wall @km 25.756 near Dunnapothulagandi on Mudimanikyam Major in Block-IV of NSLBC of Adavidevulapally (M), Nalgonda District". అంచనా వ్యయం: రూ. 20,37,907/- తేది: 11-06-2025 నుండది 18-06-2025, మ॥ 3.00 గం॥ల వరకు దరఖాస్తులు లభిస్తాయి మరియు చివరి తేది: 18-06-2025 మ॥ 4.00 గం॥ల వరకు స్వీకరిస్తారు. తదుపరి సమాచారం కొరకు ఇ-ప్రొక్యూర్‌మెంట్‌ను సంప్రదించగలరు.
సం/- పర్యవేక్షక ఇంజనీర్, ఇరిగేషన్ సర్కిల్, హిల్ కాలనీ
DIPR.RO.No.3408-PP/CL/Advt/1/2025-26 , Dt: 11-06-2025

శ్రీ కోటమైసమ్మ అమ్మవారి దేవస్థానము,
ఇండ్లకోటయ్యగూడెం, నిడమనూరు మండలము, నల్లగొండ జిల్లా
టెండర్-కం-బహిరంగ వేలముల ప్రకటన
లేఖ నెం.యస్.కె.ఎ.టి/2025, తేది:09-06-2025.
ఇందు మూలముగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా! సదరు దేవస్థానమునకు సంబంధించిన బహిరంగ వేలము ది:18-06-2025 బుధవారము రోజున ఉ॥ 10-00 గం॥లకు దేవాలయ ప్రాంగణం నందు దేవాదాయ శాఖ అధికారుల సమక్షములో నిర్వహించబడును.క్ర.సం. 1 నుండి 2. **వేలము వివరము:** 1 తలనీలాలు సేకరించుకొను హక్కు 2 నిల్వ చేసిన తలనీలాలు విక్రయం. **డిపాజిట్ డి.డి/నగదు వరుసగా:** రూ.2,00,000/-, (1 సంవ్సతరము) రూ.50,000/- **కాలపరిమితి:** 19-06-2025 నుండి 18-06-2026 వరకు. కావున పైన తెలిపిన టెండర్ కం బహిరంగ వేలం నిర్వహించుటకు ఒక గంట ముందు ఆసక్తిగలవారు డిపాజిట్ చెల్లించి వేలంపాటలో పాల్గొనగలరని కోరనైనది. ఇతర వివరములకు మొబైల్ నెంబర్ 6303861352 సంప్రదించగలరు.
సి.హెచ్.ఆంజనేయులు ఫౌండర్ ట్రస్టీ, సిరికొండ నవీన్ కార్యనిర్వహణాధికారి
DIPR.RO.No.3415-PP/CL/Advt/1/2025-26 , Dt: 11-06-2025

# దారి తప్పుతున్న యువ ఇన్ఫ్లుయెన్సర్లు!

ప్రస్తుతం ప్రపంచంలో సోషల్ మీడియాలో యువత చాలా ఎక్కువగా పాల్గొంటున్నారు. ముఖ్యంగా యూట్యూబ్, ఫేస్ బుక్ ,ఇన్స్టాగ్రామ్, ట్విట్టర్ వంటి వేదికలు యువతకు తమ అభిప్రాయాలను వ్యక్తం చేసుకునే అవకాశాలు ఎక్కువ అయ్యాయి. భారత్లో కూడా ఈ ప్రభావం గణనీయంగా పెరిగింది. అయితే, కొందరు భారత యూట్యూబ్ ఇన్ఫ్లుయెన్సర్లు తమ ఛానెల్ ద్వారా పాకిస్తాన్ గురించి మృదువైన, లేదా మద్దతు ఇచ్చే రకమైన కంటెంట్ ని పోస్ట్ చేయడం, అక్కడి పరిస్థితులను ప్రశంసించడం, పాకిస్తాన్ ప్రభుత్వ వ్యూహాలను ప్రోత్సహించడం వంటి చర్యలు కొన్నేళ్లుగా గమనించబడ్డాయి. జ్యోతి మల్హోత్రా వంటి ఇన్ఫ్లుయెన్సర్లు ఇలాంటి విషయాల్లో ముందుండటం కూడా అందులో భాగమే.

సోషల్ మీడియా వేదికలు సమాచార ప్రసారంలో కీలక పాత్ర వహిస్తున్నా, అవి తప్పుదారుల పాలైనప్పుడు ఆ ప్రభావం విపరీతంగా ఉంటుంది. యువత ప్రధానంగా సోషల్ మీడియా ద్వారా సమాచారం స్వీకరించడంవల్ల, ఇన్ఫ్లుయెన్సర్లు ప్రజల అభిప్రాయాలపై ఎంతో ప్రభావం చూపిస్తున్నారు. వారు చెప్పే మాటలు, చూపే వీడియోలు వారి అభిమానుల దృష్టిలో నిజమే. కానీ, పాకిస్తాన్ వైపుగా అవగాహన కలిగించడం, అక్కడి రాజకీయాలు, మానవ హక్కులు, సంస్కృతి మీద మోసపూరిత వివరాలు ఇచ్చి భారత యువతలో సరిగా తెలియని భావాలు, అభిప్రాయాలు ఏర్పరచడం ప్రమాదకరం.

ఈ తరహా ఇన్ఫ్లుయెన్సర్లు తమ ప్రయోజనాల కోసం లేదా విదేశీ ప్రయోజనాలు చాటుకునే విధంగా పనిచేస్తున్నారు. వారు యూట్యూబ్ వంటి వేదికల ద్వారా ఆదాయాన్ని పొందడం సహజమే, కానీ అది పాక్ వ్యూహాలకు అనుగుణంగా ఉంటే అది దేశ భద్రతకు హానికరం. ఈ విధంగా ఒక భాగం యువతను తప్పుదారిలోకి నెట్టడం జరుగుతుంది.

కొందరు ఇన్ఫ్లుయెన్సర్లు దేశ భద్రత పట్ల అప్రమత్తత లేకుండా, పాక్షికంగా పాకిస్తాన్ వైపు మౌఖికంగా ఉంటున్నారు. వారు పాకిస్తాన్ పరిస్థితులను మంచిగా చూపడం, ఆ దేశ పట్ల సానుకూల భావాలు వ్యక్తం చేయడం మొదలైనవి చేస్తుంటారు. ఇది కేవలం వ్యక్తిగత అభిప్రాయాలుగా ఉండకపోవటం, సామాజిక, జాతీయ స్థాయిలో ప్రమాదకరం కావడం గమనించదగ్గ విషయం. ఈ విధమైన ప్రవర్తన పాక్షికంగా పాకిస్తాన్ వ్యూహాలకు సహకారం చేయడం మాత్రమే కాదు, మన యువతలో గందరగోళానికి దారితీస్తుంది.

ఈ యువ ఇన్ఫ్లుయెన్సర్ల ప్రభావం ప్రత్యక్షంగా కాకుండా పరోక్షంగా కూడా అత్యంత ప్రభావవంతంగా ఉంటుంది. వారు సృష్టించే వీడియోలలోని మాటలు, దృశ్యాలు, సంగీతం, సంభాషణ శైలి యువత మనసులపై అద్భుతమైన ప్రభావాన్ని చూపుతుంది. ఈ ప్రభావం సానుకూలంగా లేకపోతే, సమాజంలో అవిశ్వాసం, విభజనకు కారణమవుతుంది.ఇంకా, యువ ఇన్ఫ్లుయెన్సర్లు తమ అనుభవం, జ్ఞానం లేకపోయినా, ఎలాంటి పరిశోధన లేకుండా సరళంగా రాజకీయ, సామాజిక విషయాలను ప్రసారం చేయడం ద్వారా యువతలో గందరగోళాన్ని, అనవసరమైన భయాలను కలిగిస్తున్నారు. ఇది దేశ ఐక్యతకు చెడ్డ ప్రభావాన్ని కలిగిస్తుంది.

ఈ పరిస్థితులను ఎదుర్కోవడానికి ప్రభుత్వాలు కఠినమైన చట్టాలు అమలు చేయాల్సి వస్తుంది. దేశ వ్యతిరేక చట్టాలను కచ్చితంగా అమలు చేయడం, సోషల్ మీడియా వేదికలపై కఠిన నియంత్రణలు పెట్టడం చాలా అవసరం. యువ ఇన్ఫ్లుయెన్సర్లపై పర్యవేక్షణ పెంచి, వారిని తప్పుదారి పడకుండా సరిదిద్దడం కీలకం.విద్యా సంస్థలు కూడా యువతలో దేశభక్తి భావాలు పెంపొందించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం అవసరం. యువతకు దేశ భద్రత, సామాజిక బాధ్యతలను తెలుసుకోవడం కోసం అవగాహన కల్పించాలి.

సామాజిక వేదికల యజమానులు కూడా తమ వేదికలను దేశ వ్యతిరేక ప్రచారాల నుండి రక్షించుకోవడానికి సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి, తక్షణమే అనుచిత సమాచారాన్ని తొలగించాలి. ఇలాంటి చర్యల ద్వారా సామాజిక ఐక్యతకు మద్దతు చేకూరుతుంది.యువ ఇన్ఫ్లుయెన్సర్లు తమ వేదికను సరిగా వినియోగించి, సమాజానికి సానుకూల మార్గదర్శకత్వం అందించాలి. వారు తమ ప్రభావం ఎంతగా ఉందో గ్రహించి, దేశ అభివృద్ధి, సామాజిక ఐక్యతకు తమ కంటెంట్ ఉపయోగపడేలా చూసుకోవాలి. దేశం మీద ప్రేమను పటిష్టం చేసుకుని, సమాజంలో ఐక్యతను పెంపొందించే బాధ్యత తీసుకోవాలి.ఇలాగే యువ ఇన్ఫ్లుయెన్సర్లు తమ వేదికలను బాధ్యతగా వాడితేనే, మన దేశం భవిష్యత్తులో మరింత శక్తివంతంగా, ఐక్యంగా నిలబడగలదు. అందుకే ప్రతి యువ ఇన్ఫ్లుయెన్సర్, ప్రతి యువ పౌరుడు దేశభక్తి భావాలతో, సమాజ బాధ్యతతో ముందుకు సాగాలి.

ఇలాంటి విషయాలకు గట్టి చట్టాలు అవసరం. ప్రస్తుతం దేశద్రోహం, విదేశీ శత్రువుల సహకారంపై ఉన్న చట్టాలు చాలా సుదీర్ఘంగా ఉన్నాయి కానీ సోషల్ మీడియా కంటెంట్ పై స్పష్టమైన నియంత్రణలు, నిబంధనలు తక్కువగా ఉన్నాయి. అందువలన, సోషల్ మీడియా లో పాక్ ప్రోపగాండాను నిరోధించేందుకు, ఇన్ఫ్లుయెన్సర్ల వృత్తిలో నైతికతను పెంపొందించేందుకు కఠిన చట్టాలు రావాలి. విదేశీ మద్దతు లభించే ఇన్ఫ్లుయెన్సర్లపై ఆర్థిక లావాదేవీలపై కూడా గట్టి విచారణ జరగాలి.

యువతలోని ఇన్ఫ్లుయెన్సర్లు తమ ప్రాధాన్యతలను మార్చుకుని, జాగ్రత్తగా, బాధ్యతగా ప్రవర్తించాలని దేశం కోరుతుంది. వారు తమ వేదికలను దేశాభిమానంతో ఉపయోగించాలి. విభజనాత్మక చర్చలకు మార్గం తీసుకురావడం కాదు, సమరసత్వానికి దారి తీసే విధంగా సదాచారం పాటించాలి.సోషల్ మీడియా సంస్థలు కూడా తమ ప్లాట్ఫామ్లను దేశభక్తి పరిరక్షణ దృష్టితో చూసుకోవాలి. దేశ వ్యతిరేక కంటెంట్ గుర్తించి తొలగించడం, అంగీకరించడంలో ముందుంటే, ఇలాంటి సమస్యలు తగ్గుతాయి.

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# మోదీ @11 సంవత్సరాల పాలన



తేజస్వి
హైదరాబాద్

నరేంద్ర మోదీ గారు భారత ప్రధానమంత్రిగా పదకొండు సంవత్సరాలు పూర్తి చేసిన సందర్భం ఇది. ఈ పదకొండు సంవత్సరాలు కేవలం రాజకీయ కాలపరిమితి మాత్రమే కాదు, దేశ పునర్నిర్మాణం, ప్రజాస్వామ్య పరిపక్వత, అభివృద్ధి దిశగా తీసిన ప్రతి అడుగుకు ప్రతీకగా నిలిచాయి. గుజరాత్ ముఖ్యమంత్రిగా విజయవంతంగా సేవలందించిన తర్వాత 2014లో దేశ ప్రధానిగా బాధ్యతలు స్వీకరించిన మోదీ గారు, అప్పటినుంచి ఇప్పటి వరకు భారతదేశాన్ని పూర్తిగా ఒక కొత్త దిశలో నడిపించారు. ఈ వ్యాసంలో ఆయన పాలనను ప్రజల పట్ల ఉన్న కట్టుబాటు, పాలనా దృష్టికోణంలో మార్పులు, దేశ భద్రత, అంతర్జాతీయ సంబంధాలు, మహిళా సాధికారత, యువత అభివృద్ధి, వ్యవసాయం, డిజిటల్ విప్లవం వంటి అనేక అంశాలను ఒక గొప్ప నాయకి పురోగమన దృష్టితో విశ్లేషించడం జరుగుతుంది.

మోదీ గారి పాలన ప్రారంభ దశలో కఠినత ఎక్కువగా కనిపించేది. ఆయన విధానాలు సూటిగా ఉండేవి, అధికారం కేంద్రానికి సమీపంగా ఉండేలా చూడడమే లక్ష్యంగా ఉన్నట్లు ఉండేది. ఉదాహరణకు, ప్రారంభ దశలో లాటరల్ ఎంట్రీల పట్ల తీవ్ర అభ్యంతరం ఉన్న ఆయన, అనుభవంతోపాటు అవసరాన్ని గుర్తించి తర్వాత కాలంలో ఈ విధానాన్ని స్వీకరించారు. ప్రైవేట్ రంగ నిపుణుల సేవలు ప్రభుత్వంలోకి తీసుకుని పరిపాలనా సామర్థ్యాన్ని మెరుగుపరిచే దిశగా అడుగులు వేశారు. అదే విధంగా, తొలిదశలో ప్రతిపక్షాల అభిప్రాయాలను పెద్దగా పరిగణనలోకి తీసుకోని ఆయన, తరువాతి దశల్లో ప్రతిపక్షాల అభిప్రాయాలను తీసుకుని, బిల్లుల రూపకల్పనలో కూడా లవలేశం తగ్గకుండా వ్యవహరించడం ప్రజాస్వామ్య విలువలను ప్రతిబింబిస్తుంది. ఇది నరేంద్ర మోదీ గారి మారిన శైలి, మారిన దృష్టికోణాన్ని వెల్లడిస్తుంది.

భారత భద్రతా వ్యవస్థలో కూడా మోదీ గారి నాయకత్వం ప్రత్యేకంగా నిలిచింది. 2025లో భారత ఆర్మీ విజయవంతంగా నిర్వహించిన ఆపరేషన్ సిందూర్ ప్రపంచం దృష్టిని ఆకర్షించింది. తొమ్మిది ఉగ్రవాద స్థావరాలపై ఒకేసారి సమన్విత దాడులు జరిపి, భారత భద్రతను తేలికగా తీసుకునే శక్తులకు గట్టి బుద్ధి చెప్పారు. ఇది కేవలం బల ప్రదర్శన కాదు, దేశపట్ల ఉన్న నిబద్ధత, వ్యూహాత్మక ఆలోచన, ప్రజల పట్ల ఉన్న బాధ్యతను ప్రతిబింబిస్తుంది. ఈ ఆపరేషన్ భారతీయ భద్రతా విధానాల్లో ఒక నూతన అధ్యాయంగా నిలిచిపోయింది.

పాలనా పరంగా చూసుకుంటే, మోదీ గారి వృద్ధి శైలిలో సమర్థత, స్పష్టత ప్రధానంగా కనిపిస్తాయి. "సబ్ కా సాథ్, సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్" అనే నినాదం కేవలం నినాదం మాత్రమే కాకుండా ఆయన పాలనా తత్వాన్ని కూడా ప్రతిబింబిస్తుంది. ఇందులో ప్రజలందరితో మమేకం కావాలన్న ఉద్దేశం ఉంది. ప్రజలతో నేరుగా మాట్లాడే 'మన్ కీ బాత్' కార్యక్రమం ద్వారా, మోదీ గారు తన ఆలోచనలు, ప్రభుత్వ విధానాలను ప్రజలకు అందించడమే కాకుండా, వారి సమస్యలు తెలుసుకునే ఒక నడకగా మలిచారు.

డిజిటల్ ఇండియా, స్టార్ట్ అప్ ఇండియా, మేక్ ఇన్ ఇండియా వంటి పథకాలు యువతకు కొత్త అవకాశాలను తెచ్చిపెట్టాయి. ప్రభుత్వ లావాదేవీలను పారదర్శకంగా మార్చే దిశగా ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ సిస్టమ్స్ నుండి పన్నుల వసూలు వరకు ప్రతి రంగాన్ని డిజిటల్ చేయడం ద్వారా అవినీతి తగ్గింది. గ్యాస్ కనెక్షన్లు, స్వచ్ఛ భారత్, ప్రజలకు నేరుగా బ్యాంకింగ్ సేవల విస్తరణ వంటి పథకాల ద్వారా గ్రామీణ భారత్లో జీవన ప్రమాణాలు మెరుగయ్యాయి.

మహిళల సాధికారత విషయంలో ఉజ్వల యోజన, బేటీ బచావో బేటీ పఢావో వంటి కార్యక్రమాలు దేశంలో ఒక కొత్త మార్గాన్ని ప్రారంభించాయి. లక్షలాది కుటుంబాలు గ్యాస్ కనెక్షన్ లభించి పొగటి వంటకీ పాతబడి ఉండిపోయింది. అదే సమయంలో బాలికల విద్యను ప్రోత్సహిస్తూ, గ్రామీణ ప్రాంతాల్లో చదువు, పోషణపై దృష్టి సారించడం ద్వారా సమానత్వం వైపు దేశాన్ని నడిపించారు.

విదేశాంగ విధానంలోనూ మోదీ గారు గణనీయమైన మార్పు తీసుకొచ్చారు. అమెరికా, ఇజ్రాయెల్, ఫ్రాన్స్, ఆస్ట్రేలియా వంటి దేశాలతో ద్వైపాక్షిక సంబంధాలను పటిష్టం చేయడం ద్వారా, అంతర్జాతీయంగా భారత్ స్థానం పెరిగింది. యు ఎన్ , జి 20 వంటి వేదికలపై దేశ ప్రతిష్ఠను పెంచారు. కోవిడ్ సమయంలో టీకాలను పేద దేశాలకు పంపిస్తూ ప్రపంచానికి భారత ఔదార్యాన్ని చాటారు.

యూనిఫైడ్ ఫంక్షన్ స్కీమ్ వంటి కార్యక్రమాల ద్వారా కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సమన్వయం పెరిగింది. డేటా ఆధారిత పాలనకు దారి తీసింది. దీంతో ప్రజల అవసరాలను వేగంగా గుర్తించి, స్పందించే సామర్థ్యం పెరిగింది. భారత ఆర్థిక వ్యవస్థలో జీఎస్టీ అమలుతో పన్నుల సరళీకరణ, నోటుబందీతో నల్లధనంపై దాడి, డిజిటల్ లావాదేవీలతో పారదర్శకత వంటి అంశాలు కీలకంగా నిలిచాయి. అయితే, చిన్న వ్యాపారులకు వచ్చిన తాత్కాలిక ఇబ్బందులను కూడా ప్రభుత్వం ఓపికతో పరిష్కరించేందుకు కృషి చేసింది.

కేంద్ర రాష్ట్ర సంబంధాల విషయంలో కూడా మోదీ గారు సమతుల్యంగా వ్యవహరించారు. విపక్షాల పాలనలో ఉన్న రాష్ట్రాలను కూడా అభివృద్ధికి భాగస్వాములుగా మార్చారు. ప్రతి రాష్ట్రానికి ప్రత్యేక అవసరాల ఆధారంగా నిధుల కేటాయింపులు, ప్రాజెక్టుల ఆమోదం వంటి చర్యలు చేపట్టారు. ఈ విధానం పాలనలో సమగ్రతను తీసుకొచ్చింది.

2024 ఎన్నికల్లో మూడోసారి ఘన విజయం సాధించిన అనంతరం మోదీ గారు "2047 నాటికి అభివృద్ధి చెందిన దేశం" అనే లక్ష్యాన్ని ప్రవేశపెట్టారు. ఇది కేవలం ఒక వాగ్దానం కాదు %-% ప్రతి రంగంలో, ప్రతి నిష్ణాతుడిని భాగస్వామిగా చేసుకునే ఓ నూతన యాత్ర. డిఫెన్స్లో ఆత్మనిర్భర్ భారత్, హెల్త్ సెక్టార్లో టెలీ మెడిసిన్, వ్యవసాయ రంగంలో డ్రోన్ సాంకేతికత, విద్య రంగంలో నూతన జాతీయ విద్యా విధానం వంటి అనేక సంస్కరణలు ఈ దిశగా కొనసాగుతున్నాయి.

మొత్తానికి మోదీ గారి పదకొండు సంవత్సరాల పాలన దేశానికి ఒక బలమైన నాయకత్వం, ప్రజల పట్ల ఉన్న నిబద్ధత, పరిపక్వత గల దృష్టికోణం, అంతర్జాతీయ ప్రాముఖ్యత కలిగి ఉండే భారతదేశ రూపుకి మార్గదర్శిగా నిలిచింది. ఆయన మారిన తీరు ప్రారంభ దశలో ఉన్న కఠినత నుంచి, తర్వాతి దశలో ప్రజల అభిప్రాయాలను, ప్రతిపక్షాల శక్తిని సమగ్రంగా స్వీకరించేందుకు తీసుకున్న దిశా మార్పు ఆయన నాయకత్వంలో ఉన్న ప్రజాస్వామ్య విలువలకు నిదర్శనం. ప్రజల అభివృద్ధే లక్ష్యంగా పాలనను కొనసాగిస్తూ, సామాజిక న్యాయం, ఆర్థిక సుస్థిరత, అంతర్జాతీయ గౌరవం అనే మూడు ప్రధాన మూలస్తంభాలపై దేశాన్ని నిలబెట్టిన ఈ పదకొండు సంవత్సరాల నాయకత్వం, భారత రాజకీయ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుంది.

# పర్యాటకాంధ్రప్రదేశ్ వైపు కూటమి ప్రభుత్వ అడుగులు

- పర్యాటకం, కళల పట్ల ముఖ్యమంత్రి ప్రత్యేక శ్రద్ధ
- దేశంలోనే ప్రముఖ పర్యాటక కేంద్రంగా విరాజిల్లేలా ముందడుగు
- ఇప్పటికే పర్యాటకానికి అందమైన సొబగులు అద్దేందుకు మంత్రి శ్రీకారం
- పలు ప్రపంచ వేదికలపై వినిపించిన రాష్ట్ర పర్యాటక వాణి
- ఉద్యోగాల కల్పన, సాంస్కృతిక మార్పిడి మరింత సులభతరం



పెంటమరాజు గోపాల్ రావు
9494273373

20 జూన్, 2024 సాయంత్రం 5.50 గం.లకు వెలగపూడి రాష్ట్ర సచివాలయంలో పర్యాటక శాఖ మంత్రిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన మరుక్షణం పర్యాటకుల కోసం అందమైన పర్యాటకాంధ్రప్రదేశ్ ను అందించేందుకు సంకల్పంబూనారు మంత్రి కందుల లక్ష్మీ దుర్గేష్ ప్రసాద్. రూ.2.31 కోట్ల అంచనా వ్యయంతో 10 టూరిజం బోట్లను కొనుగోలు చేసే ఫైలుపై తొలి సంతకం చేసిన మంత్రి కందుల దుర్గేష్ సహజమైన ప్రకృతి అందాలతో అలరారే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని దేశంలోనే ప్రముఖ పర్యాటక కేంద్రంగా విరాజిల్లేలా చేస్తానని వెల్లడించి ఆ దిశగా ప్రతీ అడుగు వేస్తున్నారు. పర్యాటకం, కళల పట్ల ప్రత్యేక శ్రద్ధ ఉన్న రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో, పర్యావరణ హితమైన పర్యాటకాన్ని అభివృద్ధి పర్చాలనే ఆలోచన ఉన్న ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో, కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాబోయే ఐదేళ్ల కాలంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అద్భుతమైన పర్యాటక కేంద్రంగా తీర్చుదిద్దేందుకు మంత్రి కందుల దుర్గేష్ పరితపిస్తున్నారు.

పబ్లిక్ ప్రైవేట్ పార్ట్ నర్ షిప్ తో పాటు అవసరమైతే పీ4 విధానంలో ముందుకు వెళ్తైనా పర్యాటకంలో ప్రైవేట్ పెట్టుబడులను ఆకర్షించి స్థానిక జన సమూహాలను బలోపేతం చేసి పర్యాటకానికి అందమైన సొబగులు అద్దేందుకు మంత్రి దుర్గేష్ ఇప్పటికే శ్రీకారం చుట్టారు. నిరంతరం పర్యాటక శాఖతో సమీక్షలు నిర్వహించి టూరిజం క్యాలెండర్ సిద్ధం చేసుకుంటూ రాష్ట్రంలోని 26 జిల్లాల్లో పర్యాటకంగా అభివృద్ధి చేయాల్సిన ప్రాంతాలకు తగిన ప్రణాళిక, కార్యాచరణతో ముందుకు వెళ్తున్నారు. దీర్ఘకాలిక పర్యాటకం అభివృద్ధికి రాచబాట వేస్తూ పర్యాటకరంగాన్ని ఆంధ్రప్రదేశ్ కు మణిహారంగా చేస్తున్నారు కందుల దుర్గేష్.

కూటమి ప్రభుత్వం అప్పగించిన బాధ్యతలను దృష్టిలో పెట్టుకొని ఒక వైపు నిడదవోలు నియోజకవర్గ ప్రజలకు శాసనసభ్యుడిగా సేవ చేస్తూనే మరోవైపు తీరిక లేకుండా రాష్ట్ర, దేశ, విదేశీ పర్యటనలు చేస్తూ తనదైన వాక్చాతుర్యంతో భారీ ఎత్తున పర్యాటక పెట్టుబడులను ఆకర్షిస్తున్నారు. రాష్ట్రంలో పర్యాటక, ఆర్థికాభివృద్ధికి ప్రోత్సాహం, ఉద్యోగాల కల్పన, సాంస్కృతిక మార్పిడిని సులభతరం చేసే క్రమంలో పర్యాటక రంగానికి తన హయాంలో పరిశ్రమ హోదా సాధించడంతో మంత్రిగా తొలి విజయం సాధించారు. అనతి కాలంలోనే నూతన పర్యాటకపాలసీ - 2024-29తో యావత్ దేశాన్ని ఆకర్షించారు. తద్వారా పారిశ్రామిక రంగానికి ఇచ్చే రాయితీలన్నీ పర్యాటకరంగానికి వర్తించేలా చర్యలు తీసుకుంటూ ఉండటం శుభ పరిణామం.

పర్యాటక రంగంలో రూ. 25,000 కోట్ల పెట్టుబడులు లక్ష్యంగా, రాష్ట్ర జీవీఏలో పర్యాటక రంగం వాటా 4.6 శాతం నుండి 8 శాతానికి పెంచడంతో పాటు 20 శాతం పైబడి జీవీఏను కంట్రిబ్యూట్ చేయాలన్న కూటమి ప్రభుత్వ ఆలోచనకు అనుగుణంగా సమర్థవంతమైన బాధ్యతను పోషిస్తున్నారు. పర్యాటక రంగంలో ఉపాధి అవకాశాలను 12 శాతం నుండి 15 శాతం పెంపొందించేందుకు తద్వారా 5 లక్షల ఉద్యోగాల కల్పనకు మంత్రి దుర్గేష్ అహర్నిశలు శ్రమిస్తున్నారు. అంతర్జాతీయ పర్యాటకులను ఆకర్షించడం కోసం, విదేశీ పర్యాటకుల రాకలో టాప్ -10 రాష్ట్రాల్లో ఏపీని అగ్రపథాన నిలిపేందుకు కంకణబద్ధులై ఉన్నారు. ఈ క్రమంలో విశాఖపట్నం, విజయవాడలో నిర్వహించిన రీజినల్ టూరిజం ఇన్వెస్టర్స్ సమ్మిట్ ల ద్వారా కేవలం 10 నెలల కాలంలోనే రాష్ట్ర పర్యాటక రంగానికి రూ.1217 కోట్ల పెట్టుబడులు తేవడమేగాక 8 ఎంవోయూలు కుదుర్చుకోవడంలో తనదైన పాత్ర పోషించారు. తద్వారా రాష్ట్రంలో 825 గదులు, 2667 మంది యువతకు ఉపాధికి మార్గం ఏర్పడింది.

అదే విధంగా విజయవాడలో జరిగిన ఆంధ్రప్రదేశ్ - వియత్నాం టూరిజం కాంక్లేవ్-2024, హైదరాబాద్ లో జరిగిన అమెరికన్ ప్రోగ్రెసివ్ తెలుగు అసోసియేషన్ కేటలిస్ట్ గ్లోబల్ బిజినెస్ కాన్ఫరెన్స్, బెంగుళూరులో జరిగిన దక్షిణ భారత ఉత్సవ్ -2024 పర్యాటక సదస్సు, న్యూఢిల్లీలో జరిగిన సౌత్ ఏషియా లీడింగ్ ట్రావెల్ టూరిజం ఎగ్జిబిషన్-2025, జర్మనీలోని ఎక్స్ పో సెంటర్ సిటీలో జరిగిన ఐటీబీ బెర్లిన్ -2025 సదస్సు, ఇటీవల ముంబయిలో జరిగిన దక్షిణాసియా 20వ హోటల్ ఇన్వెస్ట్ మెంట్ కాన్ఫరెన్స్ వర్క్ షాప్ లకు హాజరై రాష్ట్ర పర్యాటక వాణిని ప్రస్ఫుటంగా వినిపించారు. 974 కి.మీల సుదీర్ఘ సముద్రతీరం, అందమైన బీచ్ లు, ప్రకృతి రమణీయత గల ప్రాంతాలు, ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రాలు, చారిత్రక, వారసత్వ కట్టడాలు ఆంధ్రప్రదేశ్ సొంతమని, మంచి ప్రాజెక్టులతో ముందుకొస్తే తమ రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సాహం, రాయితీలు ఇచ్చి అండగా నిలుస్తామని మంత్రి దుర్గేష్ ఇన్వెస్టర్లకు ఇచ్చిన భరోసా వందలకోట్ల పర్యాటక, అతిథ్య రంగ పెట్టుబడులకు మార్గం ఏర్పరిచింది. ఈ క్రమంలో "ఏపీ పర్యాటకం పెట్టుబడులకు అనుకూలం.. రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి ఆలోచనలు పంచుకోండి.. పెట్టుబడులతో రండి.. భరోసా కల్పించే బాధ్యత మాది" అనే నినాదంతో వందలాది మంది పెట్టుబడిదారుల నుండి ప్రతిపాదనలు స్వీకరించి వారిని సానుకూలంగా ఆలోచించేలా చేశారంటే ఆయన వాక్చాతుర్య మంత్రం ఏ విధంగా పనిచేసిందో ఆలోచించవచ్చు.

ఇవేగాక మంత్రి కందుల దుర్గేష్ నిత్యం కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకుంటూ కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రానికి హైవ్యాల్యూ ప్రాజెక్టులు రప్పించారు. కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ తో ఉన్న సాన్నిహిత్యం, పర్యాటక రంగాన్ని వృద్ధి చేయాలన్న తపన వెరసి స్పెషల్ అసిస్టెన్స్ టు స్టేట్స్ ఫర్ క్యాపిటల్ ఇన్వెస్ట్ మెంట్ (శాస్కి) పథకం ద్వారా గండికోట, అఖండ గోదావరి ప్రాజెక్టులకు రూ.172 కోట్లు రాబట్టారు. ఒక రాష్ట్రానికి రెండు ప్రాజెక్టుల చొప్పున నిధులు మంజూరు చేసిన తొమ్మిది రాష్ట్రాల్లో ఏపీ ఒకటి కావడం విశేషం. తద్వారా 127 ఏళ్ల చరిత్ర కలిగిన రాజమహేంద్రవరంలోని హేవలాక్ వంతెన పునర్నిర్మాణం, పుష్కర ఘాట్ ను అధ్యాత్మిక గమ్యస్థానంగా అభివృద్ధి చేసి డైనమిక్ టూరిస్ట్ డెస్టినేషన్ గా తీర్చిదిద్దనున్నారు.

అంతేగాక కడియం నర్సరీ, గోదావరి కాలువ, నిడదవోలును పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేసి స్థానికంగా ఉన్న చారిత్రక, సాంస్కృతిక ప్రదేశాలకు పూర్వ వైభవం తీసుకురానున్నారు. అదే విధంగా రాష్ట్రంలో చారిత్రక, సహజ సిద్ధ ప్రదేశమైన గండికోటను అమెరికాలోని గ్రాండ్ కాన్యన్ తరహాలో అభివృద్ధి చేసి సాహస పర్యాటకాభివృద్ధికి చర్యలు చేపట్టనున్నారు. ఇప్పటికే టెండర్ల ప్రక్రియ పూర్తయింది.

ప్రాజెక్టులు పట్టాలెక్కాయి. అదే విధంగా స్వదేశీ దర్శన్ 2.0 క్రింద సూర్యలంక బీచ్ అభివృద్ధికి రూ. 97 కోట్ల కేంద్ర నిధులు రాబట్టారు. త్వరలోనే సూర్యలంక బీచ్ మినీ గోవాగా రూపాంతరం చెందుతుందని నిస్సందేహంగా చెప్పవచ్చు. దీంతో పాటు ప్రసాద్ స్కీమ్ ద్వారా పదుల సంఖ్యలో కోట్లాది నిధులు రాబట్టడం మంత్రిగా కందుల దుర్గేష్ కే చెల్లిందనడంలో అతిశయోక్తి లేదు. పర్యాటక శాఖ మంత్రిగా కేంద్రం నుండి దాదాపు రూ.300 కోట్ల నిధులు రాబట్టడం సాధారణమైన విషయం కాదు. ఇందుకోసం మంత్రి కందుల దుర్గేష్ తీసుకున్న చొరవ, కృషి అభినందనీయం.

మంత్రి కందుల దుర్గేష్ రాష్ట్రంలో స్థిరమైన, బాధ్యతాయుత, సమగ్ర, పర్యావరణహిత పర్యాటక విధానాలకు శ్రీకారం చుట్టారు. రాష్ట్రంలో అధ్యాత్మిక పర్యాటకం వైపే మొగ్గుచూపే వారిని ఎకో, వెల్ నెస్, విలేజ్, కల్చరల్, అడ్వెంచర్, బీచ్, రివర్ క్రూయిజ్, హెల్త్, అగ్రి, హెరిటేజ్ పర్యాటకం వైపు కూడా అడుగులు వేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు. రాష్ట్రంలో 50 వేల పర్యాటక గదులు, 2 బుద్ధిస్ట్, 10 టెంపుల్, 5 బీచ్, 4 రివర్ క్రయిజ్, 3 ఎకో టూరిజం, 2 సీ క్రయిజ్, సీప్లేన్ టూరిజం సర్క్యూట్ లతో కలిపి 25కు పైగా థీమాటిక్ సర్క్యూట్ లు, విశాఖపట్టణం, తిరుపతి, అరకువ్యాలీ, రాజమహేంద్రవరం, అమరావతి, శ్రీశైలం, గండికోట ప్రాంతాల్లో 7 యాంకర్ హబ్ ల ఏర్పాటు పూర్తైతే పర్యాటక ప్రపంచంలో ఆంధ్రప్రదేశ్ సగర్వంగా నిలబడుతుంది. ఇవేగాక అత్యాధునిక సౌకర్యాలతో త్వరలోనే రాష్ట్రంలో పెద్దఎత్తున రిసార్ట్ లు, అంతర్జాతీయ స్థాయి లగ్జరీ హోటళ్లు తీసుకురాబోతున్నారు. ఇప్పటికే తాజ్ గ్రూప్, మేఫెర్, మహీంద్ర, హయత్, ఐఆర్సీటీసీ తదితర సంస్థలతో ఒప్పందాలు సైతం జరిగాయి.

రాష్ట్రంలో సరైన సంఖ్యలో హోటళ్లలో గదులు లేని కారణంగా గిరిజన, గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో స్థానికులకు జీవనోపాధి, సంస్కృతి పరిరక్షణ, సుస్థిర పర్యాటకాభివృద్ధి లక్ష్యంగా అరకు, దిండి, కోనసీమ, తిరుపతి, విశాఖపట్నం, విజయవాడలో ఇంటిలో అతిథ్యం(హోమ్ స్టే)లతో సంస్కృతీ, సాంప్రదాయాలకు పెద్దపీట వేస్తూ ఉపాధి కల్పిస్తున్నారు. పర్యాటకులకు ఇంట్లో వండిన ఆహార పదార్థాలను ఆప్యాయంగా వడ్డిస్తుండటంతో పర్యాటకుల్లో సంతృప్తి శాతం రోజురోజుకు పెరుగుతోంది. సీఎం చంద్రబాబునాయుడు సూచనల మేరకు ఏడాదంతా కార్యక్రమాలతో పర్యాటక రంగానికి కొత్త శోభ తెచ్చేదిశగా 8 మెగా ఈవెంట్స్, 11 నేషనల్ ఫెయిర్స్, 10 ఇంటర్నేషన్ ఫెయిర్స్ కు రూపకల్పన చేస్తున్నారు.

రాష్ట్రంలో అందమైన సముద్ర తీర ప్రాంతాలను గుర్తించి వాటి అభివృద్ధికి ప్రత్యేకంగా చర్యలు తీసుకుంటున్నారు. భవానీ ఐల్యాండ్, హోప్ ఐల్యాండ్ సహా రాష్ట్రంలోని ఐల్యాండ్లు అన్నింటినీ అభివృద్ధి చేసేలా ప్రణాళికలు రూపొందిస్తున్నారు. కొండపల్లి, కూచిపూడి, కడియం, మంగళగిరి, చీరాల, బాపట్ల, అరకు తదితర 14 ప్రాంతాల్లో ఎక్స్పీరియన్స్ సెంటర్ల ఏర్పాటు చర్యలు తీసుకుంటున్నారు. రాష్ట్రంలోని 20 ప్రధాన దేవాలయాల్లో టెంపుల్ టూరిజాన్ని, అలాగే విశాఖ, అమరావతిలో హెల్త్ టూరిజాన్ని ప్రమోట్ చేస్తున్నారు. రాష్ట్రంలో అతిథులకు ఆర్గానిక్ ఫుడ్ రుచులు అందించేలా, నేచురల్ ఫార్మింగ్ గురించి తెలిపేలా ప్రణాళికలు రచిస్తున్నారు.

అతిథ్య రంగంలో యువతకు విస్తృతమైన ఉపాధి అవకాశాలున్నాయని ఇటీవల విజయవాడలో జరిగిన వెస్టిన్ కాలేజ్ ఆఫ్ హోటల్ మేనేజ్ మెంట్ విద్యార్థులతో జరిగిన కాఫీ అండ్ కన్వర్జేషన్ కార్యక్రమంలో అతిథ్య రంగ అవకాశాలను అందిపుచ్చుకోవలని యువతకు స్పష్టం చేశారు. అదే విధంగా రాష్ట్రంలో అరకు, గండికోట సహా 6 ప్రాంతాల్లో 180 టెంట్స్ తో టెంట్ సిటీస్ ఏర్పాటుకు అంకురార్పణ చేస్తున్నారు.

రాష్ట్రంలో చారిత్రక మహాయాన బౌద్ధ మతం స్థల ప్రాశస్త్యం, బౌద్ధ వారసత్వం, బుద్ధ భగవానుని ఆనవాళ్లు, బౌద్ధ మతం వ్యాప్తికి సంబంధించిన 40 బౌద్ధ స్మారక చిహ్నాలను అభివృద్ధి చేసి మరింత కీర్తిగడించేందుకు చర్యలు తీసుకుంటున్నారు మంత్రి దుర్గేష్. ఇందుకు కేంద్రం కూడా సానుకూలంగా స్పందించడం కలిసొచ్చే అంశం. ఇవేగాక జ్యోతిర్లింగాలు, శక్తిపీఠాలు, శైవక్షేత్రాలు మరింత శోభను సంతరించుకోనున్నాయి. అదే విధంగా రాష్ట్రంలో కేవలం రుషికొండకు మాత్రమే డెన్మార్క్ సంస్థ అందించిన బ్లూఫాగ్ సర్టిఫికెట్ ఉంది. అదే తరహాలో కాకినాడ, సూర్యలంక, మైపాడ్ , మచిలీపట్నం బీచ్లకు బ్లూఫాగ్ సర్టిఫికెట్ల కోసం మంత్రి దుర్గేష్ కృషి చేస్తున్నారు. ఈ బీచ్ లన్నింటికీ బ్లూఫాగ్ సర్టిఫికెట్ వచ్చిందంటే అంతర్జాతీయ పర్యాటకులు రాష్ట్రానికి క్యూ కడతారనడంలో అతిశయోక్తి లేదు.

ఇవేగాక రాష్ట్రంలో రివర్ ఫ్రంట్ ఏరియాను అభివృద్ధి చేయడం, గార్డెన్స్, ఎకో ఫ్రెండ్లీ, ఎలక్ట్రానిక్ బోటింగ్ ఏర్పాటు చేయడం ద్వారా జలపర్యావరణ వ్యవస్థను వృద్ధి చేస్తున్నారు. తూర్పుగోదావరి జిల్లాలో ఆరు పుణ్యక్షేత్రాలతో ఏర్పాటు చేసిన టూరిజం ప్యాకేజీతో భక్తుల నుండి విశేష స్పందన వచ్చింది. త్వరలోనే రాష్ట్రవ్యాప్తంగా ఈ తరహా టూరిజం ప్యాకేజీలకు శ్రీకారం చుట్టనున్నారు. ఇప్పటికే రాష్ట్రంలో అరకు చలి ఉత్సవ్, ఫ్లెమింగో ఫెస్టివల్ వంటి పర్యాటక ఉత్సవాలతో నూతన శోభ తీసుకువచ్చిన మంత్రి కందుల దుర్గేష్ త్వరలోనే మరింత ఉత్సాహంతో పర్యాటక ఉత్సవాలు జరిపి పర్యాటకులను మైమరిపింపజేయనున్నారు.

ఇవేగాక కళా, సాంస్కృతిక శాఖలకు సైతం పెద్దపీట వేసి ఉగాది, కందుకూరి పురస్కారాలతో కళాకారులను విశేషంగా సత్కరించారు. కళారంగ ప్రముఖుల జయంతి, వర్ధంతి కార్యక్రమాలతో వారి జీవితాన్ని ఈ తరానికి తెలుపుతున్నారు. కళారంగానికి పునరుజ్జీవం పోస్తున్నారు. 2025 నవంబర్ లో నంది అవార్డులు, నంది నాటకోత్సవాల పేరుతో మరింత మంది కళాకారులను సత్కరించేందుకు సన్నద్ధమవుతున్నారు. కూచిపూడి, భరతనాట్యం కళల వృద్ధికి పాటుపడుతున్నారు. కళలు, సాంస్కృతిక వైభవాన్ని పునరుద్ధరించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఉద్ఘాటించారు.

మరోవైపు ఏపీలో సినిమా పరిశ్రమను ప్రోత్సహించేందుకు, సినీ పరిశ్రమ అభివృద్ధి కోసం ఫిల్మ్ పాలసీని తెస్తూనే ఫిల్మ్ టూరిజం అభివృద్ధిలో భాగంగా ఫిల్మ్ మేకర్స్ ను ఆకర్షించేలా స్టూడియోల నిర్మాణం, డబ్బింగ్ థియేటర్లు, రీరికార్డింగ్ థియేటర్ తదితర మౌలిక వసతులు, షూటింగ్ లకు అనువైన లొకేషన్ల గుర్తింపు, ప్రసిద్ధ షూటింగ్ స్పాట్ లను టూరిజం ప్యాకేజీలతో అనుసంధానించడం, ఫిల్మ్ ఫెస్టివల్స్ నిర్వహణ, ఫిల్మ్ టూరిజం సర్క్యూట్ ల అభివృద్ధి, సింగిల్ విండో ఏర్పాటు ద్వారా ఫిల్మ్ పర్మిట్ల కోసం క్లియరెన్స్ సిస్టమ్ వంటి సంస్కరణలతో వినూత్న మార్పులు చోటు చేసుకోనున్నాయి.

అంతేగాక దేశంలోనే మొదటిసారిగా వందలాది కోట్లతో ట్రాన్స్ మీడియా ఎంటర్ టైన్ మెంట్ సిటీని ఏపీలో ఏర్పాటు చేసేందుకు మంత్రి కందుల దుర్గేష్ ఆధ్వర్యంలో ఏపీ ప్రభుత్వం, క్రియేటివ్ ల్యాండ్ ఆసియా మధ్య ఒప్పందం జరిగింది. తద్వారా ఏపీకి వచ్చే సందర్శకులు లీనమయ్యేలా థీమ్ పార్క్ లు, గేమింగ్ జోన్ లు, గ్లోబల్ సినిమా కో ప్రొడక్షన్ జోన్ లు ఏర్పాటు అయ్యేందుకు అవకాశం ఉంది. దీని ద్వారా ఉద్యోగ సృష్టి, నైపుణ్యాభివృద్ధి, పర్యాటకం డిజిటల్ ఆవిష్కరణలకు ప్రోత్సాహం లభించనుంది.

పర్యాటక ప్రాంతాల్లో పరిశుభ్రతకు పెద్దపీట వేయడమే గాక పర్యాటకుల భద్రతకు అధిక ప్రాధాన్యత కల్పించేలా నిర్ణయాలు తీసుకున్నారు మంత్రి దుర్గేష్. పర్యాటక ప్రాంతాల్లో సరైన మౌలిక వసతులు కల్పించి తద్వారా పర్యాటకులు ఎక్కువ రోజులు పర్యాటక ప్రదేశంలో గడిపేలా చర్యలు తీసుకున్నారు. అంతిమంగా ఏపీని టూరిజం హబ్ గా తీర్చిదిద్ది రాష్ట్ర యువతకు ఉపాధి కల్పించి, పర్యాటకుడికి ఆహ్లాదాన్ని, ఆనందాన్ని అందిస్తూనే ప్రభుత్వానికి ఆదాయం అందించే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నారు. ఈ క్రమంలో రాష్ట్రంలో సుడిగాలి పర్యటనలు చేస్తూ క్షేత్రస్థాయిలో పర్యాటక రంగ పురోగతికి పాటు పడుతున్నారు.

గత ప్రభుత్వ అస్తవ్యస్థ లోపభూయిష్ట విధానాలు, అనాలోచిత నిర్ణయాలు, రాజకీయ చిత్తశుద్ధి లేకపోవడంతో ఏపీలో సరైన ప్రమోషన్లు లేక ప్రజల భాగస్వామ్యం లేక పర్యాటక రంగం కుంటుపడింది. నాడు మాటలకే పరిమితమైన పర్యాటక శాఖ మంత్రికి చేతలతో సమాధానం చెప్పి సిసలైన పర్యాటకాభివృద్ధికి నిదర్శనంగా నిలుస్తున్నారు కందుల దుర్గేష్. గడిచిన ఐదేళ్ల కాలంలో పర్యాటక ప్రాంతాలుగా విరాజిల్లాల్సిన ప్రాంతాలను వైకాపా ప్రభుత్వం విస్మరించడంతో కుదేలైన పర్యాటక రంగానికి పునరుజ్జీవం తెచ్చి మళ్లీ ఊపిరిపోస్తామని, రాబోయే రోజుల్లో పర్యాటక రంగానికి ఉజ్వల భవిష్యత్తు ఉందని ఘంటాపథంగా వెల్లడించిన మంత్రి కందుల దుర్గేష్ మాటలు వింటుంటే దశాబ్దాల పర్యాటకాంధ్రప్రదేశ్ కల నిజం అవుతుందనే అనిపిస్తుంది..

తొలిసారిగా మంత్రిగా బాధ్యతలు స్వీకరించి అనతి కాలంలోనే మంచి పేరు, ప్రఖ్యాతలు గడించి రాష్ట్ర పర్యాటకాభివృద్ధికి దోహదపడుతున్న దుర్గేష్ ను ప్రతి ఒక్కరూ అభినందిస్తున్నారు.

సీఎం చంద్రబాబు నాయుడు, పర్యాటక మంత్రి కందుల దుర్గేష్ చెప్పినట్లు భవిష్యత్ అంతా టూరిజందే అని రాష్ట్ర ప్రజలు కూడా బలంగా విశ్వసిస్తున్నారు. పరిశ్రమ హోదా, పర్యాటక కొత్త పాలసీ, పీపీపీ విధానాలతో పర్యాటక ప్రాంతాల్లో అంతర్జాతీయ మౌలిక వసతుల కల్పన, ప్రపంచస్థాయి అనుభవాలను పర్యాటకులకు అందించడంతో పాటు పర్యాటకానికి సాంకేతికతను జోడించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని పర్యాటకుల గమ్యస్థానంగా తీర్చిదిద్దేందుకు మంత్రి కందుల దుర్గేష్ చేపడుతున్న చర్యలు, వేస్తున్న అడుగులు మంచి విజయాన్ని అందించాలని రాష్ట్ర ప్రజలు, పర్యాటకులు ఆకాంక్షిస్తున్నారు.

# బిజినెస్

## ఏఎస్బిఎల్ కు రెరా ఆమోదం

హైదరాబాద్, : హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగంలో సుప్రసిద్ధ బిల్డర్ అయిన ఏఎస్బిఎల్ , ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న తమ ప్రీమియం రెసిడెన్షియల్ గేటెడ్ కమ్యూనిటీ, బ్రాడ్వే ను జూన్ 14న ప్రారంభించడానికి సిద్ధంగా ఉంది. ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్లో ఐదు ఎకరాల్లో విస్తరించి ఉన్న ఈ ప్రాజెక్ట్ ప్రతిష్టాత్మకమైన రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీ (రెరా) ఆమోదాన్ని ఇటీవల పొందింది. ఇందులో జి50 అంతస్తులతో మూడు టవర్లు, 2035 నుండి 2650 చదరపు అడుగుల వరకు విస్తీర్ణంలోని 885 విలాసవంతమైన 3 బెడ్రూమ్ ఫ్లాట్లు ఉంటాయి. ఇవి డిసెంబర్ 2029 నాటికి కొనుగోలుదారులకు అప్పగించబడతాయి

ఏఎస్బిఎల్ యొక్క కొత్త సిరీస్ న్యూయార్క్ లోని ఒక పట్టణం అయిన మాన్హట్టన్ నుండి ప్రేరణ పొందినప్పటికీ, భారతీయ కుటుంబాల యొక్క వివిధ అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ ప్రాజెక్ట్ రూపొందించబడింది. రాబోయే తరాలను ఆకట్టుకునే రీతిలో భవిష్యత్ కు సిద్ధమైన గృహాలను అందిస్తుంది. ఈ ప్రాజెక్ట్, ఇండోర్ మరియు అవుట్డోర్ ప్రాంగణాలను సజావుగా ఏకీకరణ చేస్తుంది, మూడు-వైపుల గాజు రెయిలింగ్లతో కూడిన విశాలమైన బాల్కనీలను కలిగి ఉంటుంది, ఇవి నగరం యొక్క అందాలను నిరంతరం వీక్షించే అవకాశం అందిస్తాయి. విశ్రాంతి మరియు మనఃశాంతిని పొందటానికి సరైన ప్రాంగణంను సృష్టిస్తాయి. ఈ అవుట్డోర్ లివింగ్ నేపథ్యం అరుదైన పట్టణ ప్రాంగణాన్ని అందిస్తుంది, ఇండోర్ సౌకర్యాన్ని అవుట్డోర్ స్వేచ్ఛతో మిళితం చేస్తుంది. అదనంగా, ప్రాజెక్ట్ యొక్క కర్టెన్ వాల్ డిజైన్, పూర్తి ఫ్లోర్-టు-సీలింగ్ విండోలతో, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ యొక్క అబ్స్ట్రక్టెడ్ తరహా వీక్షణలను అందిస్తుంది. ఈ ఆకర్షణీయమైన అంశం , విశాల ప్రాంగణమనే భావనను పెంచుతూ , ఇండోర్లను అవుట్డోర్లతో సజావుగా కనెక్ట్ చేస్తూ లగ్జరీని జోడిస్తుంది. ఆధునిక లగ్జరీని ఆచరణాత్మకతతో కలిపే ప్రత్యేకమైన జీవన అనుభవాన్ని సృష్టించడానికి ఈ వినూత్న డిజైన్ అంశాలు సమిష్టిగా పనిచేస్తాయి.




## తెలంగాణలో కామధేను కలర్ మాక్స్ షీట్ తయారీ

తెలంగాణలో తన బ్రాండ్ 'కామధేను కలర్ మాక్స్ షీట్' మార్కెట్ వాటా మరియు ఉనికిని తిరిగి బలోపేతం చేయడానికి ఒక వ్యూహాత్మక చర్యలో భాగంగా, భారతదేశంలో అతిపెద్ద బ్రాండెడ్ టిఎంటి బార్ల తయారీదారు మరియు రిటైల్ విక్రేత అయిన కామధేను లిమిటెడ్, ఒక సంవత్సరం లోపు తన తయారీ సామర్థ్యాన్ని 25% పెంచాలని తన ప్రణాళికలను ప్రకటించింది. ఇటీవలి కాలంలో ఈ ప్రాంతంలో ఉత్పత్తులకు పెరిగిన డిమాండ్కు అనుగుణంగా కొత్త వ్యాపార వ్యూహాన్ని అభివృద్ధి చేశారు. వచ్చే ఏడాదిలో తయారీ సామర్థ్యాన్ని 2400 ఎంటి నుండి 3000 ఎంటికి పెంచడం ద్వారా ఈ డిమాండ్ను తీర్చాలని కామధేను లిమిటెడ్ భావిస్తోంది. తయారీ కర్మాగారం తెలంగాణలోని సిద్దిపేటలో ఉంది.

"అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా, 'కామధేను కలర్ మాక్స్' నివాస మరియు పారిశ్రామిక ప్రాజెక్టులలో రూఫింగ్ మరియు క్లాడింగ్ కోసం సౌందర్య పరిష్కారాలను అందిస్తుంది. ఈ తేలికైన షీట్లను ఇన్స్టాల్ చేయడం సులభం, ఏదైనా ప్రాజెక్ట్లో నిర్మాణ పనులను వేగవంతం చేస్తుంది. కస్టమర్ల అవసరాలకు అనుగుణంగా అనుకూలీకరణను నిర్ధారించడానికి, 'కామధేను కలర్ మాక్స్' శ్రేణి వర్షపు నీటి వ్యవస్థ, రెయిన్ గట్టర్, క్రింపింగ్ కర్వ్, సెల్ఫ్-డ్రిల్లింగ్ స్క్రూ మొదలైన అనుబంధ ఉపకరణాలను కూడా అందిస్తుంది" అని ఆయన అన్నారు.

## వోక్స్వ్యాగన్ వర్టస్ కు మూడు వసంతాలు




వోక్స్వ్యాగన్ వర్టస్ భారతదేశంలో మూడు అద్భుతమైన సంవత్సరాల అమ్మకాలతో అద్భుతమైన మైలురాయిని దాటింది, ప్రీమియం సెడాన్ విభాగంలో బెంచ్మార్క్ గా స్థిరపడింది. జూన్లో దాని మూడవ వార్షికోత్సవాన్ని జరుపుకుంటున్న వర్టస్, 32% సెగ్మెంట్ వాటాను (వైటిడి'25) కైవసం చేసుకుంది, స్థిరంగా స్థిరమైన పనితీరును అందించే ఏకైక సెడాన్గా నిలుస్తోంది. వోక్స్ వ్యాగన్ వర్టస్ గర్వంగా 'భారతదేశం మరియు ప్రపంచం కోసం భారతదేశంలో తయారు చేయబడింది'.

తన ఆవిష్కరణ నుండి, వర్టస్, భారతీయ కస్టమర్లకు ప్రీమియం సెడాన్ అంటే ఏమిటో పునర్నిర్వచించింది. దాని బోల్డ్ డిజైన్, ఉల్లాసకరమైన పనితీరు మరియు సిగ్నేచర్ జర్మన్ నిర్మాణ నాణ్యత డ్రైవింగ్ ఔత్సాహికులతో చక్కదనం మరియు ఉత్సాహాన్ని విలువైనవారిలో నమ్మకమైన అభిమానులను సృష్టించాయి.

వోక్స్ వ్యాగన్ ప్యాసింజర్ కార్స్ ఇండియా బ్రాండ్ డైరెక్టర్ నితిన్ కోహ్లీ మాట్లాడుతూ, "వర్టస్ ప్రీమియం సెడాన్ విభాగంలో అగ్రగామిగా కొనసాగుతుండటం పట్ల మేము సంతోషిస్తున్నాము, శైలి మరియు కంటెంట్ రెండింటినీ కోరుకునే ఆకాంక్షించే కస్టమర్లతో లోతుగా ప్రతిధ్వనిస్తుంది. ఈ మైలురాయి వర్టస్ మరియు వోక్స్వ్యాగన్ బ్రాండ్పై మా కస్టమర్లు ఉంచిన నమ్మకానికి నిదర్శనం. మార్కెట్ అభివృద్ధి చెందుతున్న కొద్దీ, మేము ఆవిష్కరణ మరియు విశ్వాసం మరియు గర్వాన్ని ప్రేరేపించే ఉత్పత్తులను అందించడంపై దృష్టి సారిస్తాము" అని అన్నారు.

## వివో ఇగ్నైట్ 3వ ఎడిషన్ ఫైనలిస్ట్ ప్రకటన




ప్రస్తుత ఎడిషన్ను భారతదేశం అంతటా 660o జిల్లాల నుండి 37000o రిజిస్ట్రేషన్లు మరియు 5600 వినూత్న ప్రాజెక్ట్ ఆలోచనలు వచ్చాయి.

వివో ఇగ్నైట్ యొక్క మూడవ ఎడిషన్ దాని పరాకాష్టకు చేరుకున్నందున 8 నుండి 12 తరగతుల యువ భారతీయ విద్యార్థులు ఆవిష్కరణ ద్వారా సామాజిక సవాళ్లను పరిష్కరించడానికి అసాధారణ దృష్టిని ప్రదర్శిస్తున్నారు. విశ్వసనీయ స్మార్ట్ఫోన్ బ్రాండ్ అయిన వివో ఇండియా దేశవ్యాప్తంగా ఉన్న ప్రధాన కార్యక్రమం వివో ఇగ్నైట్ టెక్నాలజీ మరియు ఇన్నోవేషన్ యొక్క 19 మంది యువ ఫైనలిస్టులే ప్రాతినిధ్యం వహించబడిన టాప్ 10 ఆలోచనలను ప్రకటించింది.

ఈ అత్యుత్తమ ప్రాజెక్ట్ ఆలోచనలు 5,600 కంటే ఎక్కువ సమర్పణల నుండి ఎంపిక చేయబడ్డాయి, ఇవి గొప్ప వైవిధ్యమైన ఆలోచన, సృజనాత్మకత మరియు ఉద్దేశ్యాన్ని సూచిస్తాయి.

660o జిల్లాల్లోని 9,000 కంటే ఎక్కువ పాఠశాలల భాగస్వామ్యంతో, ఈ సంవత్సరం ఫైనల్ అద్భుతమైన వైవిధ్యాన్ని చూసింది. హర్యానా, గుజరాత్, కర్ణాటక, మహారాష్ట్ర, పాండిచ్చేరి, ఒడిశా మరియు పశ్చిమ బెంగాల్తో సహా విభిన్న ప్రాంతాల నుండి ఫైనలిస్టులు వచ్చారు.

ఈ సంవత్సరం ఎంపిక చేయబడిన టాప్ 10 ప్రాజెక్టులు యువ ఆవిష్కర్తల వాతావరణ చర్య నుండి సమగ్ర ఆరోగ్య సంరక్షణ మరియు గ్రామీణ ప్రాప్తి వరకు వాస్తవ ప్రపంచ సవాళ్లను పరిష్కరించే సాంకేతికతను ఎలా ఉ పయోగిస్తున్నారో ఆవిష్కరిస్తాయి. ప్రతి ఆలోచన సమాజ అవసరాలపై లోతైన అవగాహనను ప్రతిబింబిస్తుంది మరియు భారతదేశ అభివృద్ధి ప్రయాణంలో యువత నేతృత్వంలోని ఆవిష్కరణ పెరుగుతున్న వ్యూహాత్మక ఔచిత్యాన్ని హైలైట్ చేస్తుంది.

## ఐటీసీ ఆశీర్వాద్ మసాలా కు హీరో నాని ప్రచార క్యాంపెయిన్




ఆంధ్రప్రదేశ్, తెలంగాణల్లో ఐటీసీ ఆశీర్వాద్ మసాలాలకు బ్రాండ్ అంబాసిడర్ గా నేచురల్ స్టార్ నాని ఎంపికైన తరుణంలో, బ్రాండ్ ఇప్పుడు ఆధునిక టెక్నాలజీ, సినిమాటిక్ మాయాజాలం, వినియోగదారులు పాల్గొనడాన్ని ఇంతకు ముందు ఎన్నడూ లేని విధంగా ఒక చోట చేర్చే ఆకర్షణీయమైన డిజిటల్ అనుభవాన్ని అందిస్తోందని తెలిపారు. ఈ విలక్షణమైన ఏఐ మద్దతు గల అనుభవం, వాట్సాప్ బాట్ ద్వారా నెరవేర్చబడింది, తెలుగు సినిమా నేచురల్ స్టార్ నానితో పాటు తమను తాము ప్రదర్శించుకునే వ్యక్తిగత మూవీ పోస్టర్స్ ను సృష్టించడం ద్వారా ప్రాచుర్యంలోకి అడుగు పెట్టవలసిందిగా వినియోగదారులను ఆహ్వానిస్తోందన్నారు.

ఇప్పుడు లైవ్ లో ఉన్న ఇంటరాక్టివ్ క్యాంపెయిన్, రోజువారీ సూపర్ స్టార్, గృహిణి తమ సొంత బ్లాక్ బస్టర్ క్షణంలో నాని యొక్క తెర స్టార్ గా మార్చడం ద్వారా వారిని సంబరం చేయడానికి రూపొందించబడిందన్నారు. ఈ వినూత్నమైన డిజిటల్ విస్తరణ క్యాంపెయిన్ ,'దమ్ము మీదే, స్టార్ మీరే' పై ఇతివృత్తం రూపొందించబడిందన్నారు. బ్రాండ్ ఇప్పుడు తమ వినియోగదారుల పై దృష్టి కేంద్రీకరించింది, తమ సొంత వ్యక్తిగత మూవీ పోస్టర్ లో నానితో సహ నటుడిగా మారే అవకాశాన్ని వారికి ఇస్తోందన్నారు. ఉపయోగించడానికి సులభమైన ఏఐ మద్దతు గల వాట్సాప్ బాట్ ద్వారా, ప్రణయం, హాస్యం, థ్రిల్లర్, మరియు యాక్షన్ వంటి ప్రసిద్ధి చెందిన తెలుగు ద్వారా అనుగుణమైన మూవీ పోస్టర్లను వినియోగదారులు తయారు చేయవచ్చు అని, సినిమా స్టైల్ మాయాజాలాన్ని ప్రతి కుటుంబంలోకి తీసుకురావచ్చు అన్నారు.

# స్వల్ప లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

## సెన్సెక్స్ 123 పాయింట్లు, నిఫ్టీ 37 పాయింట్లు చొప్పున లాభం



ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు స్వల్ప లాభాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్లలో సానుకూల సంకేతాల నడుమ ఉదయం ఫ్లాట్గా ప్రారంభమైన సూచీలు ఐటీ షేర్లలో కొనుగోళ్ల మద్దతుతో రాణించాయి. చివరకు స్వల్ప లాభాల్లో ముగిశాయి. ప్రభుత్వ రంగ బ్యాంక్ షేర్లలో లాభాల స్వీకరణ కనిపించింది. సెన్సెక్స్ ఉదయం 82,473.02 పాయింట్ల (క్రితం ముగింపు 82,391.72) వద్ద స్వల్ప లాభాల్లో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 82,308.91- 82,783.51 మధ్య కదలాడింది. చివరకు 123 పాయింట్ల లాభంతో 82,515.14 వద్ద ముగిసింది. నిఫ్టీ 37 పాయింట్ల లాభంతో 25141 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 85.52 గా ఉంది

సెన్సెక్స్ 30 సూచీలో హెచ్సీఎల్ టెక్నాలజీస్, ఇన్ఫోసిస్, టెక్ మహీంద్రా, రిలయన్స్ ఇండస్ట్రీస్, బజాజ్ఫిన్సర్వ్, ఐసీఐసీఐ బ్యాంక్, టాటా మోటార్స్, ఎటర్నల్, అల్ట్రాటెక్ సిమెంట్, టైటాన్, టాటా స్టీల్, సన్ఫార్మా షేర్లు లాభపడ్డాయి. పవర్గ్రిడ్ కార్పొరేషన్, అదానీ పోర్ట్స్, ఇండస్ఇండ్ బ్యాంక్, నెస్లే ఇండియా, హెచ్డీఎఫ్సీ, హెచ్యూఎల్, బజాజ్ఫైనాన్స్ షేర్లు నష్టపోయాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 67.69 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. బంగారం ఔన్సు 3,354 డాలర్ల వద్ద కొనసాగుతోంది.

# గ్లోబల్ ఇనిషియేటివ్ న్ను ప్రారంభం



చెన్నై : హెచ్ సి ఎల్ జి యు వి ఐ మరియు ఎడ్టెక్ వేదిక అనేది ఐ ఐ టి-మద్రాస్ మరియు ఐ ఐ ఎం-అహ్మదాబాద్ ద్వారా స్థాపించబడిన సంస్థ.అది జి 20 ఎంపవర్ అనే టెక్ ఈక్విటీ చొరవ తో మరియు ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ మరియు ఇండస్ట్రీ ( ఎఫ్ ఐ సి సి) తో కలిసి డిజిటల్ అక్షరాస్యత అనే గ్యాప్ ని పూరించడానికి ఒక అంతర్జాతీయ చొరవ ని లాంచ్ చేసింది.ఈ భాగస్వామ్యం ద్వారా సంస్థలు ప్రపంచంలో ఉన్న ఒక మిలియన్ మహిళలు కు ఉచిత, అధిక నాణ్యత తో కూడిన టెక్నాలజీ కోర్సులను వివిధ భాషలలో అందించాలి అనే గమ్యం తో ఉ ంది.

విద్య లో చొరవ మాత్రమే కాకుండా భారత్ దేశం లో లింగ విపక్ష అనేది ఎక్కువ ఉంది. అందువల్లపురుషుల సాక్షరత శాతం 86.5% కాగా, మహిళల సాక్షరత శాతం 75.3% గా ఉంది. అది మాత్రమే కాకుండా ఎదుగుతున్న టెక్నాలజీ సమానం గా లేదు. అది డిజిటల్ ఎకానమీ లో మహిళల యొక్క చొరవ ని పరిమితం చేస్తుంది. ఈ చొరవ మహిళలకు భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న నైపుణ్యాలను సమకూర్చడానికి రూపొందించబడిన అందుబాటులో ఉన్న, స్వయం-వేగవంతమైన, పరిశ్రమ-సంబంధిత కోర్సులను అందించడం ద్వారా ఈ అసమానతలను నేరుగా పరిష్కరిస్తుంది.

లాంచ్ లో భాగంగా పైథాన్ మరియు చార్ జి పి టి వంటి కోర్సులను బెంగాలీ, తమిళ్, హిందీ, మారాఠీ, మలయాళం, కన్నడ, తెలుగు, స్వహిలీ, వీట్నమీస్, ఫ్రెంచ్, అరబిక్ మరియు ఇంగ్లీష్ భాషలలో అందుబాటు లో ఉండేలా చేసింది. సమానాధాన్ని నిర్దిష్ట భాషలలో మార్చడం వల్ల ఈ కార్యక్రమం భాష అనేది డిజిటల్ అభ్యాసానికి ఒక అడ్డంకు కాదు అని తెలియజేసింది.

"ఈ చొరవ ద్వారా మేము భవిష్యత్తు కి సిద్ధంగా చేసే టెక్నికల్ నైపుణ్యాలను ఒక మిలియన్ మహిళల కు అందించాలని మేము అనుకుంటున్నాం," అని హెచ్ సి ఎల్ జి యు వి ఐ యొక్క సి ఈ ఓ మరియు స్థాపకుడు అరుణ్ ప్రకాష్ ఎం అన్నారు. " టెక్నికల్ విద్య ని స్థానిక మరియు గ్లోబల్ భాషలలో అందించడం ద్వారా ఈ డిజిటల్ మార్పు లో ప్రతి ఒక్క మహిళా ఉండేలా మేము చూసుకుంటాము అని హెచ్ సి ఎల్ జి యు వి ఐ యొక్క ఎంటర్ప్రైజ్ వ్యాపార విభాగ అధిపతి అపూర్వ జోహరి జోడించారు.

## ఆల్పెక్స్ సోలార్ పవర్స్ ఫార్వర్డ్ గా ఉదయ సెహగల్ & ఎల్.కె. ధమిజా




న్యూఢిల్లీ : హై-ప్రెసిషన్ సోలార్ పివి మాడ్యూల్స్ మరియు సోలార్ సిస్టమ్స్ యొక్క ప్రముఖ తయారీదారు మరియు సోలార్ సెల్ తయారీలోకి కూడా అడుగుపెడుతున్న ఆల్పెక్స్ సోలార్ లిమిటెడ్ , దాని కొనసాగుతున్న పెద్ద ఎత్తున విస్తరణ వ్యూహానికి అనుగుణంగా కీలక నాయకత్వ మార్పులను ప్రకటించింది. మంగళవారం జరిగిన తన డైరెక్టర్ల బోర్డు సమావేశం తర్వాత, కంపెనీ తన కొత్త చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ గా శ్రీమతి ఉదయ సెహగల్ను నియమించింది మరియు జూన్ 4, 2025 నుండి ఆమెను కీలక నిర్వాహక సిబ్బందిగా నియమించింది. వ్యక్తిగత కారణాల వల్ల ఈ పదవికి రాజీనామా చేసిన శ్రీ అమిత్ ఘాయ్ నుండి శ్రీమతి సెహగల్ జూన్ 3, 2025న వ్యాపార కార్యకలాపాలు ముగిసే సమయానికి బాధ్యతలు స్వీకరించారు.

ఆల్పెక్స్ సోలార్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ అశ్విని సెహగల్ మాట్లాడుతూ, "సంస్థాగత మార్పుల భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న నాయకత్వ బెంచ్ను నిర్మించాలనే మా నిబద్ధతను ప్రతిబింబిస్తాయి. మేము కీలకమైన వృద్ధి దశలోకి ప్రవేశించినప్పుడు, వారి మిళిత అనుభవం మరియు అంతర్దృష్టి మా ఆర్థిక వ్యూహం మరియు పాలనను మరింత బలోపేతం చేస్తాయి, శ్రీమతి సెహగల్ మరియు ధమిజాలను మేము స్వాగతిస్తున్నాము." అన్నారు.

# మెక్ డొనాల్డ్స్ బ్రాండ్ అంబాసిడర్ గా రణ్వీర్ సింగ్



న్యూఢిల్లీ, : భారతదేశంలో అత్యంత ప్రజాదరణ పొందిన రెస్టారెంట్ బ్రాండ్లలో ఒకటైన మెక్డొనాల్డ్స్ ఇండియా (నార్త్ %ఈ%) ఈస్ట్), బాలీవుడ్ సూపర్స్టార్ రణ్వీర్ సింగ్ను తన కొత్త బ్రాండ్ అంబాసిడర్గా నియమించుకుంది. ఈ భాగస్వామ్యంలో భాగంగా, బ్రాండ్ 'ది రణ్వీర్ సింగ్ మీల్'ను కూడా ప్రారంభించింది, ఇది గ్లోబల్ ఫేమస్ ఆర్డర్స్ ప్లాట్ఫామ్ నుండి ప్రేరణ పొందిన నటుడి వ్యక్తిగత మెక్డొనాల్డ్స్ ఇష్టమైన వాటి నుండి సేకరించబడిన పరిమిత కాల ఆఫర్.

మెనూలో తనకు ఇష్టమైన మెక్డొనాల్డ్స్ ఆర్డర్, రణ్వీర్ సింగ్ మీల్ మరియు రణ్వీర్ స్పెషల్ వంటి ప్రపంచ ఐకానిక్ లీగ్లో చేరాడు, వీటికి మెక్డొనాల్డ్స్ భోజనాలకు వారి పేర్లు పెట్టారు. అతని శక్తివంతమైన శక్తి, సాంస్కృతిక ఔచిత్యం మరియు యువ ప్రేక్షకులతో లోతైన సంబంధం అతన్ని తరతరాలుగా వినోదం, రుచి మరియు అభిమానుల ప్రేమ గురించిన బ్రాండ్ సహజంగా సరిపోయేలా చేస్తాయి.

మెక్డొనాల్డ్స్ ఇండియా- నార్త్ %ఈ% ఈస్ట్ వైస్-చైర్పర్సన్ అరవింద్ అగర్వాల్ మాట్లాడుతూ, "రణ్వీర్ మెక్డొనాల్డ్స్ అంటే ఏమిటో సూచిస్తుంది - ఉత్సాహపూరితమైనది మరియు ఆనందంగా ఉంటుంది. ఈ సహకారం అభిమానుల సత్యంలో మరియు మెక్డొనాల్డ్స్లో ప్రజలు పంచుకునే లోతైన భావోద్వేగ బంధంలో పాతుకుపోయింది, ఇది నిజమైన మెక్డొనాల్డ్స్ అభిమాని యొక్క లెన్స్ ద్వారా చెప్పబడిన ఆనందం మరియు నోస్టాల్జియా యొక్క నిజమైన క్షణాలను ప్రతిబింబిస్తుంది. మెక్డొనాల్డ్స్ కుటుంబానికి అతన్ని స్వాగతించడానికి మరియు 'ది రణ్వీర్ సింగ్ మీల్'ను ప్రారంభించడానికి మేము సంతోషిస్తున్నాము అన్నారు.

ఈ భాగస్వామ్యం గురించి నటుడు రణ్వీర్ సింగ్ మాట్లాడుతూ, "మెక్డొనాల్డ్స్ ఇండియా (నార్త్ %ఈ% ఈస్ట్) కుటుంబంలో వారి బ్రాండ్ అంబాసిడర్గా చేరడం నాకు చాలా ఆనందంగా ఉంది! మెక్డొనాల్డ్స్ ఎల్లప్పుడూ నాకు ఇష్టమైనది, మనలో చాలా మందికి ఇష్టమైనది! ఇప్పుడు వారితో నా స్వంత భోజనం తినడం నాకు చాలా ఉత్సాహంగా ఉంది, దానిని నేను నా ప్రేక్షకులతో పంచుకోగలను. ఇది రుచితో నిండి ఉంది మరియు సరదాగా ఉంటుంది - నాకు అది ఎంత ఇష్టమో అంతే! మెక్డొనాల్డ్స్ భోజనం నా పేరు మీద ఉండటం ప్రత్యేకమైనదే నా అభిమానులు దీనిని ప్రయత్నించే వరకు నేను వేచి ఉండలేను." అని వ్యాఖ్యానించారు.

# సిగ్నిపై కార్పొరేట్ సామాజిక బాధ్యత 'హర్ గావ్ రోషన్'



లైటింగ్లో ప్రపంచ అగ్రగామిగా ఉన్న సిగ్నిఫై కార్పొరేట్ సామాజిక బాధ్యత , తన ప్రధాన కార్పొరేట్ సామాజిక బాధ్యత హర్ గావ్ రోషన్ ప్రయత్నంలో భాగంగా ఆంధ్రప్రదేశ్లోని పార్వతీపురం మన్యం జిల్లాలోని 230 గ్రామాలకు వెలుగులు తీసుకువచ్చింది. ఇందుకు దోహదపడే ఈ ప్రాజెక్ట్ 17,766 కుటుంబాలకు స్థిరమైన లైటింగ్ పరిష్కారాలను అందించింది. ఈ మొత్తం 78,200 కన్నా ఎక్కువ మంది జీవితాలకు సానుకూలమైన ప్రభావాన్ని తీసుకువచ్చింది. ఈ ప్రాజెక్ట్ ను అధికారికంగా శ్యామ్ ప్రసాద్, ఐఏఎస్ (జిల్లా కలెక్టర్, పార్వతీపురం మన్యం), సిగ్నిఫై, పథకాన్ని అమలు చేసే భాగస్వామి జన కల్యాణ సమాఖ్య కు చెందిన సీనియర్ అధికారులు కార్యక్రమానికి హాజరై ప్రారంభించారు. అట్టడుగు వర్గాలకు సంక్షేమానికి పని చేసే ప్రభుత్వేతర స్వచ్ఛంద సంస్థ ( జన కల్యాణ సమాఖ్య భాగస్వామ్యంతో నిర్వహించిన ప్రాజెక్ట్ అమలులో, బహిరంగ లైటింగ్ పరిష్కారాలు ఉత్తమంగా అందుతున్నాయని, సరిగ్గా నిర్వహించబడుతున్నాయని, నిర్వహణకు సంబంధించి స్థానిక సమాజ నిమగ్నతను నిర్ధారించడానికి గ్రామ నివాసులు మరియు కమ్యూనిటీ ఎంగేజ్మెంట్ ఉంది. స్థానిక సముదాయ సభ్యులకు లైటింగ్ వ్యవస్థల ప్రాథమిక నిర్వహణలో శిక్షణ ఇవ్వడం ద్వారా దీర్ఘకాలిక ప్రభావానికి స్థిరమైన నమూనాను సృష్టించింది.

గ్రేటర్ ఇండియాలోని మార్కెటింగ్, స్ట్రాటజీ, గవర్నమెంట్ అఫైర్స్ %ఈ%కార్పొరేట్ సామాజిక బాధ్యత విభాగం- సిగ్నిఫై హెడ్ నిఖిల్ గుప్తా మాట్లాడుతూ, "విశ్వసనీయమైన లైటింగ్కు అందుబాటు అనేది అభివృద్ధికి ఒక మూలస్తంభం - ఇది వ్యక్తులను శక్తివంతం చేస్తుంది, సంఘాలను బలోపేతం చేస్తుంది మరియు పురోగతికి కారణమవుతుంది. హర్ గావ్ రోషన్ తో, మా లక్ష్యం మౌలిక సదుపాయాలకు మించి ఉంటుందని మేము సురక్షితమైన వాతావరణాలను, మెరుగైన అభ్యాస ఫలితాలను, ఆర్థిక అవకాశాలను కల్పిస్తున్నాము. ప్రతి సంస్థాపన స్థిరత్వం, సామాజిక ప్రభావం పట్ల మా శాశ్వత నిబద్ధత, ప్రకాశవంతమైన జీవితాలను మరియు మెరుగైన ప్రపంచాన్ని సృష్టించడానికి కాంతి పరివర్తన శక్తిపై మా నమ్మకాన్ని ప్రతిబింబిస్తుంది అని వివరించారు.

## వివో టి4 అల్ట్రా 5 జి ని ఆవిష్కరించిన వివో




వినూత్నమైన గ్లోబల్ స్మార్ట్ ఫోన్ బ్రాండ్ అయిన వివో, సోనీ ఐమాక్స్ 921 వెనుక కెమెరా సెన్సార్ను కలిగి ఉన్న ఈ సెగ్మెంట్లోని మొట్టమొదటి స్మార్ట్ ఫోన్ అయిన వివో టి 4 అల్ట్రాను విడుదల చేస్తున్నట్లు ప్రకటించింది. ట్రిపుల్ కెమెరా సెటప్తో వివో టి 4 అల్ట్రా ఈ సెగ్మెంట్లో ఫోటోగ్రఫీని పునర్నిర్వచించింది. ఇందులో 50 ఎంపి సోనీ 3 ఎక్స్ పెరిస్కోప్ టెలిఫోటో కెమెరా ఈ సెగ్మెంట్లోని మొదటి 10 ఎక్స్ టెలిఫోటో మాక్రో మరియు 100 ఎక్స్ వరకు హైపర్జూమ్ సామర్థ్యాలు ఉన్నాయి. ఫీనిక్స్ గోల్డ్ మరియు మీటోర్ గ్రే అనే రెండు అద్భుతమైన రంగులలో అందుబాటులో ఉన్న టి 4 అల్ట్రా, మీడియాటెక్ డైమెన్సిటీ 9300o ప్రాసెసర్ను కలిగి ఉంది, ఇది సిరీస్ టి లైనప్లో అంతా శక్తివంతమైన స్మార్ట్ఫోన్గా నిలిచింది. అదనంగా, ఈ ఫోన్ రోజువారీ పనులను క్రమబద్ధీకరించి, సహజంగా మరియు సరళీకృతం చేయడానికి ఒక మాస్టర్ కంపానియన్, ఏఐ నోట్ అసిస్ట్, సర్కిల్ టు సెర్చ్, ఏఐ ట్రాన్స్క్రిప్ట్ అసిస్ట్ మరియు ఏఐ కాల్ ట్రాన్స్లేషన్ వంటి అనేక ఏఐ లక్షణాలను కలిగి ఉంది.

వివో టి 4 అల్ట్రా 5జి ధర 8 జిబి o256 జిబి వేరియంట్ ధర రూ 37,999 (పన్నులతో సహా), 12 జిబి o256 జిబి వేరియంట్ ధర రూ 39,999 (పన్నులతో సహా), మరియు 12 జిబి o512జిబి వేరియంట్ ధర రూ 41,999 (పన్నులతో సహా). ఈ స్మార్ట్ ఫోన్ జూన్ 18, 2025 నుండి ఫ్లిప్కార్ట్, వివో ఇండియా ఈ-స్టోర్ మరియు అన్ని భాగస్వామి రిటైల్ స్టోర్లలో అమ్మకం ప్రారంభమవుతుంది.

## అనంతపురం లో రిలయన్స్ ట్రెండ్స్ ఆరంభం




భారత దేశంలో అతి పెద్ద మరియు వేగముగా వృద్ధి చెందుతున్న అప్పారెల్, ఫుట్వేర్ మరియు యాక్సెసరీస్ ప్రత్యేక చైన్ రిలయన్స్ ట్రెండ్స్ రుద్రంపేట, అనంతపురం, అనంతపురం జిల్లాలోని ప్రాంతంలో తమ రెండవ నూతన స్టోర్ ని ప్రారంభించింది. 12200అడుగుల విస్తీర్ణం గల ఈ నూతన ట్రెండ్స్ స్టోర్ అత్యాధునిక రూపంతో మంచి నాణ్యత మరియు ఆకర్షణీయమైన దుస్తుల శ్రేణిని కలిగి ఉంది. అలాగే ఈ స్టోర్ అనంతపురం ప్రాంతపు వినియోగదారుల అభిరుచికి తగిన విధంగా, అందుబాటైన ధరలో మరియు తాము చెల్లించిన ధరకు అత్యధిక విలువని కలిగి ఉ ంది. ఈ పట్టణానికి చెందిన కస్టమర్ల సంతృప్తికరమైన ధరలకు ఆధునిక ఉమెన్స్ వేర్, మెన్స్ వేర్, కిడ్స్ వేర్ మరియు ఫ్యాషన్ యాక్సెసరీస్ కోసం విలక్షణమైన ప్రత్యేక మరియు గొప్ప షాపింగ్ అనుభవం కోసం ఎదురుచూడటమే ప్రత్యేకమైన ప్రారంభోత్సవ ఆఫర్ కింద ఎంపిక చేసిన ఫ్యాషన్ కలెక్షన్ పై "2 కొనుగోలు చేయండి %-% 1 ఉచితం పొందండి" ఆఫర్ను ఆస్వాదించండి. ఇది మీ షాపింగ్ అనుభవాన్ని మరింత ఆనందకరంగా మార్చుతుంది! కాబట్టి గొప్ప ఫ్యాషన్ షాపింగ్ అనుభవాన్ని ఆనందించడానికి ఇప్పుడే అనంతపురం ప్రాంతంలోని రుద్రంపేట ట్రెండ్స్ స్టోర్ కి వెళ్ళండి.

## సికింద్రాబాద్లో క్యాంపస్ కొత్త స్టోర్ ప్రారంభం



సికింద్రాబాద్ : ప్రముఖ స్పోర్ట్స్ మరియు అథ్లెజర్ పాదరక్షల బ్రాండ్లలో ఒకటైన క్యాంపస్, సికింద్రాబాద్లో కొత్త స్టోర్ను ప్రారంభించడంతో తెలంగాణలో తన రిటైల్ కార్యకలాపాలను విస్తరింప జేస్తోంది. ఈ వ్యూహాత్మక విస్తరణ కస్టమర్లకు అసాధారణమైన ఓమ్ని-ఛానల్ అనుభవాన్ని అందించడంలో బ్రాండ్ యొక్క నిబద్ధతకు అనుగుణంగా ఉంటుంది.

ఈ సందర్భంగా క్యాంపస్ యాక్టివ్వేర్ లిమిటెడ్ సీఈఓ మరియు హోల్ టైమ్ డైరెక్టర్ నిఖిల్ అగర్వాల్ మాట్లాడుతూ, "మా సికింద్రాబాద్ స్టోర్ ప్రారంభం కీలక మార్కెట్లలో మా వ్యూహాత్మక విస్తరణలో మరో మైలురాయిని సూచిస్తుంది. ఈ విస్తరణ వినియోగదారులకు అవకాశాలను మె రుగుపరచడానికి మరియు సజావుగా షాపింగ్ అనుభవాన్ని అందించడానికి మా అంకితభావాన్ని ప్రదర్శిస్తుంది. మేము మార్కెట్ లో అధిక డిమాండ్ను చూస్తున్నందున, భారతదేశంలో ఎక్కువ మంది ఇష్టపడే స్పోర్ట్స్ , అథ్లెజర్ పాదరక్షల బ్రాండ్గా మా స్థానాన్ని పటిష్టం చేసుకోవడానికి మా వృద్ధి ప్రణాళికలను వేగవంతం చేస్తున్నాము. ఈ కొత్త స్టోర్ మా విలువైన కస్టమర్లతో మమ్మల్ని అనుసంధానించే బలమైన ఓమ్ని-ఛానల్ ఉనికిని నిర్మించాలనే మా నిబద్ధతను ఉ దాహరణగా చూపిస్తుంది.." అని అన్నారు.

## ఇక పేటీఎం ఐడిగా మీ పేరు పెట్టేసుకోవచ్చు




క్యూఆర్ కోడ్లు మరియు సౌండ్బాక్స్ల యొక్క మార్గదర్శకుడు పే టిఎం వన్ 97 కమ్యూనికేషన్స్ లిమిటెడ్), వ్యక్తిగతీకరించిన యుపిఐ ఐడి లను ప్రవేశపెట్టింది, గోప్యతను మెరుగుపరుస్తుంది మరియు మొబైల్ చెల్లింపులు చేయడానికి మరింత సరళమైన మార్గాన్ని అందిస్తుంది. ఈ పురోగతి రోజువారీ డిజిటల్ చెల్లింపులను సరళీకృతం చేయడానికి మరియు భద్రపరచడానికి కంపెనీ నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. యుపిఐ ఐడి లను ప్రవేశపెట్టాము. వారి మొబైల్ నంబర్లను ప్రైవేట్గా ఉంచాలనుకునే మా కస్టమర్ల నుండి మేము అభిప్రాయాన్ని విన్నాము మరియు ఈ అవసరాన్ని తీర్చడానికి ఈ పరిష్కారాన్ని రూపొందించాము. చెల్లింపులను అందరికీ సురక్షితంగా మరియు మరింత సౌకర్యవంతంగా చేసే ఆలోచనాత్మక ఆవిష్కరణలను అభివృద్ధి చేయడానికి మేము కట్టుబడి ఉన్నాము." అని వివరించారు.

## హెచ్ సి ఎల్ టెక్ ది స్టాండర్డ్తో భాగస్వామ్యం




ప్రముఖ ప్రపంచ సాంకేతిక సంస్థ అయిన హెచ్ సి ఎల్ టెక్ యజమానులు మరియు వ్యక్తుల కోసం ఆర్థిక రక్షణ ఉత్పత్తులు మరియు సేవల యొక్క ప్రముఖ ప్రొవైడర్ అయిన స్టాండర్డ్ ఇన్సూరెన్స్ కంపెనీ (ది స్టాండర్డ్)తో తన భాగస్వామ్యాన్ని విస్తరించినట్లు ప్రకటించింది.ది స్టాండర్డ్తో ఈ విస్తరించిన భాగస్వామ్యం సామర్థ్యాన్ని పెంచడానికి, వేగవంతమైన వృద్ధికి మద్దతు ఇవ్వడానికి మరియు కస్టమర్ అనుభవాన్ని మెరుగుపరచడానికి ఏఐ-ఆధారిత మౌలిక సదుపాయాలు మరియు అప్లికేషన్ సేవలను అందిస్తుంది. ఈ సహకారం ది స్టాండర్డ్ ఏఐ ఉత్పత్తులు మరియు సేవల ఆధారిత ఆపరేటింగ్ మోడల్కు మారడాన్ని కూడా వేగవంతం చేస్తుంది, ఇది కంపెనీ దీర్ఘకాలిక డిజిటల్ పరివర్తన లక్ష్యాల వైపు ఎక్కువ చురుకుదనం, కస్టమర్ విలువ మరియు పురోగతిని అనుమతిస్తుంది.హెచ్ సి ఎల్ టెక్ ఏఐ ఫోర్స్, జెన్ ఏఐ -నేతృత్వంలోని సేవా పరివర్తన వేదిక ఏఐ ఫోర్స్, డిజిటల్ ఇంజనీరింగ్ మరియు క్లౌడ్ సేవలు కార్యాచరణ ప్రయోజనాలను అందించడంలో అసాధారణమైన కస్టమర్ సేవపై ది స్టాండర్డ్ దృష్టికి మద్దతు ఇస్తాయి. ఈ పరివర్తన కొత్తగా ఏర్పడిన జాయింట్ ఇన్నోవేషన్ కౌన్సిల్ మరియు డిజిటల్ ఎక్స్పీరియన్స్ ఆఫీస్ ద్వారా మరింత ముందుకు సాగుతుంది, ఆవిష్కరణకు ది స్టాండర్డ్ యొక్క నిబద్ధతను బలోపేతం చేస్తుంది మరియు స్కేలబుల్, వినియోగదారు-కేంద్రీకృత అనుభవాలను అందిస్తుంది."డిజిటల్ పరివర్తన మరియు సమూహాత్మక ద్వారా స్టాండర్డ్ వృద్ధి ప్రయాణం ఇటీవలి సంవత్సరాలలో వేగవంతమైంది మరియు డిజిటల్-ఫస్ట్ మరియు కస్టమర్-కేంద్రీకృత విధానంతో సమర్థవంతంగా మరియు సజావుగా స్కేల్ ఐటి ఇన్ఫ్రాస్ట్రక్చర్ మరియు సెక్యూరిటీ మేనేజ్మెంట్ అధ్యక్షుడు హెడ్ లక్ష్మణ్ ప్రకాష్ అన్నారు. "ఈ కొనసాగుతున్న భాగస్వామ్యం మా కస్టమర్లకు అందించే సానుకూల ప్రభావం కోసం మేము ఎదురు చూస్తున్నాము." అన్నారు.



# రేర్ ఎర్త్ మెటీరియల్స్‌పై అమెరికా-చైనా మధ్య డీల్

**ప్రకటించిన డొనాల్డ్ ట్రంప్**

బీజింగ్ :వాణిజ్య ఒప్పందంలో భాగంగా అమెరికా, చైనాల మధ్య ముందస్తుగా రేర్ ఎర్త్ మెటీరియల్, చైనా విద్యార్థులకు వీసాలపై డీల్ పూర్తయినట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బుధవారం ప్రకటించారు. ట్రూత్ సోషల్ పోస్టులో.. బీజింగ్ అమెరికాకు అయస్కాంతాలు, కావాల్సిన రేర్ ఎర్త్ మెటీరియల్స్ సరఫరా చేస్తుందని, బదులుగా అమెరికా చైనీస్ స్టూడెంట్స్‌కి యూఎస్ కాలేజీలు, యూనివర్సిటీల్లో చదువుకోవడానికి అనుమతిస్తుందని చెప్పారు. యూఎస్ 55 శాతం సుంకాలను, చైనా 10 శాతం సుంకాలను పొందుతుందని, ఈ సంబంధం అద్భుతంగా ఉందని ఆయన తన సోషల్ మీడియాలో రాసుకొచ్చారు.

మే నెలలో కీలకమైన రేర్ ఎర్త్ మెటీరియల్ కారణంగా ఇరు దేశాల మధ్య సుంకాల సంధి పట్టాలు తప్పింది. దీని తర్వాత ఇరు దేశాల మళ్లీ చర్చలు ప్రారంభించాయి. దీని తర్వాత చైనా అరుదైన ఖనిజాలపై చైనా ఎగుమతి పరిమితుల్ని తొలగించడానికి అంగీకరించింది.

# ఉగ్రవాదంపై ప్రపంచానికి ఐక్య సందేశం

**ప్రతిపక్షాలను ప్రశంసించిన మోడీ**

న్యూఢిల్లీ: ఉగ్రవాదానికి వ్యతిరేకంగా భారతదేశం ఐక్యంగా ఉందన్న సందేశాన్ని ప్రపంచానికి తెలియజేయడంలో దౌత్య బృందాలు విజయం సాధించాయని ప్రధాని మోడీ అన్నారు. పాకిస్థాన్ ఉగ్రవాద వైఖరిని ప్రపంచ దేశాలకు తెలియజేసేందుకు అధికార-ప్రతిపక్షాలతో కూడిన ఏడు బృందాలను ఆయా దేశాలకు కేంద్రం పంపించింది. ఆపరేషన్ సిందూర్ గురించి ప్రపంచ అధినేతలకు వివరించారు. అయితే మంగళవారం ప్రధాని మోడీ తన నివాసంలో దౌత్య బృందాలకు ప్రత్యేక విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా దౌత్య బృందాలతో ప్రత్యేకంగా చర్చించారు. దౌత్య బృందాలను ప్రత్యేకంగా మోడీ ప్రశంసించారు.

దౌత్య బృందంలో ఇంత మంది ప్రతిపక్ష సభ్యులు ఉండడం గొప్ప విషయం అని.. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా భారతదేశం ఐక్యంగా ఉందని ప్రపంచానికి ఒక పెద్ద సందేశం పంపించినట్లు మోడీ పేర్కొన్నారు. భవిష్యత్లో ఇలాంటి పర్యటనలు మరిన్ని ఉండాలని అభిప్రాయపడ్డారు. దౌత్య బృందాలు.. 33 విదేశీ రాజధానులు, యూరోపియన్ యూనియన్ను సందర్శించారు. ఈ బృందంలో తాజా ఎంపీలతో పాటు మాజీ ఎంపీలు, మాజీ దౌత్యవేత్తలు కూడా ఉన్నారు.

"వివిధ దేశాల్లో భారత్ తరపున ప్రాతినిధ్యం వహించిన ప్రతినిధుల బృందాలను కలిశాను. శాంతి పట్ల భారతదేశం యొక్క నిబద్ధత, ఉగ్రవాద ముప్పును నిర్మూలించాల్సిన అవసరాన్ని వివరించారు. భారతదేశం యొక్క స్వరాన్ని ప్రపంచ దేశాలకు తీసుకెళ్లిన తీరు పట్ల మనమందరం గర్విస్తున్నాము." అని మోడీ ఎక్స్ ట్విట్టర్లో పేర్కొన్నారు. ఇదిలా ఉంటే విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ ఇప్పటికే ప్రతినిధులను కలిశారు. దౌత్య బృందాలను ప్రశంసించారు.

ప్రధాని మోడీ దౌత్య బృందాలతో ఆహ్లాదకరంగా గడిపారని కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ అన్నారు. అందరితో గంట పాటు గడిపారని.. పచ్చిక బయళ్ల చుట్టూ నడిచి అందరితో మాట్లాడినట్లు చెప్పుకొచ్చారు. కృతజ్ఞతలు చెప్పేందుకు ప్రధాని దీన్ని అవకాశంగా భావించారన్నారు. కేవలం అనధికారికంగానే సమావేశం అయినట్లు చెప్పారు. అధికారిక సమావేశం మాత్రం కాదని తేల్చిచెప్పారు.

నాలుగు ప్రతినిధి బృందాలకు పాలక కూటమి ఎంపీలు నాయకత్వం వహించారు. వీరిలో ఇద్దరు బీజేపీ, ఒకరు జేడీయూ, ఒకరు శివసేన నుంచి ఉన్నారు. ముగ్గురు ప్రతిపక్ష ఎంపీలు, ఒక్కొక్కరు కాంగ్రెస్, డీఎంకే, ఎన్సీపీ(ఎస్పీ) నుంచి ఉన్నారు.

బీజేపీకి చెందిన రవిశంకర్ ప్రసాద్, బైజ్యంత్ పాండా, కాంగ్రెస్కు చెందిన శశి థరూర్, జేడీయూకి చెందిన సంజయ్ ఝా, శివసేనకు చెందిన శ్రీకాంత్ షిండే, డీఎంకేకు చెందిన కనిమొళి, ఎన్సీపీ (ఎస్పీ)కి చెందిన సుప్రియా సులే ప్రతినిధుల బృందాలకు నాయకత్వం వహించారు. ఎంఐఎం ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ కూడా సభ్యుడిగా ఉన్నారు. ఈ ప్రతినిధి



బృందాల్లో ప్రముఖ మాజీ పార్లమెంటు సభ్యుడు, మాజీ కేంద్ర మంత్రులు గులాం నబీ ఆజాద్, సల్మాన్ ఖుర్షీద్ ఉన్నారు.

ఏప్రిల్ 22న పహల్గామ్లో ఉగ్రవాదులు 26 మందిని చంపేశారు. అనంతరం మే 7న భారత్.. పాకిస్థాన్పై ఆపరేషన్ సిందూర్ చేపట్టింది. 100 మంది ఉగ్రవాదులు హతమయ్యారు. అంతేకాకుండా పాకిస్థాన్ వైమానిక స్థావరాలు దెబ్బతిన్నాయి. దీంతో పాకిస్థాన్ కాళ్లబేరానికి వచ్చి కాల్పుల విరమణ కోరడంతో భారత్ అంగీకరించింది.

**పహల్గాం ఉగ్రదాడి తర్వాత**

## భద్రతా చర్యలపై చర్చించరా?

- పార్లమెంటులో చర్చించాలని కాంగ్రెస్ డిమాండ్
- చైనా, పాక్‌ల విషయంలో అఖిలపక్షం అభిప్రాయాన్నీ తీసుకోండి
- ప్రధాని మోదీని డిమాండ్ చేసిన కాంగ్రెస్ పార్టీ



న్యూఢిల్లీ: పాక్ ఉగ్రవాదంపై గురించి వివరించేందుకు ప్రపంచ దేశాల్లో పర్యటించి వచ్చిన అఖిలపక్ష బృందాలతో ప్రధాని మోదీ మంగళవారం భేటీ అయిన వేళ కాంగ్రెస్ పార్టీ స్పందించింది. పహల్గాం ఉగ్రదాడి తర్వాత దేశంలో చేపట్టిన భద్రతా చర్యలు, విదేశాంగ విధానపరమైన సవాళ్లపై కనీసం ఈసారి పార్లమెంటు వర్షాకాల సమావేశాల్లోనైనా పూర్తిస్థాయిలో చర్చిస్తారా అని ప్రధానిని హస్తం పార్టీ నిలదీసింది. చైనా, పాక్ల విషయంలో భారత్ భవిష్యత్ వ్యూహంపై అఖిలపక్ష నేతల అభిప్రాయాన్ని సేకరించేందుకు ఒకటి, రెండు సమావేశాలనైనా నిర్వహించే ఆలోచన ఉందా అని ప్రధానిని ప్రశ్నించింది. ఈమేరకు కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి (కమ్యూనికేషన్స్ ఇంఛార్జి) జైరాం రమేశ్ 'ఎక్స్' వేదికగా బుధవారం ఒక పోస్ట్ చేశారు. సింగపూర్లో భారత చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ (సీడీఎస్) జనరల్ అనిల్ చౌహాన్ చేసిన వ్యాఖ్యల వల్ల చోటుచేసుకునే పరిణామాలపైనా చర్చ జరగాల్సిన అవసరం ఉందన్నారు.

పహల్గాం ఉగ్రదాడికి పాల్పడిన ఉగ్రవాదులను పట్టి తెచ్చి, కోర్టు ఎదుట నిలబెట్టే దిశగా ప్రయత్నాలను ముమ్మరం చేసేందుకు ప్రధాని మోదీ సిద్ధంగా ఉన్నారా అని జైరాం రమేశ్ ప్రశ్నించారు. 2023 డిసెంబరులో పూంచ్లో, 2024లో గగన్ గిర్, గుల్మార్గ్‌లో జరిగిన మూడు ఉగ్రదాడుల్లోనూ ఆ ఉగ్రవాదుల పాత్ర ఉందన్నారు.

"కార్గిల్ యుద్ధం జరిగిన తర్వాత నాటి ప్రభుత్వం కార్గిల్ రివ్యూ కమిటీని ఏర్పాటు చేసింది. దానికి ప్రస్తుత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ తండ్రి కె.సుబ్రమణ్యం సారథ్యం వహించారు. ఆ తరహాలో 'ఆపరేషన్ సిందూర్'పైనా అధ్యయన కమిటీని ఏర్పాటు చేసే ఆలోచన కేంద్ర సర్కారుకు ఉందా? అధ్యయన కమిటీ ఇచ్చే సలహాలతో భవిష్యత్ యుద్ధ వ్యూహాలను రూపొందించుకోవచ్చు. సైనిక వేదికలను బలోపేతం చేసుకోవచ్చు. అధునాతన సైనిక సాంకేతికతను మరింత మెరుగుపర్చుకోవచ్చు. సంక్షోభ సమయాల్లో వ్యూహాత్మక కమ్యూనికేషన్ ఎలా ఉండాలనే దానిపై ప్రణాళికను రెడీ చేసుకోవచ్చు. 'కార్గిల్ రివ్యూ కమిటీ నివేదికలో పలు మార్పులు చేసి 2000 సంవత్సరం ఫిబ్రవరిలో పార్లమెంటులో ప్రవేశపెట్టారు. 'ఆపరేషన్ సిందూర్' అధ్యయన కమిటీ నివేదిక విషయంలోనూ అలాగే చేయొచ్చు" అని కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ వ్యాఖ్యానించారు.

**ప్రభుత్వ వ్యతిరేకులను అణచివేయడానికే యూఏపీఏ** : పవన్ ఖేఢా

కేంద్ర ప్రభుత్వ వ్యతిరేకులను అణచివేయడానికి ఉపా వంటి చట్టాలను ప్రమాదకర రీతిలో దుర్వినియోగం చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ ఆరోపించింది. యూఏపీఏ లాంటి చట్టాలతో ప్రజల భావ వ్యక్తీకరణ స్వేచ్ఛకు భంగం కలిగించి రాజ్యాంగంపై దాడి చేసేందుకు బీజేపీ కుట్ర పన్నిందని కాంగ్రెస్ మీడియా, పబ్లిసిటీ విభాగం అధిపతి పవన్ ఖేఢా వ్యాఖ్యానించారు. ఆనంద్ తేల్ తుంబ్డే, నోదీప్ కౌర్, ఉమర్ ఖాలిద్, షర్జీల్ ఇమామ్, ప్రబీర్ పుర్కాయస్థ, అమిత్ చక్రవర్తి లాంటి వారిని ఇదేవిధంగా బీజేపీ ఇబ్బంది పెట్టిందని ఆయన పేర్కొన్నారు. 2014 నుంచి 2022 మధ్యకాలంలో దేశంలో 8,719 యూఏపీఏ కేసులు నమోదు కాగా, వీటిలోని కేవలం 2.55 శాతం మందే దోషులుగా తేలారని పవన్ ఖేఢా తెలిపారు. కేంద్ర ప్రభుత్వ విమర్శకులు, విద్యార్థులు, జర్నలిస్టులు, సామాజిక కార్యకర్తలపైనే యూఏపీఏ కేసులు ఎక్కువగా నమోదయ్యాయని ఆయన చెప్పారు. ఈమేరకు వివరాలతో పవన్ ఖేఢా ఎక్స్ వేదికగా ఒక పోస్ట్ చేశారు. తిహాడ్ జైలు నుంచి ఉమర్ ఖాలిద్ రాసిన ఒక లేఖను తన పోస్టో షేర్ చేశారు.

# ప్రధానితో భేటీ కావాలంటే ఆర్టీపీసీఆర్ టెస్టు తప్పనిసరి

- దేశంలో 7వేలు దాటిన కరోనా కేసులు
- ఈ క్రమంలోనే ప్రధాని నరేంద్రమోదీని కలిసే వారికి పరీక్షలు
- మంత్రులు, ఇతర ప్రముఖులకు తప్పనిసరి
- ఆర్టీపీసీఆర్ టెస్టులు చేయించుకునేలా ఏర్పాట్లు
- ప్రత్యేక ప్రకటన విడుదల చేసిన ప్రభుత్వ వ ర్గాలు



ఢిల్లీ: దేశంలో కొవిడ్ వ్యాప్తి రోజురోజుకీ పెరుగుతోంది. తాజాగా ఈ వైరస్ బారిన పడినవారి సంఖ్య 7వేలు దాటింది. దేశంలో కేసులు పెరుగుతుండడంతో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని ఆరోగ్యశాఖ సూచించింది. ఈ నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీ ని కలిసే మంత్రులు, ప్రభుత్వ అధికారులు, ఇతర ప్రముఖులు తప్పనిసరిగా ఆర్టీపీసీఆర్ పరీక్ష చేయించుకోవాలని పీఎంఒ సూచించినట్లు అధికారిక వర్గాలు పేర్కొన్నాయి. ఇందుకు తగిన ఏర్పాట్లు చేస్తున్నట్లు సమాచారం.

కేంద్ర ఆరోగ్య మంత్రిత్వశాఖ బుధవారం విడుదల చేసిన అధికారిక తాజా డేటా ప్రకారం.. గత 24 గంటల్లో దేశంలో 306 కొత్త కేసులు నమోదవడంతో ప్రస్తుతం యాక్టివ్ కేసుల సంఖ్య 7,121లకు చేరింది. దేశంలో కొవిడ్ మృతుల సంఖ్య 74కు పెరిగింది. కేరళలో అత్యధికంగా 2,223 యాక్టివ్ కేసులు ఉండగా.. గుజరాత్, ఢిల్లీ, పశ్చిమబెంగాల్ తర్వాతి స్థానాల్లో ఉన్నట్లు అధికారులు పేర్కొన్నారు. కరోనా కొత్త వేరియంట్లపై భయాందోళనలు అవసరం లేదని.. ఇన్ఫెక్షన్ బారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచించారు.

**రాష్ట్రాల వారీగా కొవిడ్‌కేసులు ఇలా..**

డేటాబోర్డులో వెల్లడించిన సమాచారం ప్రకారం.. దేశంలో మొత్తం 7,121 కేసులు ఉండగా.. కేరళలో అత్యధికంగా 2,223 కేసులు నమోదయ్యాయి. గుజరాత్ 1,223, ఢిల్లీ 757, పశ్చిమబెంగాల్ 747, మహారాష్ట్ర 615, కర్ణాటక 459, ఉత్తరప్రదేశ్ 229, తమిళనాడు 204, రాజస్థాన్ 138, హరియాణా 125, ఆంధ్రప్రదేశ్ 72, మధ్యప్రదేశ్ 65, మహారాష్ట్ర 615, ఛత్తీస్గఢ్, 48, బిహార్ 47, ఒడిశా 41, సిక్కిం, పంజాబ్ ఒక్కో రాష్ట్రంలో 33 చొప్పున కేసులు, తెలంగాణ 11, పుదుచ్చేరి, ఝూర?ండ్లలో చెరో 10 కేసులు, జమ్మూకశ్మీర్ 9, అస్సాం, గోవాల్లో 6, చండీగఢ్, ఉత్తరాఖండ్ 3, హిమాచల్ ప్రదేశ్ 2, మణిపుర్, త్రిపుర చెరో కేసు నమోదయ్యాయి.

# హాస్టల్ విద్యార్థుల సమస్యలు పట్టవా

**ఆవేదన తో ప్రధాని మోదీకి రాహుల్ లేఖ**

న్యూఢిల్లీ : దేశంలోని ఎస్సీ, ఎస్టీ, ఈబీసీ, ఓబీసీ, మైనారిటీ విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన రెసిడెన్షియల్ హాస్టళ్లలో దయనీయ పరిస్థితులు నెలకొన్నాయని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆవేదన వ్యక్తం చేశారు. అణగారిన వర్గాల వారికి ఇచ్చే పోస్ట్ మెట్రిక్ స్కాలర్ షిప్లలో జాప్యం జరుగుతోందని విమర్శించారు. బలహీన వర్గాలకు చెందిన 90 శాతం మంది విద్యార్థులకు విద్యా అవకాశాలకు ఆటంకం కలిగించే ఈ రెండు కీలక సమస్యలను పరిష్కరించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు ప్రధాని మోదీకి లేఖ రాహుల్ లేఖ రాశారు.

**'దయనీయంగా హాస్టళ్లలో పరిస్థితులు'**

"ఎస్సీ, ఎస్టీ, ఈబీసీ, ఓబీసీ, మైనారిటీ వర్గాల విద్యార్థుల నివాస వసతి గృహాలలో పరిస్థితులు దయనీయంగా ఉన్నాయి. ఇటీవల బిహార్ దర్భంగాలోని అంబేడ్కర్ హాస్టల్ను సందర్శించినప్పుడు ఆరేడుగురు విద్యార్థులు ఒకే రూమ్ను షేర్ చేసుకుంటున్నారు. అపరిశుభ్రమైన టాయిలెట్లు, అసురక్షిత తాగునీరు, మెస్ సౌకర్యాలు లేకపోవడం, లైబ్రరీలు, ఇంటర్నెట్ అందుబాటులో లేకపోవడం గురించి విద్యార్థులు నాకు ఫిర్యాదు చేశారు. అణగారిన వర్గాల విద్యార్థులకు పోస్ట్ మెట్రిక్ స్కాలర్ షిప్లు ఆలస్యం అవుతున్నాయి. దీంతో వారు ఇబ్బందులు పడుతున్నారు" అంటూ రాహుల్ ఆవేదన వ్యక్తం చేశారు.

"బిహార్లో స్కాలర్ షిప్ పోర్టల్ మూడేళ్లుగా పనిచేయట్లేదు. 2021-22లో ఏ విద్యార్థికి స్కాలర్ షిప్ రాలేదు. ఆ తర్వాత కూడా స్కాలర్ షిప్లు పొందుతున్న దళిత విద్యార్థుల సంఖ్య దాదాపు సగానికి తగ్గింది. 2023 ఆర్థిక సంవత్సరంలో 1.36 లక్షల మంది స్కాలర్ షిప్పు పొందగా, అది 2024 నాటికి 69 వేలకు చేరుకుంది. స్కాలర్ షిప్ చాలా తక్కువగా వస్తున్నాయని విద్యార్థులు ఫిర్యాదు చేస్తున్నారు. అట్టడుగు వర్గాల యువత అభివృద్ధి చెందకపోతే దేశం పురోగతి సాధించదని మీరు అంగీకరిస్తున్నారని అనుకుంటున్నాను. మీ సానుకూల స్పందన కోసం ఎదురు చూస్తున్నాను" అని మోదీకి రాసిన లేఖలో రాహుల్ పేర్కొన్నారు.

**'దేశవ్యాప్తంగా ఉన్న హాస్టల్స్లో ఇదే పరిస్థితి'**

తాను బిహార్లోని వసతి గృహాల పరిస్థితిని ఉదాహరించినప్పటికీ, దేశవ్యాప్తంగా హాస్టల్స్లో ఇదే పరిస్థితులు ఉన్నాయని రాహుల్ వ్యాఖ్యానించారు. ఈ వైఫల్యాలను పరిష్కరించడానికి ప్రభుత్వం వెంటనే రెండు చర్యలు తీసుకోవాలని కోరుతున్నానన్నారు. ఎస్సీ, ఎస్టీ, ఈబీసీ, ఓబీసీ, మైనారిటీ వర్గాల వసతి గృహాల్లో మంచి మౌలిక సదుపాయాలు, పారిశుధ్యం, ఆహారం, విద్యా సౌకర్యాలను నిర్ధరించడానికి ప్రతి హాస్టల్ ను ఆడిట్ చేయాలని పిలుపునిచ్చారు. వసతి గృహాల్లో సమస్యలను పరిష్కరించడానికి తగిన నిధులు కేటాయించాలని కేంద్రాన్ని కోరారు. పోస్ట్ మెట్రిక్ స్కాలర్ షిప్ లను సకాలంలో పంపిణీ చేయాలని విజ్ఞప్తి చేశారు. స్కాలర్ షిప్ మొత్తాన్ని పెంచాలన్నారు.

**'వారిని రాహుల్ నిరంతరం కలుస్తున్నారు'**

ఇందిరా భవన్ ప్రధాన కార్యాలయంలో కాంగ్రెస్ ఎస్సీ విభాగం చీఫ్ రాజేంద్ర పాల్ గౌతమ్, ఆదివాసీ కాంగ్రెస్ చీఫ్ విక్రాంత్ భూరియా, ఏఐసీసీ ఎన్ఎస్ యూఐ ఇన్ ఛార్జ్ కన్హయ్య కుమార్ సంయుక్త విలేకరుల సమావేశంలో కూడా ఈ అంశాలను లేవనెత్తారు. అట్టడుగు వర్గాల విద్యార్థులు, విద్యార్థులు, ఉపాధ్యాయులను రాహుల్ నిరంతరం కలుస్తున్నారని కన్హయ్య కుమార్ తెలిపారు.

"మేము బలహీన వర్గాల విద్యార్థులను కలిసినప్పుడల్లా వారు చెప్పే మొదటి విషయం ఏమిటంటే తమకు స్కాలర్ షిప్ సకాలంలో అందడం లేదని. దేశంలో స్కాలర్ షిప్ డ్రాప్ అవుట్ చాలా ఎక్కువగా ఉంది. ఎందుకంటే ప్రభుత్వం మొత్తం స్కాలర్ షిప్ ప్రక్రియను శిక్షగా మార్చింది. విద్యార్థుల స్కాలర్ షిప్, ఇతర సమస్యలు, హాస్టల్ పరిస్థితులపై రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి మోదీకి ఒక లేఖ రాశారు. అయితే దీనిపై ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకుంటుందో రాబోయే కాలంలో తెలుస్తుంది. దేశంలో విద్యార్థుల ఆత్మహత్యలు ఒక పెద్ద సమస్యగా మారాయి. ప్రతి గంటకు ఇద్దరు విద్యార్థులు ఆత్మహత్య చేసుకుంటున్నారు. ప్రభుత్వం విద్యా బడ్జెట్ను నిరంతరం తగ్గిస్తోంది. దీంతో పాటు ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ డబ్బును కూడా ప్రభుత్వం దారి మళ్లిస్తోంది. దీని ఫలితంగా పిల్లలు విద్య వంటి ప్రాథమిక హక్కుల కోసం పోరాడుతున్నారు. ఇది అణగారిన వర్గాలకు వ్యతిరేకంగా జరిగే పెద్ద అన్యాయం" అని కన్హయ్య కుమార్ వ్యాఖ్యానించారు.

ఇటీవలే లోక్ సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ



దర్భంగాలోని డాక్టర్ అంబేడ్కర్ హాస్టల్ను సందర్శించారని కాంగ్రెస్ ఎస్సీ విభాగం చీఫ్ రాజేంద్ర పాల్ గౌతమ్ తెలిపారు. వివిధ హాస్టళ్ల నుంచి విద్యార్థులు వచ్చి రాహుల్ కలిశారనన్నారు. ఎస్సీ, ఎస్టీ, ఈబీసీ, మైనారిటీ వర్గాల పిల్లలు చాలా దారుణమైన పరిస్థితుల్లో చదువుకోవాల్సి వస్తుందని విమర్శించారు. వారికి స్కాలర్ షిప్ లు కూడా ఇవ్వడం లేదని ఆరోపించారు. ఎందుకంటే కొన్నిసార్లు ప్రభుత్వ పోర్టల్ సర్వర్ డౌన్ అవుతుందని, కొన్నిసార్లు అది అస్సలు పనిచేయట్లేదన్నారు.

## 'లాడెన్ పాకిస్తాన్‌లో ఎందుకు దాక్కున్నాడు'

**ఉగ్రవాదంపై యూరప్‌ను హెచ్చరించిన ఎస్ జైశంకర్**



న్యూఢిల్లీః ఉగ్రవాదంపై భారత్ అనుసరిస్తున్న వైఖరిని ప్రపంచదేశాలకు వివరించేందుకు విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ విదేశాల్లో పర్యటిస్తున్నారు. పహల్గామ్లో ఉగ్రదాడి అనంతరం భారత్ చేపట్టిన ఆపరేషన్ సింధూర్ ముగిసిన అనంతరం ఈ విదేశాల్లో పర్యటిస్తూ.. ఉగ్రవాదంపై భారత్ అనుసరిస్తున్న జీరో టాలరెన్స్ విధానాన్ని ఆయాదేశాల నేతలకు వివరిస్తున్నారు. ఈ క్రమంలోనే కేంద్ర మంత్రి ఎస్ జైశంకర్ ప్రస్తుతం బ్రస్సెల్స్లో యూరోపియన్ యూనియన్ నాయకులతో సమావేశమయ్యారు. పాకిస్తాన్పై భారతదేశం తీసుకున్న చర్యను రెండు దేశాల మధ్య వివాదంగా కాకుండా ఉగ్రవాదానికి వ్యతిరేకంగా చర్యగా చూడాలని ఆయన పాశ్చాత్య దేశాలకు సూచించారు.

ఈ సందర్భంగా యూరోపియన్ వార్తా వెబ్సైట్ యూరాక్టివ్తో విదేశాంగ మంత్రి జైశంకర్ మాట్లాడుతూ, యూరప్ మారుతున్న భౌగోళిక రాజకీయాల గురించి, భవిష్యత్తులో మెరుగైన %జుఖ%-భారత్ సంబంధాల కోసం ఆశల గురించి కూడా మాట్లాడారు. భారతదేశం, రష్యా, చైనా మధ్య పెరుగుతున్న సంబంధాల మధ్య తన భాగస్వామ్యాలను వైవిధ్యపరచడానికి ప్రయత్నిస్తున్నందున భారతదేశం యూరోపియన్ యూనియన్తో ఒక ప్రధాన స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై చర్చలు జరుపుతోంది. పహల్గామ్ ఉగ్రవాద దాడి తర్వాత ఆపరేషన్ సిందూర్ను యూరప్ రెండు దేశాల మధ్య సంఘర్షణగా చూపించిన తీరును విదేశాంగ మంత్రి జై శంకర్ విమర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఒసామా బిన్ లాడెన్ అనే ఉగ్రవాది, వెస్ట్ పాయింట్ పక్కన ఉన్న పాకిస్తాన్ సైనిక పట్టణంలో అతను సంవత్సరాలుగా ఎందుకు సురక్షితంగా ఉన్నాడు? ఇది కేవలం భారతదేశం-పాకిస్తాన్ సమస్య కాదని ప్రపంచం అర్థం చేసుకోవాలన్నారు. ఇది ఉగ్రవాదం గురించి అని, ఈ ఉగ్రవాదం మిమ్మల్ని (యూరప్) కూడా వెంటాడుతుందని విదేశాంగ మంత్రి జై శంకర్ హెచ్చరించారు. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం గురించి మాట్లాడుతూ, ఉక్రెయిన్ దాడి తర్వాత రష్యాపై ఆంక్షలు విధించడంలో యూరోపియన్ యూనియన్ సహా ఇతర పాశ్చాత్య దేశాలతో భారతదేశం ఎందుకు చేరలేదని అడిగినప్పుడు, యుద్ధం ద్వారా శాంతి రాదనే భారతదేశ వైఖరిని విదేశాంగ మంత్రి పునరుద్ఘాటించారు. యుద్ధం ద్వారా కాకుండా శాంతియుతంగా విభేదాలను పరిష్కరించుకోవచ్చున్నారు. యుద్ధభూమి నుండి ఎటువంటి పరిష్కారం ఉద్భవిస్తుందని గట్టిగా నమ్ముతున్నామని ఆయన అన్నారు. పరిష్కారం ఏమిటనేది నిర్ణయించడం మా పని కాదని ఎస్ జైశంకర్ అన్నారు. కానీ స్వాతంత్ర్యం తర్వాత పాకిస్తాన్ భారతదేశంపై దాడి చేసినప్పుడు, పాశ్చాత్య దేశాలు ఇస్లామాబాద్కు మద్దతు ఇచ్చాయని జైశంకర్ గుర్తు చేశారు. సహజంగానే ప్రతి దేశం తన సొంత అనుభవాన్ని, చరిత్రను, ఆసక్తులను పరిగణనలోకి తీసుకుంటుందని విదేశాంగ మంత్రి జైశంకర్ అన్నారు.

# ట్రంప్‌తో గొడవపై మస్క్ పశ్చాత్తాపం



- పోస్టులు చాలా దూరం వెళ్లాయని వ్యాఖ్య
- తను చేసిన వ్యాఖ్యలపై విచారం
- సోషల్ మీడియా వేదికగా టెస్లా అధినేత ఎలాన్ మస్క్ ప్రకటన

వాషింగ్టన్ః అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ , ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ ల మధ్య బంధం ఇటీవల బీటలు వారిన సంగతి తెలిసిందే. ఒకరిపై మరొకరు బహిరంగంగా విమర్శలు చేసుకున్నారు. వీరి స్నేహం తిరిగి కుదిరే అవకాశాలు లేవేమో అనే స్థాయికి అవి వెళ్లాయి. ఇలాంటి సమయంలో ట్రంప్పై తాను చేసిన తీవ్ర ఆరోపణలకు ప్రపంచ కుబేరుడు మస్క్ పశ్చాత్తాపం వ్యక్తంచేశారు. అధ్యక్షుడిపై తాను చేసిన పోస్టులు చాలా దూరం వెళ్లాయని.. ఆ వ్యాఖ్యలపై విచారం వ్యక్తం చేస్తున్నానని సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు. అమెరికా అధ్యక్షుడితో వివాదంలో మస్క్ వెనక్కి తగ్గడంతో వీరి మధ్య మళ్లీ సంధి కుదిరే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది.

అమెరికా ప్రభుత్వం రూపొందించిన 'బిగ్ బ్యూటిఫుల్ బిల్లు'ను టెస్లా అధినేత వ్యతిరేకించడంతో ట్రంప్నకు, ఆయనకు మధ్య దూరం పెరిగింది. ఈక్రమంలో ట్రంప్పై మస్క్ సంచలన ఆరోపణలు చేశారు. సెక్స్ కుంభకోణంలో నిందితుడైన జెఫ్రీ ఎప్స్టీన్ తో ట్రంప్నకు సంబంధాలు ఉన్నాయని పేర్కొన్నారు. అందువల్లే దర్యాప్తులో వెల్లడైన విషయాలను ఇప్పటివరకు బహిరంగంగా బయటపెట్టలేదని విమర్శించారు. భవిష్యత్తులో దీనికి సంబంధించిన నిజానిజాలు బయటపడతాయన్నారు. ఈ సందర్భంగా ట్రంప్ను అభిశంసించాలంటూ ఒక నెటిజన్ పెట్టిన పోస్టును మస్క్ సమర్థించారు.

లాస్ ఏంజెలెస్ 'యాంటీ ఐస్' కార్చిచ్చుకు కేంద్రంగా ఎందుకు..?

తన మద్దతు లేకపోయి ఉంటే 2024 అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్, రిపబ్లికన్ పార్టీ నేతలు ఓటమి పాలయ్యేవారని టెస్లా అధినేత వ్యాఖ్యానించగా.. ఆయన వ్యాఖ్యలను అధ్యక్షుడు తీవ్రంగా ఖండించారు. తాను ఎన్నికల్లో విజయం సాధించడానికి మస్క్ అవసరం లేదని స్పష్టంచేశారు. మస్క్ లేకుండానే పెన్సిల్వేనియాలో తాను గెలిచేవాడినన్నారు. అంతేకాకుండా మస్క్ వ్యాపారాలకు ఉపయోగపడే ప్రభుత్వ కాంట్రాక్టులకు, రాయితీలకు కోత వేస్తానని ట్రంప్ హెచ్చరించారు. మస్క్ వ్యాఖ్యలను పలువురు తప్పుబట్టడంతో.. ట్రంప్పై తీవ్ర ఆరోపణలు చేస్తూ పెట్టిన పోస్టును ఇటీవల ఆయన తొలగించారు. ఈ నేపథ్యంలో మస్క్ తాజాగా చేసిన పోస్టు ప్రాధాన్యం సంతరించుకుంది.

## సిందూర్ దాడి ప్రంతాలపై పరదాలు

- ఘటనలపై కప్పిపుచ్చేందుకు పాక్ తంటాలు
- దాడి జరిగిన ప్రాంతాన్ని టార్పలిన్లతో కవర్ చేస్తున్న పాక్
- సిందూర్‌లో భాగంగా 11 ఎయిర్ బేస్లపై భారత్ దాడి



పెషావర్ : ఆపరేషన్ సిందూర్ నష్టాలను కప్పిపుచ్చుకునేందుకు పాకిస్తాన్ నానా తంటాలు పడుతోంది. పహల్గామ్ ఉగ్రవాద దాడి తర్వాత, భారత్ ప్రతీకారంగా ఆపరేషన్ సిందూర్తో సమాధానం చెప్పింది. ముందుగా, పాకిస్తాన్, పీఓకేలోని ఉగ్రవాద స్థావరాలపై దాడులు చేసి, 100 మందికి పైగా ఉగ్రవాదుల్ని హతం చేసింది. అయితే, దీని తర్వాత పాక్ సైన్యం, భారత్ని కవ్వించే ప్రయత్నం చేసింది. ఈ సారి భారత్ పాకిస్తాన్ వైమానిక స్థావరాలే లక్ష్యంగా భీకర దాడులు జరిపింది. మొత్తం 11 పాకిస్తాన్ ఎయిర్ బేస్లను తీవ్రంగా దెబ్బతీసింది. అయితే, ఈ నష్టాలను కప్పిపుచ్చుకునేందుకు ఇప్పుడు పాకిస్తాన్ దాడులతో దెబ్బతిన్న ప్రాంతాలను టార్పలిన్ కవర్లతో కప్పుతోంది. మురిద్, జకోబాబాద్, భోలారి ఎయిర్బేస్లో దెబ్బతిన్న ప్రాంతాను టార్పిలిన్లలో కప్పిన దృశ్యాలు శాటిలైట్ ఇమేజ్లలో కనిపించాయి. సింధ్లోని భోలారి ఎయిర్ బేస్లో దెబ్బతిన్న హ్యాంగర్ని కప్పినట్లు శాటిలైట్ ఫోటోలు చూపించాయి. ఈ ఫోటోలను ముందుగా జియో ఇంటెలిజెన్స్ పరిశోధకుడు డామియన్ సైమన్ గుర్తించారు. మురిద్ ఎయిర్ బేస్ వద్ద క్షిపణి దాడితో ఏర్పడిన 3 మీటర్ల వెడల్పు కలిగిన బిలాన్ని కాన్వాస్తో కప్పి ఉంచారు.

# కాంగ్రెస్ నుంచి దిగ్విజయ్ సోదరుడి బహిష్కరణ

**రాహుల్ గాంధీపై చేసిన వ్యాఖ్యలే కారణం**

న్యూఢిల్లీ : మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, కాంగ్రెస్ కీలక నేత దిగ్విజయ్ సింగ్ తమ్ముడు లక్ష్మణ్ సింగ్ను పార్టీ నుంచి ఆరేళ్లపాటు బహిష్కరించారు. అగ్రనేత రాహుల్ గాంధీ పై అతడు చేసిన వ్యాఖ్యల కారణంగానే ఈ నిర్ణయం తీసుకొన్నట్లు పార్టీ బుధవారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంది. ఆయన కాంగ్రెస్ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నందున తక్షణమే ఈ నిర్ణయం అమల్లోకి వస్తుందని వెల్లడించింది. లక్ష్మణ్ ఐదు సార్లు ఎంపీగా, మూడు సార్లు ఎమ్మెల్యేగా ఆయన పనిచేశారు. ఇటీవల ఆయన పార్టీ నాయకత్వంపై తరచూ విమర్శలు చేశారు. దీంతో ఆయనకు ఇటీవలే షోకాజ్ నోటీసును జారీ చేశారు. ఆయనపై సస్పెన్షన్పై ఆల్ఇండియా కాంగ్రెస్ కమిటీలోని క్రమశిక్షణా సంఘం నిర్ణయం తీసుకొంది.

**అసలేం జరిగింది..?** ఏప్రిల్ 24న పహల్గాం బాధితులకు నివాళి అర్పించే సమయంలో లక్ష్మణ్ సింగ్ మాట్లాడుతూ " రాహుల్ గాంధీ, రాబర్ట్ వాద్ర పరిపక్వత లేని నాయకులు. వారి అపరిపక్వత వైఖరితో తలెత్తే పరిణామాలను దేశం అనుభవిస్తోంది..రాహుల్ లోక్సభ ప్రతిపక్ష నేత.. ఆయన మాట్లాడే ముందు ఆలోచించాలి. జమ్మూకశ్మీర్ ముఖ్యమంత్రి ఉగ్రవాదులతో కుమ్మక్కయ్యారు" అని వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలపై కాంగ్రెస్ క్రమశిక్షణ సంఘం కార్యదర్శి తారిక్ అన్వర్ నోటీసులు జారీ చేశారు. ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సహా పార్టీ సీనియర్ నాయకత్వంపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేసి అన్ని ఆయన హద్దులు దాటారని దానిలో పేర్కొన్నారు.





## మహిళలను అవమానిస్తారా : మాజీ మంత్రి పీతల సుజాత

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : పొదిలిలో మహిళలపై వైసీపీ మూకలు, గూండాలు రాళ్లు, బీరు బాటిళ్ళు, చెప్పులు, రాళ్లతో దాడి చేయడం అవమానకరమని మాజీ మంత్రి పీతల సుజాత పేర్కొన్నారు. మంగళగిరి టీడీపీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. అమరావతి మహిళలను సంకర జాతి అన్న సజ్జలది అసలు నోరా?, తాటి మట్టా? ఆయనది మానవ జాతే కాదు. మహిళలు ఓట్లు వేయలేదనే కక్షతో జగన్ రెడ్డి మహిళలపై కక్ష సాధింపు చర్యలకు దిగారన్నారు. సాక్షిమీడియా, ఛానల్ లను అడ్డంపెట్టుకొని మహిళా లోకాన్నే అవమానపరుస్తున్నారు. మొన్నేమో మహిళలను వేశ్యలు అన్నారు.. నిన్న సంకర జాతి అన్నారు... నేడు పొదిలిలో బీర్ బాటిళ్ళతో దాడి చేయించారు. మహిళలపై జగన్ కు ఎందుకీ విద్వేషమని ప్రశ్నించారు. మహిళలపై అరాచకాలు చేయించడం జగన్ రెడ్డికి పేటెంట్ రైట్స్ గా మారాయి. గతంలో హిళలను కించపరిచే మాటలు మాట్లాడితే సొంత పార్టీవాడైనా వదిలిపెట్టకుండా చర్యలు తీసుకున్నాం. అది టీడీపీ గొప్పతనం. ప్రస్తుతం జగన్, భారతి రెడ్డి లు కలిసి సాక్షి డిబేట్‌లో మహిళలను కించపరిచేలా మీ పేటీఎం జర్నలిస్టుతో మాట్లాడించడం మహిళలను కించపరచడమే. పబ్లిసిటీ పిచ్చి ఉన్న రోజా ఒక మహిళ అయి ఉండి.. మహిళలను వేశ్యలు అనడాన్ని ఖండించకుండా తిరిగి ప్రభుత్వాన్నే దూషించడం ఎంతవరకు సమంజసం? గత ప్రభుత్వ హయాంలో వైసీపీ మహిళా నేతలు తల్లుల పెంపకం సరిగా లేదు, తాగిన మైకంలో రేప్ చేశారు, ఒక రేప్, రెండు రేపులకే ఏదో ఐపోతున్నారని మాట్లాడిన సందర్భాలున్నాయి. నాడు చిలకపలుకులు పలికిన రోజా నేడు నీతులు మాట్లాడటం దయ్యాలు వేదాలు వల్లిస్తున్నట్లుంది. మహిళలను కించపరిచేలా మాట్లాడించిన జగన్ రెడ్డి, భారతి రెడ్డిలు.. వాళ్ళ ముక్కును అమరావతి నేలకు రాసి మహిళలకు క్షమాపణ చెప్పాలి. ప్రజాస్వామ్యంలో హింసకు తావులేకుండా చేయడమే కూటమి ప్రభుత్వ ఉద్దేశం. ఏ మహిళకు అన్యాయం జరగకూడదనే కృతనిశ్చయంతో కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోంది. జగన్ కు మహిళలంటే ఇంతటి చులకనభావం ఎందుకు? మహిళల్ని అతి దారుణంగా అవమానిస్తున్నారు. వారి సొంత ఛానల్ లో డిబేట్ లు పెట్టి నీచాతి నీచంగా, ఘోరంగా అసభ్యకరమైన పదజాలంతో అవమానించారు. నాడు భారతి రెడ్డిని తప్పుగా మాట్లాడినందుకు టీడీపీ కార్యకర్తపై వెంటనే యాక్షన్ తీసుకున్నాం. ప్రస్తుతం మహిళలను అసభ్యకరమాటలన్నా, అవమానించినా వదలిపెట్టం. జగన్ దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారు.

# నేటి నుంచి తల్లికి వందనం

**● సూపర్ సిక్స్ హామీల్లో మరో ముఖ్య పథకానికి గ్రీన్ సిగ్నల్ ● ప్రతి విద్యార్థి తల్లికి కానుకగా తల్లికి వందనం ● 67,27,164 మంది విద్యార్థులకు పథకం వర్తింపు ● తల్లుల ఖాతాల్లో రేపే రూ.8,745 కోట్లు జమ ● పథకం అమలుపై సమీక్షలో సీఎం చంద్రబాబు నిర్ణయం**



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఎన్నికల హామీల్లో భాగంగా మరో ముఖ్యమైన పథకం తల్లికి వందనం అమలుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. బుధవారం సచివాలయంలో పథకం అమలు, విధివిధానాలపై సీఎం చంద్రబాబు మంత్రి లోకేష్, పయ్యావుల కేశవ్, అధికారులతో సచివాలయంలో సమీక్షించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది అవుతున్న సందర్భంగా రేపే తల్లులకు కానుకగా పథకాన్ని అమలు చేస్తున్నట్లు సీఎం తెలిపారు. అర్హులైన విద్యార్థుల ప్రతి తల్లి ఖాతాలో తల్లికి వందనం నిధులను జమ చేయాలని సీఎం ఆదేశించారు. పాఠశాలలు తెరిచేలోగా పథకం అమలు చేస్తామని గతంలోనే సీఎం చంద్రబాబు ప్రకటించారు. దీనికి అనుగుణంగా తల్లికి వందనం పథకం అమలుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. సమీక్షలో విద్యాశాఖా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ....అర్హులైన విద్యార్థులను ఇప్పటికే గుర్తించామని అన్నారు. పథకాన్ని ఎలా అమలు చేయబోతున్నామనే విషయాన్ని సమీక్షలో వివరించారు. ఇక పథకం అమలుకు అవసరమైన నిధుల లభ్యత విషయంలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్‌కు సీఎం చంద్రబాబు సూచించారు. రాష్ట్రంలో.. 67,27,164 మంది విద్యార్థులకు తల్లికి వందనం కింద రేపు నగదును ఖాతాల్లో ప్రభుత్వం జమ చేయనుంది. ఇందుకు అనుగుణంగా రూ.8,745 కోట్లను ప్రభుత్వం విడుదల చేసింది. గుర్తించిన విద్యార్థులతో పాటు.. 1వ తరగతిలో అడ్మిషన్ పొందే పిల్లలు, ఇంటర్ ఫస్ట్ ఇయర్‌లో చేరే విద్యార్థులకు పథకాన్ని ప్రభుత్వం అమలు చేయనుంది. వీరికి సంబంధించిన వివరాలు అందగానే తల్లుల ఖాతాల్లో నిధులు జమ కానున్నాయి. ఈ మేరకు విధి విధానాలను ఖరారు చేస్తూ ఇవాళే జీవో విడుదల చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. పథకం అమల్లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సంబంధిత శాఖలు సమన్వయం చేసుకోవాలని సీఎం చంద్రబాబు సూచించారు. సాంకేతిక కారణాలతో జాబితాలో పేరు లేకపోతే దరఖాస్తు చేసుకున్న వెంటనే పథకం వర్తింపజేస్తామని సీఎం అన్నారు. సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా ఇప్పటికే పింఛన్ల పెంపు, అన్నా క్యాంటీన్, మెగా డీఎస్సీ, దీపం-2 పథకాలు అమలు చేసిన కూటమి ప్రభుత్వం...తాజాగా తల్లికి వందనం పథకం అమలుకు పచ్చజెండా ఊపింది.

## విశాఖలో సివిల్ ఏవియేషన్ యూనివర్సిటీ ఏర్పాటు పరిశీలించండి

**● కేంద్ర పౌర విమానయాన శాఖకు సీఎం చంద్రబాబు సూచన ● విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయ టెర్మినల్ భవనం డిజైన్లు విభిన్నంగా ఉండాలి ● విజయవాడ విమానాశ్రయ పనుల పురోగతిపై సీఎం చంద్రబాబు సమీక్ష ● నిర్దేశిత గడువులోగా టెర్మినల్ భవనం పూర్తి చేయాలని ఆదేశం**



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : విశాఖలో సివిల్ ఏవియేషన్ యూనివర్సిటీ ఏర్పాటు పరిశీలించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులకు సూచించారు. విజయవాడ, విశాఖ సహా రాష్ట్రంలోని వివిధ విమానాశ్రయాల నుంచి దేశంలోని వివిధ నగరాలకు, అంతర్జాతీయ నగరాలకు కనెక్టివిటీ విషయంలోనూ శ్రద్ధ పెట్టాలని సీఎం సూచించారు. విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయం టెర్మినల్ భవనాల నిర్మాణ పురోగతిపై బుధవారం సచివాలయంలో సీఎం సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షకు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్ నాయుడు, ఆ శాఖ ఉన్నతాధికారులు, ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా చైర్మన్ వర్చువల్‌గా హాజరయ్యారు. విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయ టెర్మినల్ భవన నిర్మాణం డిజైన్లు అత్యంత ఆకర్షణీయంగా, విభిన్నంగా ఉండాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. సమీక్షలో ఆయన ఈ అంశాలపై ఎయిర్ పోర్ట్స్ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. టెర్మినల్ బిల్డింగ్ నిర్మాణం, జాతీయ రహదారిని అనుసంధానించేలా ర్యాంప్ నిర్మాణం తదితర అంశాలపై ముఖ్యమంత్రి స్పష్టమైన ఆదేశాలిచ్చారు. టెర్మినల్ భవనం ఎలివేషన్, డిపార్చర్, అరైవల్ బ్లాక్ లు, ప్రయాణికుల లాంజ్‌లు ఇలా వేర్వేరు ప్రాంతాల్లో ఆంధ్రప్రదేశ్ సంస్కృతి సంప్రదాయాలు ఉట్టిపడేలా డిజైన్లు ఉండాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. మన సంప్రదాయ నృత్యకళ కూచిపూడి, కొండపల్లి బొమ్మలు, అమరావతి చిహ్నాలు, లేపాక్షి కళాకృతులతో డిజైన్లు రూపొందించాల్సిందిగా సీఎం చెప్పారు. మరోవైపు రాష్ట్రంలో కడప, రాజమహేంద్రవరం టెర్మినల్ భవన నిర్మాణాలకు సంబంధించిన పురోగతిని కూడా కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్ నాయుడు సీఎంకు వివరించారు. దగదర్తి, కుప్పం, శ్రీకాకుళం జిల్లా పలాస విమానాశ్రయాల టెక్నికల్ ఫీజిబిలిటి రిపోర్టు పై పనిచేస్తున్నామని తెలిపారు. అమరావతిలో విమానాశ్రయం ఏర్పాటుకు సంబంధించి భూ పరిశీలన జరుగుతోందని.. దీనికి సంబంధించి రైట్స్ బృందం త్వరలో నివేదిక ఇస్తుందని కేంద్ర మంత్రి సీఎంకు వివరించారు. ల్యాండ్ పూలింగ్ ప్రక్రియ పూర్తి చేస్తే రెండేళ్లలో ప్రాజెక్టును చేపడతామని రామ్మోహన్ నాయుడు తెలిపారు. విజయవాడ, విశాఖ విమానాశ్రయాల నుంచి 40 శాతం మేర ఆపరేషన్స్ పెరిగాయని వివరించారు. విజయవాడ , తిరుపతి, రాజమహేంద్రవరం, కర్నూలు విమానాశ్రయాల నుంచి దేశీయంగా వివిధ నగరాలకు కనెక్టివిటి పెంచేందుకు ఆపరేటర్లు ముందుకు వస్తున్నారని తెలిపారు. ట్రూజెట్ సంస్థ విశాఖ నుంచి వివిధ ప్రాంతాలకు అక్టోబరు నుంచి సర్వీసులు నడిపేందుకు ముందుకు వచ్చిందన్నారు. మరోవైపు విజయవాడ- సింగపూర్, తిరుపతి - మస్కట్ ల మధ్య కూడా త్వరలోనే ఫ్లైట్ సర్వీసు కూడా మొదలు కానున్నట్టు కేంద్ర మంత్రి వివరించారు. సెప్టెంబరు తర్వాత సీ ప్లేన్ ఆపరేషన్స్ కూడా ప్రారంభమవుతాయన్నారు.

## రైతులను నిండా ముంచిన జగన్ రెడ్డి : మంత్రి అచ్చెన్నాయుడు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : చివరి ఆకు వరకు పొగాకు కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకొని రైతులకు అన్ని విధాలా అండగా నిలబడుతుందని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు హామీ ఇచ్చారు. పొగాకు పంటను కొనుగోలు చేసే బాధ్యతను ప్రభుత్వం చేపట్టి, ఇందుకోసం ఆరు సబ్ కమిటీలను ఏర్పాటు చేసి రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేస్తున్నా జగన్ రెడ్డి విష ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. మేలు రకం ఒక్కటే కాకుండా అన్ని రకాల గ్రేడ్‌లను కొనుగోలు చేసి రైతులకు అండగా నిలవాలని ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చిన విషయం జగన్ రెడ్డికి తెలియదా? వైసీపీ హయాంలో పొగాకుకు మద్దతు ధర లేక రైతులు రోడ్డెక్కినా ఒక్క రోజు కూడా పట్టించుకోలేదు. ప్రశ్నించిన రైతులపై అక్రమ కేసులు పెట్టి వేధింపులకు గురిచేసింది మీరు కాదా? పొగాకు రైతులకు ఇన్సూరెన్స్ పునరుద్ధరించి, ప్రమాద బీమా రూ.7 లక్షలకు పెంచడం జరిగింది. ప్రత్యేక నిధితో ఆపత్కాల పరిహారం తక్షణంగా అందేలా చర్యలు తీసుకున్నాం. 2024-25లో గ్రేడ్-ఎ పొగాకు క్వింటాకు రూ.12,000, గ్రేడ్-బి కి రూ.5,400 ధర నిర్ణయించాం. జీపీఐ, ఐటీసీ వంటి సంస్థలతో 20 మిలియన్ కిలోల కొనుగోలుకి ఒప్పందం చేశాం. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనను పునరుద్ధరించి, పత్తి, మిర్చి, పొగాకు పంటలకు బీమా కవరేజ్‌ను విస్తరించాం. గతంలో జగన్ రెడ్డి దుర్వినియోగం చేసిన ధరల స్థిరీకరణ నిధిని పునఃరుద్ధరించి రైతులను ఆదుకుందుకుంటున్నాం. మార్క్ ఫెడ్ ద్వారా 75 మిలియన్ కిలోలు కొనుగోలు చేపట్టాం. వైసీపీ హయాంలో పామాయిల్ ధరలు రూ.13 వేలు నుంచి రూ.15 వేలు ఉంటే నేడు రూ.20 వేలు నుంచి రూ.22 వేలు చెల్లిస్తున్నాం. రైతులకు వైసీపీ పాలన స్వర్ణయుగం అని జగన్ చెప్పడం హాస్యాస్పదంగా ఉంది. ధాన్యం అమ్మిన రైతులకు రెండు సంవత్సరాలకు కూడా బకాయిలు చెల్లించక పోవడం, పంట నష్టపోయినా పరిహారం చెల్లించకపోవడం, నకిలీ విత్తనాలు, ఎరువులు పంపిణీ చేసి రైతులను దివాళ తీయించడం, ఆక్వాకి విద్యుత్ ధరలు పెంచడం, డ్రిప్, సబ్సిడీ యంత్రపరికరాలు, రైతు రథాలు వంటివి రద్దు చేయడమే మీరు సాధించిన స్వర్ణయుగమా? వ్యవసాయ శాఖను కూడా మూసేసి, రైతు సంక్షేమాన్ని అటకెక్కించి రైతులను

**వేధించిన చరిత్ర మీది కాదా? :** కూటమి ప్రభుత్వం రాయలసీమలో మిర్చి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసింది. 2024-25లో మిర్చి క్వింటాకు రూ.25 వేలు 30 వేలుగా ధర నిర్ణయించింది. అంతర్జాతీయ మార్కెట్ పరిణామ నేపథ్యంలో కోకో పంటకు ధర పడిపోయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ముందుకొచ్చి కేజీకి రూ.50 చొప్పున రైతుకు చెల్లిస్తుంది. అంతర్జాతీయ మార్కెట్ వలన వైసీపీ హయాంలో సగటున రూ.250 నుంచి రూ.350 ఉన్నప్పుడు ఒక్క కేజీ అయినా కొనుగోలు చేసి ఒక్క రైతునైనా ఆదుకున్నావా? నేడు రూ.450 ధర పలుకుతున్నపటికీ రూ.50 అదనంగా ప్రభుత్వం చెల్లిస్తుంది. రవాణా ఖర్చులను తగ్గించేందుకు స్థానిక కొనుగోలు కేంద్రాలను కూడా కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసింది. రైతులను కాపాడేందుకు కూటమి ప్రభుత్వం నిబద్ధతతో పనిచేస్తోందని, కానీ జగన్ రెడ్డి మాత్రం బెంగళూరు ప్యాలెస్‌లో సేదదీరి మాసానికి రెండు సార్లు రాష్ట్రానికి వచ్చి విద్వేషాలు, విన్యాసాలు చేసి ప్రభుత్వంపై బురదజల్లి తిరిగి బెంగళూరు ప్యాలెస్‌కు వెళ్ళిపోతుంటాడని చెప్పారు.

## 10 రోజులు ముందుగానే లక్ష్యాన్ని దాటిన యోగాంధ్ర

**● 2 కోట్లకు పైగా రిజిస్ట్రేషన్లు చేసుకున్న యోగాభిలాషులు ● ప్రజా స్పందనపై హర్షం వెలిబుచ్చిన మంత్రి సత్యకుమార్ యాదవ్**



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్ర ప్రజల్లో యోగాభ్యాసం పట్ల అవగాహనను పెంచడానికి ప్రభుత్వం చేపట్టిన నెల రోజుల యోగాంధ్ర కార్యక్రమం 10 రోజులు ముందుగానే నిర్దేశించిన లక్ష్యాలను దాటి ముందుకు సాగుతోంది. జూన్ 21న జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా రాష్ట్రంలో మే 31న యోగాంధ్ర కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించింది. జూన్ 21న విశాఖపట్నంలో జరిగే ప్రధాన కార్యక్రమంతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా లక్షకు పైగా ఎంపిక చేసిన కేంద్రాల్లో 2 కోట్ల మంది యోగాభిలాషులు పాల్గొనే దిశగా రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యాన్ని నిర్దేశించింది. ఈ మేరకు నెల రోజుల పాటు సాగే యోగాంధ్ర కార్యక్రమంలో రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు వీలు కల్పించారు. 2 కోట్ల రిజిస్ట్రేషన్ లక్ష్యాన్ని అధిగమించి జూన్ 10 రాత్రి వరకు 2,04,64,831 యోగాభిమానులు, యోగాసక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. యోగా శిక్షకుల రిజిస్ట్రేషన్ మరియు వారి శిక్షణ, యోగా పోటీల నిర్వహణ, స్థలాల ఎంపికలో కూడా నెల రోజుల యోగాంధ్ర కార్యక్రమ లక్ష్యాలను దాటి ప్రగతి నమోదైంది. రాష్ట్ర వ్యాప్తంగా జూన్ 21న యోగా కార్యక్రమాల్ని చేపట్టేందుకు ఇప్పటికే 1,36,175 ప్రాంతాల రిజిస్ట్రేషన్ జరిగింది. రాష్ట్రంలో యోగా పట్ల వెల్లడవుతున్న భారీ ప్రజా స్పందనపై రాష్ట్ర వైద్యారోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ హర్షాన్ని వ్యక్తం చేశారు. దేశంలో యోగా వ్యాప్తిని ఉద్యమంలా చేపట్టి ప్రజలందరూ యోగాభ్యాసం చేసే దిశగా ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ సంకల్పం సాకారమవడానికి, రాష్ట్రంలో ఈ దిశగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేస్తున్న కృషికి యోగాంధ్ర పట్ల ప్రజా స్పందన అద్దం పడుతోందని మంత్రి తెలిపారు. జూన్ 10 రాత్రి వరకు జరిగిన యోగాంధ్ర కార్యక్రమ ప్రగతి వివరాల్ని ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి మరియు యోగాంధ్ర రాష్ట్ర నోడల్ అధికారి ఎం.టి.కృష్ణబాబు మంత్రి నారా లోకేష్ నేతృత్వంలోని మంత్రుల కమిటీకి నివేదించారు. జిల్లాకొక ఇతివృత్తం ఆధారంగా చేపట్టిన యోగా కార్యక్రమాలు ఇప్పటి వరకు 16 జిల్లాల్లో జరిగాయి. గుర్తించబడిన 100 పర్యాటక కేంద్రాల్లో ఇప్పటివరకు 62 చోట్ల యోగా కార్యక్రమాల్ని నిర్వహించారు.

## భారతి'కి ప్రభుత్వం భారీ షాక్

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : కూటమి ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసు కుంటోంది. ఎన్నికల నాటికి.. ఇప్పటికి రాష్ట్రంలో సమీకరణాల్లో మార్పు కనిపిస్తోంది. వైసీపీ లక్ష్యంగా కూటమి ప్రభుత్వం వ్యూహాలు అమలు చేస్తోంది. ఇటు ప్రభుత్వం పైన జగన్ పోరుబాటకు సిద్దం అయ్యారు. తాజాగా సాక్షి ఛానల్ వేదికగా అమరావతి మహిళల పైన జర్నలిస్టు క్రిష్ణంరాజు చేసిన వ్యాఖ్యలు దుమారానికి కారణమయ్యాయి. ఈ కేసులో అరెస్టులు మొదలయ్యాయి. కాగా, జగన్ - భారతి క్షమాపణ చెప్పాలనే డిమాండ్లు వినిపిస్తున్నాయి. ఈ సమయంలోనే ప్రభుత్వం మరో కీలక నిర్ణయానికి సిద్దం అవుతున్నట్లు తెలుస్తోంది. కీలక పరిణామాలు మాజీ సీఎం జగన్ తో పాటుగా ఆయన సతీమణి రాజకీయంగా టార్గెట్ అవుతున్నారు. భారతి నిర్వ హిస్తున్న సాక్షి ఛానల్ లో జరిగిన చర్చ.. జర్నలిస్టు క్రిష్ణంరాజు చేసిన అనుచిత వ్యాఖ్యల పైన కేసులు నమోదయ్యాయి. ఇప్పటికే కొమ్మినేని శ్రీనివాస రావును అరెస్ట్ చేసారు. క్రిష్ణంరాజు పరారీ లో రు. ముందస్తు బెయిల్ కోసం హైకోర్టును ఆశ్రయించారు. ఈ ఘటన పైన జగన్ - భారతి లక్ష్యంగా రాజకీయ ఆరోపణలు మొదలయ్యాయి. ఈ ఇద్దరు క్షమాపణ చెప్పాలనే డిమాండ్లు తెర మీదకు వస్తున్నాయి. కాగా, ఇప్పుడు భారతి సిమెంట్స్ విషయంలో ప్రభుత్వం అనూహ్య నిర్ణయం దిశగా అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది. నిబంధనలకు విరుద్ధంగా భారతి సిమెంట్‌కు కేటాయించిన సున్నపురాయి లీజుల రద్దుకు రంగం సిద్ధమవుతోంది. వేలం విధానంలో లీజులు పొందాల్సి ఉండగా అందుకు విరుద్ధంగా పాత దరఖాస్తులతో గత ఏడాది ఎన్నికల నోటిఫికేషన్‌కు కొద్దిరోజుల ముందు మొత్తం 744 ఎకరాల్లో రెండు సున్నపురాతి గనులను జగన్ ప్రభుత్వం భారతి సిమెంట్‌కు కేటా చింది. వీటిపై కేంద్ర గనులశాఖ వివరణ కోరడంతో ఇప్పుడు కూటమి ప్రభుత్వం చర్యలకు సిద్ధ ది. న్యాయ విభాగం కూడా లీజుల రద్దుకు గ్రీన్‌సిగ్నల్ ఇవ్వడంతో గనులశాఖపై ఈ రోజు ద్రబాబు నిర్వహించే సమీక్ష సమావేశంలో దీనిపై నిర్ణయం తీసుకునే అవకాశమున్నట్లు తెలుస్తోంది.

## కూటమి ప్రభుత్వంలో రైతుల ఆత్మహత్యలు

**● పొదిలిలో పొగాకు బోర్డు పరిశీలన ● అక్కడి రైతులతో వైఎస్ జగన్ ముఖాముఖి**



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రంలో ప్రభుత్వం రైతులను పట్టించుకునే పరిస్థితి లేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఆరోపించారు. ప్రకాశం జిల్లాలోని పొదిలిలో బుధవారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా పొగాకు బోర్డు కార్యాలయాంలో ఉన్న రైతు లను పరామర్శించారు. వారితో ముఖాముఖి సమావేశంలో పాల్గొన్నారు. రైతులను అడిగి పొగాకు కొను గోలు రేట్ల వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ.. ఈ జిల్లాలో ఇద్దరు రైతులు ఆత్మహత్యలు చేసుకున్నార్నారు.. కొండపి, పర్చూరులో గిట్టుబాటు ధరలు లేక రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నార్ని ఆవేదన వ్యక్తం చేశారు.. ఏ రైతు చూసినా తక్కువ ధరలకు తమ పంటలను అమ్ముకో వాల్సిన పరిస్థితి ఏర్పడిందని జగన్ మండిపడ్డారు. ఇక, వరి, మిర్చి, పొగాకుతో పాటు ఏ పంట చూసినా గిట్టుబాటు ధర లేదని పేర్కొన్నారు. గత ఏడాది వైసీపీ పాలనలో రైతులకు గిట్టుబాటు ధరలు ఇచ్చామ్ని గుర్తు చేశారు. పంట వేసే సమయంలోనే రైతన్నలకు రైతు భరోసా అందించామాన్నారు. గత ఏడాదిగా రైతు భరోసా కింద ఇస్తున్న సొమ్ము ఆగిపోయిందాన్నారు. ప్రదాని మోడీ ఇచ్చే ఆరు వేలు కాక.. మరో 20వేలు ఇస్తా మని చెప్పార్ని, కాని జూన్ వచ్చినా ఇంత వరకు రైతులకు పెట్టుబడి సాయం అంద లేదని చంద్రబాబు ప్రభుత్వంపై మండిపడ్డారు. తాము అధికారంలో ఉన్నప్పుడు ఇన్ పుట్ సబ్సిడీ అందించే వాళ్ళమని, .. ఆర్బీకేలతో ఉచిత పంటల బీమా అందించామని చెప్పారు.. ఎరువు లు, విత్త నాలు, పురుగుల మందుల నాణ్యతకుతమ ప్రభుత్వ మే గ్యారంటీ ఇచ్చింది.. కానీ, ఈ ప్రభుత్వం మాత్రం రైతు లను పూర్తిగా గాలికి వదిలేసిందని జగన్ ఆరోపణలు చేశారు.

**జగన్‌కు మహిళల నుంచి నిరసన సెగ**

ప్రకాశం జిల్లాలోని పొదిలి పర్యటనలో జగన్ కి తెలుగు మహిళల నిరసన సెగ తగిలింది. జగన్ గో బ్యాక్ అంటూ ప్లకార్డులు, నల్ల బ్యాడ్జీల తో టీడీపీ కార్యకర్తలు నిరసన చేశారు. పొదిలిలోని బేస్తపాలెం దగ్గర జగన్ కాన్వాయ్ మీద నల్ల బెలూన్లు, చెప్పులను గుర్తు తెలియని మహిళలు విసిరారు. దీంతో టీడీపీ, వైసీపీ మధ్య పరస్పరం దాడులు జరిగాయి. ఈ దాడిలో రాళ్లు, చెప్పులతో ఒకరిపై మరోకరు ఘర్షణకు పాల్పడ్డారు. ఈ గొడవలో పోలీస్ కానిస్టేబులకు గాయాలు అయ్యాయి. ఇక, రాళ్ల దాడిలో గాయపడ్డ కానిస్టేబుల్ ను ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. మరోవైపు, ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. గొడవకు కారణమైన వారిని గుర్తించే పనిలో ఉన్నారు.

## యోగాంధ్ర మనందరిదీ



ఏపీ ఎనాలిసిస్, విశాఖ పట్నం : ఈ నెల 21న నిర్వహించే యోగాంధ్ర కార్యక్రమం ప్రజలందరి దీనని మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. ఈ యోగా వేడుక నిర్వహణను విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఆ రోజు సాధించే రికార్డు కోసం ప్రపంచమంతా విశాఖ నగరం వైపు చూస్తోందన్నారు. ప్రధాని మోదీ, పలువురు ముఖ్యులు హాజరవుతున్నందున ఎటువంటి ఇబ్బందులూ తలెత్తకుండా అధికారులు ప్రణాళిక ప్రకారం పనిచేయాలని ఆదేశించారు. మంగళవారం విశాఖ బీచ్ రోడ్డులోని ఏయూ సాగరిక కన్వెన్షన్ హాలులో యోగాంధ్ర ఏర్పాట్లపై ఆయన ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 'విశాఖలోని ఆర్కే బీచ్ నుంచి భీమిలి వరకు 26 కి.మీ. పరిధిలో 247 కంపార్టుమెంట్లలో 5 లక్షల మందితో నిర్వహిస్తున్న కార్యక్రమం ప్రపంచ రికార్డు సృష్టించనుంది. రాజకీయాలకు అతీతంగా అన్ని పక్షాలూ భాగస్వాములు కావాలి. ప్రధాని వేదికపైకి చేరుకునే గంట ముందే ప్రజలంతా ఆయా కంపార్ట్మెంట్లలోకి చేరేలా రవాణా సౌకర్యం కల్పించాలి. దూర ప్రాంతాల్లో వాహనాలు నిలిపి వారిని ఇబ్బందులకు గురిచేయొద్దు' అని స్పష్టం చేశారు. అంతకుముందు యోగాంధ్ర ఏర్పాట్ల గురించి మంత్రి లోకేశ్, కేంద్రమంత్రి రామ్మోహన్నాయుడు, జిల్లా ఇన్ఛార్జి మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి, ఇతర మంత్రులు అనిత, అనగాని సత్యప్రసాద్, సంధ్యారాణి ఇతర ప్రజాప్రతినిధులకు కార్యక్రమం నోడల్ అధికారి కృష్ణబాబు వివరించారు. ప్రతి కంపార్ట్మెంట్కు ఒక ప్రత్యేకాధికారికి పర్యవేక్షణ బాధ్యతలు అప్పగిస్తున్నామని, దూర ప్రాంతాల నుంచి వచ్చే వారిని రాత్రి 2 గంటల నుంచి తీసుకువచ్చేలా ప్రణాళిక చేశామన్నారు. పార్కింగ్కు ఇబ్బంది లేకుండా కమాండ్ కంట్రోల్ కేంద్రం, 1,200 కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు. ఆర్కే బీచ్ నుంచి భీమిలి వరకు 30 ప్రధాన ప్రాంగణాలతో పాటు అదనంగా 18 ప్రాంగణాలు సిద్ధం చేశామని వివరించారు. కార్యక్రమ నిర్వహణకు 2 వేల మంది శిక్షకులకు బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు. 116 అంబులెన్సులు, 3,500 ఆర్టీసీ బస్సులు, 8 వేల ప్రైవేటు బస్సులు ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. కార్యక్రమంలో పలువురు ఎమ్మెల్యేలు, నాయకులు పాల్గొన్నారు. అనంతరం యోగాపై విస్తృత అవగాహన, శిక్షణ కోసం ట్రివుల్టీ డీఎం-కర్నూల్, మహారాష్ట్రకు చెందిన హాబిల్డు హెల్టెక్ సంస్థలతో రాష్ట్ర ప్రభుత్వం అవగాహన ఒప్పందం చేసుకుంది.

## దేశమంతా మోడీ డబుల్ ఇంజిన్ సర్కారును కోరుకుంటోంది



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : దేశమంతా ప్రధాని మోడీ నేతృత్వంలోని డబుల్ ఇంజిన్ సర్కార్‌ను కోరుకుంటోందని, ఈ డబుల్ ఇంజిన్ సర్కార్ వల్లే ఏపీలో అభివృద్ధి మెరుపు వేగంతో జరుగుతోందని బండి సంజయ్ అన్నారు. తిరుపతిలో కేంద్రమంత్రి బండి ఇవాళ్ పర్యటిం చారు. ఈ సంద్రభ్బంగా ఆయ్న మీడియాతో మాట్లాడుతూ మోదీ 11 ఏళ్ల పాలన విశేషాల్ను వివ్రించారు. ఇప్పటికే ఏపీకి 8 కేంద్రీయ విద్యాలయాలను కేంద్రం ఇచ్చిందని, రాష్ట్రంలో ఇప్పటి వరకు 4,741 కి.మీ హైవేలను నిర్మించామని వెల్లడించారు. పలు ఎయిర్‌పోర్టు లను మరింత ఆధునీకరిస్తున్నామని పేర్కొన్నారు. అలాగే రైల్వే బడ్జెట్‌లో ఏపీకి పెద్దపీట వేశామని, అమృత్ మహోత్సవంలో భాగంగా.. రాష్ట్రంలోని అనేక రైల్వే స్టేషన్లను అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. ఎన్డీయే ప్రభుత్వ హయాంలోనే ఏపీకి 24 లక్షల ఇళ్లను మంజూరుచేశామని కేంద్ర మంత్రి బండి సంజయ్ వెల్లడించారు.

## నన్ను కొడతారు.. బెయిల్ ఇవ్వండి



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : అమరావతి రాజధానిలో నివసించే మహిళలపై అవాకులు, చవాకులు పేలిన సీనియర్ జర్నలిస్టు ఆర్ వీవీ కృష్ణంరాజుపై గుంటూరు జిల్లా తుళ్లూరు పోలీసులు కేసులు నమోదు చేశారు. తమ మనోభావాలు దెబ్బతిన్నాయంటూ.. కంభంపాటి శిరీష ఇచ్చిన ఫిర్యాదు మేరకు.. పోలీసులు కేసు పెట్టారు. అమరావతి మహిళలను ఆ తరహా మహిళలతో పోల్చడాన్ని సహించలేకపోతున్న మహిళలు రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు చేస్తున్నారు. సాక్షి కార్యాలయాల వద్ద ధర్నాలు, నిరసనలు కూడా వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో పోలీసులు కూడా ఈ విషయాన్ని చాలా సీరియస్గా తీసుకున్నారు. ఇప్పటికే యాంకర్ కొమ్మినేని శ్రీనివాసరావును అరెస్టు చేశారు. జైలుకు తరలించారు. ఈ కేసులో ఏ-1గా ఉన్న కృష్ణంరాజు కోసం వెతుకుతున్నారు. విజయవాడ స్థానికుడైన కృష్ణంరాజు.. ఈ కేసు నమోదైన వెంటనే ఇంటికి తాళం వేసుకుని అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. దీంతో ఆయన కోసం పోలీసులు హైదరాబాద్, బెంగళూరు, ఢిల్లీలోనూ వెతుకుతున్నట్టు సమాచారం. ఇదిలావుంటే.. అజ్ఞాతంలో ఉన్న కృష్ణంరాజు తనకు ముందస్తు బెయిల్ కావాలని కోరుతూ రాష్ట్ర హైకోర్టు లో పిటిషన్ వేశారు. తనను పోలీసులు అరెస్టు చేయకుండా ముందస్తు రక్షణ కల్పించాలని ఆయన కోర్టును వేడుకున్నారు. తనను అరెస్టు చేస్తే.. కొట్టడంతోపాటు.. చిత్రహింసలు కూడా పెడతారని ఆయన పేర్కొన్నారు. రౌడీషీట్ కూడా ఓపెన్ చేసేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారని.. తాను అంత పెద్ద తప్పు ఏమీ చేయలేదన్నారు. ఓ ఆంగ్ల పత్రికలో వచ్చిన కథనాన్ని మాత్రమే తాను ఉటంకించానని కృష్ణంరాజు తన పిటిషన్లో పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో తనకు ముందస్తు బెయిల్ ఇవ్వాలని కోరుతూ.. మంగళవారం పొద్దుపోయాక.. హైకోర్టులో బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. తాను విచారణకు సహకరిస్తానని చెప్పారు. ఈ పిటిషన్పై బుధవారం విచారణ చేపట్టనున్నారు. ఇదిలావుంటే.. రాష్ట్ర వ్యాప్తంగా మహిళలు గగ్గోలు పెడుతున్నా.. తమను తీవ్రంగా అవమానించారని చెబుతున్నా.. కృష్ణంరాజు మాత్రం కరగలేదు. నేరుగా క్షమాపణలు కూడా కోరకపోవడం గమనార్హం. పైగా ఆయన అజ్ఞాతం నుంచే ఓ వీడియో విడుదల చేశారు.

## యోగాంధ్రకు సర్వం సిద్ధం

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 21న ఆంధ్రప్రదేశ్‌లో చరిత్ర సృష్టించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కనీవినీ ఎరుగని రీతిలో ఏర్పాట్లు చేస్తోంది. యోగాంధ్ర పేరుతో విశాఖపట్నం కేంద్రంగా జరగనున్న ఈ మహా కార్యక్రమంలో ఏకంగా 5 లక్షల మంది పాల్గొనేలా ప్రణాళికలు రచించారు. ఈ కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కూడా హాజరుకానుండటంతో దీనికి మరింత ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ భారీ యోగా ప్రదర్శన ద్వారా సూరత్‌లో నెలకొల్పిన గిన్నిస్ ప్రపంచ రికార్డును అధిగమించడంతో పాటు, 108 సూర్య నమస్కారాలతో మరో ప్రపంచ రికార్డును నెలకొల్పాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నట్లు యోగాంధ్ర నోడల్ అధికారి, ఆరోగ్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి. కృష్ణబాబు తెలిపారు. ప్రజల్లో యోగా ప్రాముఖ్యతపై అవగాహన కల్పించి, వారిని ఆరోగ్యవంతులుగా, మానసికంగా దృఢంగా తీర్చిదిద్దాలనేది ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆకాంక్ష అని కృష్ణబాబు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని ఒక ప్రజా ఉద్యమంలా, క్యాంపెయిన్ మోడ్‌లో నెల రోజుల పాటు (మే 21 నుంచి జూన్ 21 వరకు) నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆధునిక జీవనశైలిలో ప్రతి ఒక్కరూ తీవ్రమైన ఒత్తిడికి గురవుతున్నారని, యోగా, ప్రాణాయామం, ధ్యానం వంటివి ఈ ఒత్తిడిని జయించడానికి ఎంతగానో దోహదపడతాయని ఆయన వివరించారు. మే 24న ప్రారంభమైన రిజిస్ట్రేషన్ ప్రక్రియకు ప్రజల నుంచి అద్భుతమైన స్పందన లభించిందని, ఇప్పటివరకు సుమారు కోటి 90 లక్షల మందికి పైగా యోగాంధ్రలో పాల్గొనడానికి తమ సుముఖత వ్యక్తం చేస్తూ పేర్లు నమోదు చేసుకున్నారని కృష్ణబాబు వెల్లడించారు. ఇంత పెద్ద సంఖ్యలో ప్రజలకు శిక్షణ ఇవ్వడానికి, నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ యోగా, మొరార్జీ దేశాయ్ నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ యోగా (ఢిల్లీ) సహకారంతో రాష్ట్రవ్యాప్తంగా సుమారు 3,000 మంది మాస్టర్ ట్రైనర్లను సిద్ధం చేసినట్లు తెలిపారు.

# స్వర్ణాంధ్ర సాధన దిశగా

## ఎన్డీఏ కూటమి పాలనకు ఏడాది.. విజన్ 2047 నాటికి అగ్రస్థానమే లక్ష్యం



**వైసీపీ ఐదేళ్ల పాలనాకాలంలో దెబ్బతిన్న ఏపీ బ్రాండ్ ఇమేజ్ను తిరిగి సాధించేందుకు సీఎం చంద్రబాబు చేస్తోన్న ప్రయత్నాలు సత్ఫలితాలిస్తున్నాయి. పారిశ్రామికాభివృద్ధికి ప్రభుత్వం ప్రవేశపెట్టిన పాలసీల వరంగా మారడమే కాదు, పెట్టుబడులకు ఏపీ స్వర్గధామమైంది. రాష్ట్రానికి పెద్దఎత్తున పెట్టుబడులు సాధించి.. రాష్ట్రాదాయం పెంచడమే కాదు, యువతకి ఉపాధి కల్పిస్తానన్న సీఎం మాటపై ప్రజలకు నమ్మకం పెరుగుతోంది. అందుకు తొలి ఏడాదిలో కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలే నిదర్శనం! ప్రజాస్వామ్య ప్రభుత్వాలకు గుండెలుంటాయి కానీ హృదయం అరుదు. నేడు అటువంటి హృదయమున్న చంద్రబాబు ప్రభుత్వం రాష్ట్రంలో పాలన సాగిస్తోంది. 2047 విజన్ సాకారం కోసం సీఎం చంద్రబాబు నిర్దేశించుకున్న పది సూత్రాలే ప్రగతికారక ఏపీకి శ్రీరామ రక్ష!!**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జూన్ 12న ఎన్డీఏ కూటమి పాలన ఏడాది పూర్తి చేసుకుంటున్న సందర్భంగా 'సుపరిపాలన-స్వర్ణాంధ్రప్రదేశ్' వేడుకలను నిర్వహించనుంది. ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఐఏఎస్ అధికారులతో ఈ కార్యక్రమం జరగనుంది. ఏడాది పాలనలో ప్రభుత్వం అమరావతి అభివృద్ధికి ప్రాధాన్యమిస్తోంది. మెగా డీఎస్సీపై తొలి సంతకం, ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం అమలు వంటి హామీలను నెరవేర్చింది. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం కల్పించనుంది. డిజిటల్ పాలనపై ప్రభుత్వం దృష్టి సారించింది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. జూన్ 12తో ఏపీలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పాలనకు ఏడాది పూర్తి అవుతుంది. ఈ నేపథ్యంలో వేడుకలు నిర్వహించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. సుపరిపాలన- స్వర్ణాంధ్రప్రదేశ్ పేరుతో వేడుకలు నిర్వహించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించింది. గురువారం (జూన్ 12) సాయంత్రం సుపరిపాలన- స్వర్ణాంధ్రప్రదేశ్ పేరుతో రాష్ట్ర స్థాయి వేడుకలు నిర్వహించనున్నారు. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేశారు. ఇందులో భాగంగా ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఐఏఎస్ అధికారులతో కార్యక్రమం నిర్వహించనున్నారు. ఇందుకోసం ఏర్పాట్లు చేయాల్సిందిగా సీఎస్ ఆదేశించారు.

మరోవైపు 2024 ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ, జనసేన, బీజేపీలతో కూడిన ఎన్డీఏ కూటమి ఘన విజయం సాధించి రాష్ట్రంలో అధికారంలోకి వచ్చింది. 175 స్థానాలకు 164 స్థానాలను కూటమి కైవసం చేసుకుంది.11 సీట్లకు పరిమితమైన వైసీపీ ప్రతిపక్ష హోదా కూడా దక్కించుకోలేకపోయింది. ఈ ఏడాది పాలనలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అమరావతిని రాజధానిగా కొనసాగిస్తూ.. అమరావతి అభివృద్ధి పనులకు తొలి ప్రాధాన్యం ఇచ్చింది. ఏ ఫర్ అమరావతి, పీ ఫర్ పోలవరం అంటూ తమ ప్రభుత్వం ప్రాధాన్యాలను సీఎం నారా చంద్రబాబు నాయుడు తొలినాళ్లలోనే క్లారిటీ ఇచ్చారు. అలాగే ఇచ్చిన హామీ మేరకు మెగా డీఎస్సీపై తొలి సంతకం చేసిన సీఎం చంద్రబాబు.. డీఎస్సీ పరీక్షలు కూడా నిర్వహించారు. సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం అమలు చేస్తున్నారు. అలాగే అన్నా క్యాంటీన్ల ఏర్పాటు, ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రతా పింఛన్ల పెంపు చేపట్టారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేశారు. జూన్ నెలలోనే తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ పథకాలను ప్రారంభించనున్నారు. అలాగే ఆగస్ట్ 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం హామీని కూడా కూటమి ప్రభుత్వం అమలు చేయనుంది.

**అట్టడుగు ప్రజల జీవితాల్లో వెలుగులు :** వైకాపా ఐదేళ్ల పాలనలో దగాపడ్డ మధ్యతరగతి, అట్టడుగు ప్రజల జీవితాల్లో వెలుగులు నింపడమే లక్ష్యంగా.. అన్ని వర్గాల జీవనాన్ని గుణాత్మకంగా మార్చే బృహత్తర లక్ష్యంతో విలక్షణ ప్రజా సంక్షేమపాలనకు శ్రీకారం చుట్టింది కూటమి. రాష్ట్ర ప్రజలు తనపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకోవడానికి చంద్రబాబు 15శాతం వృద్ధి రేటు లక్ష్యంగా ప్రణాళికలు సిద్ధం చేశారు. ఆధునికతను అందిపుచ్చుకొని అద్భుత వ్యూహంతో రెండంకెల వృద్ధి రేటు సాధించి నవ్యాంధ్రను ప్రగతిపథం బాట పట్టించటంలో కృతకృత్యులయ్యారు. ఏడాది పాలనలోనే రాష్ట్రం 8.21 శాతం వృద్ధి సాధించడమే అందుకు నిదర్శనం. సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనకు సీఎం చంద్రబాబు ఏపీలో అమలుచేసిన పాలసీలు, విధానాలు రాష్ట్రాభివృద్ధికి ఇతోధికంగా దోహదపడ్డాయి. 2023-24 (వైసీపీ హయాం)లో వృద్ధి రేటు 6.19 శాతమైతే.. 2024-25లో 8.21 శాతం సాధించి దేశంలోనే ఏపీని రెండోస్థానంలో నిలపడం వెనుక కూటమి కృషి లేదని ఎవరనగలరు. ఏడాది కాలంలో వృద్ధి రేటు పెంపు 2.02 శాతం. వ్యవసాయం, పరిశ్రమలు, సేవలు, ఇంధన రంగం సహా పలు విభాగాల్లో తీసుకొచ్చిన పాలనా సంస్కరణలు మెరుగైన ఫలితాలనిచ్చి.. రాష్ట్రాన్ని గాడిలోకి తెస్తున్నాయి. 2024-25లో రాష్ట్రం 8.21 శాతం వృద్ధిరేటుతో రూ.8.65 లక్షల కోట్ల జీఎస్డీపీని సాధించిందన్నది కేంద్రం తన నివేదికలో పొందుపర్చిన అంశం. ప్రస్తుత ధరల ప్రకారం 12.02 శాతం వృద్ధిరేటుతో రూ.15.93 లక్షల కోట్ల జీఎస్డీపీ నమోదు చేసుకుని 5వ స్థానంలో నిలిచింది. వ్యవసాయ, అనుబంధ రంగాల్లో 15.41 శాతం వృద్ధిరేటు నమోద్కెంది. వ్యవసాయ రంగంలో 22.98 శాతం, ఉద్యాన రంగంలో 21.29, పారిశ్రామిక రంగంలో 6.4, నిర్మాణ రంగంలో 10.28, ఉత్పాదక రంగంలో 15.18, సేవలు 11.82, విద్య,



ఆరోగ్యం 12.15, వాణిజ్యం, హోటళ్లు, ఇతర రంగాల్లో 11.58 శాతం వృద్ధి నమోద్కెంది. రియల్ ఎస్టేట్స్, ఇతర రంగాలు 11.22 శాతం నమోదు చేశాయి. 2024-25లో తలసరి ఆదాయంలో 11.89 శాతం వృద్ధి నమోద్కెంది. తలసరి రాబడి రూ.2,66,240కు చేరింది. ఇందులో రాష్ట్రం 3వ స్థానంలో నిలవగా, తమిళనాడు, కర్ణాటక మొదటి రెండు స్థానాల్లో ఉన్నాయి.

గత ఐదేళ్ల జగన్ పాలన రాష్ట్రానికి ఒక పీడకల. రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొలి ఐదేళ్లలో జరిగిన అభివృద్ధిని తర్వాత ఐదేళ్ల పాలన విధ్వంసానికి గురిచేసింది. రాష్ట్రంలో ఆర్థిక అరాచకం రాజ్యమేలింది. రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోయింది. సకల వ్యవస్థలు అస్తవ్యస్తమయ్యాయి. వీటిని సరిదిద్ది ప్రగతి రథాన్ని పట్టాలెక్కించడానికి కూటమి ప్రభుత్వానికి పెద్ద సవాల్గా మారింది. అందుకే %-%పునర్నిర్మాణంతో ఏపీని ఛాంపియన్గా నిలపాలన్న లక్ష్యంతో సీఎం చంద్రబాబు కాలంతో పోటీపడ్డారు. కేంద్ర సహకారంతో ఏపీని ప్రగతిపథాన నిలపడంపైనే దృష్టి పెట్టారు. కూటమి ఏడాది శ్రమ ఫలించిందన్న విషయాన్ని కేంద్ర గణాంకాలే చెబుతున్నాయి. 2024-25లో జీఎస్డీపీ వృద్ధిరేటులోనూ, తలసరి ఆదాయం పెరుగుదలలోనూ రాష్ట్రం గణనీయమైన వృద్ధి సాధించింది. 8.21 శాతం వృద్ధిరేటుతో దేశంలో ఏపీ రెండోస్థానంలో, తలసరి ఆదాయ వృద్ధిలో మూడోస్థానంలో నిలిచిందన్న విషయాన్ని కేంద్ర గణాంకాలే (మినిస్ట్రీ ఆఫ్ స్టాటస్టిక్స్ అండ్ ప్రోగ్రామ్ ఇంప్లిమెంటేషన్) చెబుతున్నాయి. సీఎం చంద్రబాబు నేతృత్వంలో ఏర్పడిన కూటమి ప్రభుత్వ పాలన ఈనెల 12నాటికి ఏడాది పూర్తవుతున్న సందర్భంగా ప్రభుత్వ పనితీరు విశ్లేషించినప్పుడు.. ప్రజాకాంక్షలను నెరవేరుస్తూ.. నమ్మకాన్ని నిలుపుకుంటూ ముందుకు సాగుతోందన్న సంతృప్తికర సమాధానాలే లభిస్తున్నాయి.

**ప్రభుత్వం సాధించిన విజయాలే నిదర్శనం! :** తొలి ఏడాదిలోనే ఎన్నో విజయాలు సాధించింది కూటమి ప్రభుత్వం. చంద్రబాబు గద్దెనెక్కే సమయానికి రాష్ట్రం ఆర్థిక సుడిగుండంలో చిక్కుకునివున్నా వెరవకుండా.. ఇచ్చిన మాటమేరకు పింఛను పథకంపై ముందడుగే వేశారు. అప్పటి వరకూ అమలవుతున్న రూ.3వేల పింఛనును ఒక్కసారిగా వెయ్యి పెంచి రూ.4 వేలను అందించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఏప్రిల్ నుంచే పెంపును వర్తింపజేసి.. జూల్కె 1న పింఛను కింద రూ.7 వేల చొప్పున ఇవ్వడంతోనే కూటమి సర్కారు ప్రజా నమ్మకాన్ని చూరగొంది. 2019లో అధికారంలోకి వచ్చిన జగన్ రూ.2వేల పింఛనును రూ.3వేలు చేయడానికి ఐదేళ్ల సమయం తీసుకున్నారు. అదీ.. దివ్యాంగులకు ఒక్క రూపాయి పెంచలేదు. దివ్యాంగులకిచ్చే రూ.3 వేల పింఛనును రూ.6 వేలకు పెంచి.. తీవ్ర అనారోగ్యంతో మంచానపడ్డవారికి రూ.5 వేల పింఛనును రూ.15 వేలు చేసిన ఘనత కూటమిదే. కిడ్నీ, కాలేయం, గుండె మార్పిడి చేసుకున్న వారికి, డయాలసిస్ స్టేజ్కాకుండా ఇంకా ముందున్న కిడ్నీ వ్యాధిగ్రస్తులకు పింఛను కింద అందే రూ.5 వేల మొత్తాన్ని రూ.10 వేలకు పెంచారు.

జగన్రెడ్డి సర్కారు పింఛను సంక్షేమం కోసం నెలకు రూ.1,939 కోట్లు వెచ్చిస్తే.. కూటమి సర్కారు ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పథకానికి నెలకు రూ.2,834 కోట్లు ఖర్చు చేస్తోంది. ఒక్క పింఛన్లకే ఏడాదికి రూ.34 వేల కోట్లు%ౌ% ఐదేళ్ళల్లో రూ.1.7 లక్షల కోట్లు ఖర్చు చేయనుంది.

**ది రైతులకు ఆర్థిక సాయం :** అన్నదాత సుఖీభవ పథకం కింద దాదాపుగా 55 లక్షలమంది రైతులకు ఆర్థిక సాయం అందిస్తోంది. పీఎం కిసాన్తో కలిపి ఏడాదికి మూడు విడతల్లో రూ.20 వేలు ఇచ్చేందుకు నిర్ణయం తీసుకుంది. బడికి వెళ్లే పిల్లలు ఎంతమంది ఉన్నా.. తల్లికి వందనం కింద ఒక్కొక్కరికీ ఏడాదికి రూ.15 వేల చొప్పున ఆర్థికసాయం ఈనెల నుంచే అందించనుంది. వ్యవసాయ ఉత్పత్తి ఖర్చులు తగ్గించి దిగుబడులు పెంచేందుకు అత్యాధునిక సేద్యం ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టింది. అంతర్జాతీయంగా వస్తోన్న సాంకేతిక మార్పులకు అనుగుణంగా ఏఐ ద్వారా ఆధునిక లాభసాటి సేద్యంవైపు రైతులను మళ్లిస్తోంది. ప్రకృతి వ్యవసాయానికి ప్రాధాన్యతనిచ్చి.. ఆరోగ్యకర సేద్యపు వాతావరణాన్ని ఆవిష్కరించే ప్రణాళికలు అమలు చేస్తోంది.

**గత ప్రభుత్వం పెట్టిన బకాయిలు చెల్లింపు :** నేక విభాగాలకు గత ప్రభుత్వం పెట్టిన బకాయిలు రూ.24 వేల కోట్లు కూటమి సర్కారు చెల్లించింది. పోలవరానికి కేంద్రంనుంచి రూ.12,157 కోట్లు సాధించింది. నిర్వాసితులకు రూ.1,000 కోట్లు చెల్లించింది. ప్రజా రాజధాని అమరావతి నిర్మాణాలకు కేంద్రం నుంచి రూ.15 వేల కోట్లు సాధించింది. విశాఖ స్టీల్ పరిరక్షణకు రూ.11 వేల కోట్లు, విశాఖ రైల్వే జోన్ ప్రధాన కార్యాలయానికి ప్రధాని శంకుస్థాపన, ఓర్వకల్లు పారిశ్రామికవాడకు రూ.2,786 కోట్లు, కొప్పర్తి పారిశ్రామికవాడకు రూ.2,137 కోట్లు కేంద్రంనుంచి సాధించడం విశేష ఫలితమే. హంద్రీనీవా విస్తరణకు రూ.3,800 కోట్లతో వేగంగా పనులు నిర్వహిస్తోంది. కర్నూలుకు హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు నిర్మాణాత్మక కృషి సలిపింది. ఐదు మెడికల్ కళాశాలల నిర్మాణానికి రూ.1,198.12 కోట్లు కేటాయించింది. ప్రతి ఇంటికి తాగునీరు అందించేందుకు జల జీవన్ మిషన్ పునరుద్ధరించింది. కర్నూల్లో 300 ఎకరాల్లో డ్రోన్ హబ్ ఏర్పాటు, 35వేల డ్రోన్ పైలట్లకు శిక్షణ లక్ష్యంగా పెట్టుకుంది. 2024-25లో రాష్ట్ర జీడీపీ రూ.16 లక్షల కోట్లకు చేరుకుంది. సుదీర్ఘ సముద్రతీరం, విశాల భూభాగం, పెట్టుబడులకి అనుమైన వాతావరణం, అందుబాటులో మానవ వనరులు.. అన్నిటికీతోడు రాష్ట్రాన్ని సమర్థంగా ముందుకు నడిపే నాయకుడు. వెరసి ముక్కోణపు వ్యూహంతో ఏపీ ముందడుగు వేసింది, వేస్తోంది. భవిష్యత్ అవసరాల్ని అందుకునే భారీ ప్రణాళికలు ఇప్పటికే ఉన్నాయి. స్వర్ణాంధ్రగా తనని తాను ఆవిష్కరించుకునే దిశగా ఆంధ్రప్రదేశ్ అడుగులేస్తోంది. మొత్తంమీద శిథిలంనుంచి శిఖరంవైపు సాగుతోన్న ప్రయాణం.. ఏడాది పాలనా కాలంలో స్పష్టంగా కనిపిస్తోంది!

**జోన్లుగా విభజించి ప్రాంతీయంగా అభివృద్ధి :** ఆంధ్రప్రదేశ్ను అమరావతి, తిరుపతి, కర్నూలు- ఓర్వకల్లు, గోదావరి జోన్లుగా విభజించి ప్రాంతీయంగా అభివృద్ధి చేయాలని, రాష్ట్రంలో అతిపెద్ద నగరమైన విశాఖపట్నాన్ని ఆర్థిక కేంద్రంగా అభివృద్ధి చేయడానికి మాస్టర్ ప్లాన్ సిద్ధం చేసింది ఏపీ సర్కారు. ప్రస్తుతం అమరావతిలో క్వాంటం వ్యాలీ, కర్నూలు- ఓర్వకల్లులో డ్రోన్ సిటీ, విశాఖపట్నంలో మెడిటెక్ జోన్లను అభివృద్ధి చేయాలని, వీటికితోడు విశాఖ-చెన్నై, హైదరాబాద్- బెంగళూరు, చెన్నై-బెంగళూరు ఇండస్ట్రియల్ కారిడార్లలో పారిశ్రామిక నగరాల అభివృద్ధికి శ్రీకారం చుడుతోంది. రాష్ట్రంలో అత్యధిక సంఖ్యలో బ్లూ, వైట్కాల్ జాబ్లు సృష్టించి ప్రత్యక్షంగా, పరోక్షంగా పనిచేసే వాతావరణాన్ని కల్పించే ప్రణాళికలు అమలు చేస్తోంది.

సౌర, పవన, బ్యాటరీ, గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ అమ్మోనియా, పంప్డ్ స్టోరేజీ ఉత్పత్తి ద్వారా రాష్ట్రాన్ని గ్రీన్ ఎనర్జీ హబ్ తయారుచేసే దిశగా ప్రయాణం సాగిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ రాష్ట్రంలో నవకల్పనలను ప్రోత్సహించి పరిశ్రమ- విద్యారంగం మధ్య అనుసంధానాన్ని ఏర్పాటు చేసి, వర్క్ ఫ్రం హోం విధానాన్ని ప్రోత్సహించాలని చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం కృషి చేస్తోంది. ప్రజాస్వామ్య ప్రభుత్వాలకు గుండెలుంటాయి కానీ హృదయం అరుదు. నేడు అటువంటి హృదయమున్న ప్రభుత్వం రాష్ట్రంలో పాలన సాగిస్తోంది. పీ%-%4తో నిరుపేద రహిత రాష్ట్రంగా ఏపీని తీర్చిదిద్దేందుకు చంద్రబాబు కంకణం కట్టుకున్నారు. 2047 విజన్ సాకారం కోసం సీఎం చంద్రబాబు నిర్దేశించుకున్న పది సూత్రాలే శ్రీరామ రక్ష!



### అన్న క్యాంటీన్లను పునరుద్ధరించి

ఏదోడి నోటిదగ్గర కూడు లాగేసి.. జగన్ నిలిపేసిన అన్న క్యాంటీన్లను కూటమి అధికారంలోకి రాగానే పునరుద్ధరించింది. 204 అన్న కాంటీన్లను నెలకొల్పి.. సగటున రోజుకు 3 లక్షల మంది ఆకలి తీరుస్తోంది. దీపం-2 పథకం ప్రారంభించి 2025 మార్చినాటికి తొలి విడతగా 1.15 కోట్లమందికి ఉచిత సిలిండర్ అందించింది. ఏడాదికి 3 ఉచిత సిలిండర్లకు రూ.2,684 కోట్ల వ్యయం కాగా.. ఐదేళ్లలో మొత్తం ప్రభుత్వంపై రూ.13,423 కోట్ల భారం పడనుంది. మూడో విడతనుంచి సిలిండర్కి అయ్యే సొమ్మును ముందుగానే లబ్ధిదారుల ఖాతాలో జమ చేయనుంది. 16,347 ఉపాధ్యాయ నియామకాలకు డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసింది కూటమి. జగన్ ఐదేళ్ల పాలనాకాలంలో ఒక్క డీఎస్సీ నిర్వహించలేదన్నది అక్షర సత్యం. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఉపాధి రంగానికి ఊతమిచ్చేలా ఉచిత ఇసుక విధానాన్ని అమలు చేసింది. 20 లక్షల ఉద్యోగాల కల్పనకు మార్గాలు సిద్ధం చేస్తోంది. 6,100 పోలీస్ ఉద్యోగాల రిక్రూట్మెంట్కు చర్యలు తీసుకుంది. రూ.9.4 లక్షల కోట్లు పెట్టుబడులు ద్వారా 6 లక్షల మందికి ఉద్యోగావకాశాలు కల్పించేందుకు రంగం సిద్ధం చేస్తోంది. ల్యాండ్ టైటిలింగ్ యాక్టు రద్దు చేసి ప్రజల ఆస్తులకు రక్షణ కల్పించింది. సబ్ప్లాన్ నిధులను మళ్ళించకుండా.. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీల స్వయం ఉపాధి పథకాలకు వెచ్చిస్తోంది. సుప్రీం కోర్టు తీర్పు మేరకు ఎస్సీ వర్గీకరణ అమలుకు రంగం సిద్ధం చేసింది. ఇంటర్ విద్యార్థులకు తిరిగి మధ్యాహ్న భోజనం ప్రారంభించింది. గంజాయి, డ్రగ్స్, ల్యాండ్, శాండ్, వైన్, మైన్ మాఫియాలపై ఉక్కుపాదం మోపింది. గుంతలమయమైన 20 వేల కి.మీ రోడ్ల మరమ్మత్తులు చేసింది. వీటితోపాటు, సీసీ, బీటీ, రాష్ట్ర రహదారులు 7వేల కి.మీ నిర్మిస్తోంది. ఒకేరోజు 13,326 పంచాయతీల్లో గ్రామ సభలు నిర్వహించి రికార్డు సృష్టించింది. 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.1,987 కోట్లు పంచాయతీలకు విడుదల చేసింది.



# ఆస్ట్రేలియా మీడియాకు అంత 'కంగారూ' ఎందుకో



భారత్, ఇంగ్లండ్ మధ్య అయిదు టెస్టు మ్యాచ్ల సిరీస్ జూన్ 20 నుంచి ప్రారంభం కానుంది. అలాగే నేడు (బుధవారం) లార్డ్స్లో ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా మధ్య వరల్డ్ టెస్ట్ ఛాంపియన్ షిప్ ఫైనల్ పోరు జరగనుంది. అయితే కొన్నిరోజుల క్రితం ఆస్ట్రేలియా క్రికెట్ జట్టుకు లార్డ్స్ మైదానంలో ప్రాక్టీస్ కోసం అనుమతి లభించలేదు. దీనికి గల కచ్చితమైన కారణం ఏంటో తెలియనప్పటికీ.. ఇంగ్లండ్ టూర్లో ఉన్న భారత జట్టు కూడా అదే మైదానంలో ముందునుంచే ప్రాక్టీస్ సెషన్లో ఉందని తెలుస్తోంది. నిర్వాహకుల సమాచార లోపంతో కంగారూ జట్టుకు ఇబ్బంది తలెత్తితే.. ఆస్ట్రేలియన్ మీడియా మాత్రం టీమ్ఇండియాపై తమ అక్కసు వెల్లగక్కింది. తమ టీమ్కు లార్డ్స్లో ప్రవేశం లభించకపోవడానికి ముమ్మాటికీ భారతజట్టే కారణమంటూ నిరాధార ఆరోపణలు చేసింది. 'ఆస్ట్రేలియా జట్టు ఖర్చుతో టీమ్ఇండియా లార్డ్స్లో ప్రాక్టీస్ చేస్తోంది' అంటూ విద్వేషపూరిత కథనాలు ప్రచురించింది. అయితే, కంగారూ జట్టుకు మొదట అనుమతి లభించనప్పటికీ ఆదివారం నుంచే లార్డ్స్ మైదానంలో ఆసీస్ ఆటగాళ్లు ప్రాక్టీస్ చేసుకోగలిగారు.

'ఈ ఉదయం స్టేడియం ఉత్తమ వెర్షన్ ఇదే అని నేను భావిస్తున్నాను. చుట్టూ ఎవరూ లేరు. ఇది చాలా బాగుంది. ఈసారి నాగరికంగా సాగుతుందని నేను కచ్చితంగా అనుకుంటున్నాను' అని ఆసీస్ కెప్టెన్ కమ్మిన్స్ సైతం వివక్షాపూరిత వ్యాఖ్యలు చేశాడు. అలాగే అతడు ఇంగ్లండ్ టీమ్ను టార్గెట్ చేస్తూ కూడా మాట్లాడాడు. 'గతంలో యాషెస్ సిరీస్ మధ్యలో పరిస్థితులు చాలా వేడెక్కాయి. వారిలో చాలామంది పాఠం నేర్చుకుని ఉంటారని నేను భావిస్తున్నాను. ఈసారి వారు చాలా మర్యాదగా ఉంటారని నేను కచ్చితంగా అనుకుంటున్నాను' అని కమ్మిన్స్ అన్నాడు.

# డబ్ల్యూటీసీ ఫైనల్.. ఆసీస్‌కు వరుస షాక్‌లు ఇస్తున్న సఫారీలు



లార్డ్స్: దక్షిణాఫ్రికాతో జరుగుతున్న డబ్ల్యూటీసీ ఫైనల్ ఆస్ట్రేలియా కష్టాల్లో పడింది. టాస్ ఓడి బ్యాటింగ్కు దిగిన కంగారూలకు సఫారీలు వరుస షాక్లు ఇస్తున్నారు. మ్యాచ్ మొదలైన కాసేపటికే కగిసో రబాడ ఒకే ఓవర్లో ఉస్మాన్ ఖవాజా (0), కామెరూన్ గ్రీన్ (4)ను ఔట్ చేశాడు. వీరిద్దరూ స్లిప్లో క్యాచ్ ఇచ్చి వెనుదిరిగారు. మార్నస్ లబుషేన్ (17బీ 56 బంతుల్లో), ట్రావిస్ హెడ్ (11)ని మార్కో యాన్సెన్ స్వల్ప వ్యవధిలో పెవిలియన్కు పంపాడు. హెడ్ ఔటైన తర్వాత భోజన విరామం ప్రకటించారు. లంచ్ సమయానికి ఆసీస్ 67/4తో ఉంది. స్టీవ్ స్మిత్ (26లిబీ 51 బంతుల్లో) క్రీజులో ఉన్నాడు. మరికాసేపట్లో మూడో ప్రపంచ టెస్టు ఛాంపియన్షిప్ (డబ్ల్యూటీసీ) ఫైనల్ మ్యాచ్ ప్రారంభంకానుంది. తుది పోరులో సౌతాఫ్రికా, ఆస్ట్రేలియా తలపడుతున్నాయి. ప్రతిష్ఠాత్మక లార్డ్స్ మైదానం ఈ మ్యాచ్కు వేదిక. టాస్ గెలిచిన సౌతాఫ్రికా బౌలింగ్ ఎంచుకుంది. మరోసారి టెస్టుల్లో ప్రపంచ ఛాంపియన్గా నిలవాలని ఆసీస్ పట్టుదలతో ఉంది. మరోవైపు, తొలి ఐసీసీ ప్రపంచ ట్రోఫీ సాధించడానికి వచ్చిన అవకాశాన్ని ఈసారి వదలకూడదని దక్షిణాఫ్రికా భావిస్తోంది. బలమైన జట్టు, పైగా ఐసీసీ టోర్నీల్లో తిరుగులేని రికార్డు ఉన్న ఆస్ట్రేలియాను ఓడించి దక్షిణాఫ్రికా విజేతగా నిలవడం తేలికేం కాదు. కానీ సమతూకంతో కనిపిస్తున్న ఆ జట్టు.. ఉత్తమ ప్రదర్శన చేయగలిగితే విజయం అసాధ్యమేమీ కాదు.

ఆస్ట్రేలియా: ఉస్మాన్ ఖవాజా, మార్నస్ లబుషేన్, కామెరూన్ గ్రీన్, స్టీవ్ స్మిత్, హెడ్, వెబ్స్టర్, అలెక్స్ కేరీ (వికెట్ కీపర్), పాట్ కమిన్స్ (కెప్టెన్), మిచెల్ స్టార్క్, జోష్ హేజిల్వుడ్, నాథన్ లైయన్. దక్షిణాఫ్రికా: ఐడెన్ మార్క్రమ్, ర్యాన్ రికిల్టన్, వియాన్ ముల్డర్, తెంబా బవుమా (కెప్టెన్), ట్రిస్టన్ స్టబ్స్, బెడింగ్హమ్, కైల్ వెరీన్ (వికెట్ కీపర్), మార్కో యాన్సెన్, కేశవ్ మహరాజ్, కగిసో రబాడ, లుంగి ఎంగిడి.

# ఐసీసీ మహిళల వన్డే ర్యాంకింగ్స్..

## రెండో స్థానంలో కొనసాగుతున్న స్మృతి మంధాన



ఐసీసీ మహిళల వన్డే ర్యాంకింగ్స్లో భారత బ్యాటర్ స్మృతి మంధాన రెండో స్థానంలో కొనసాగుతున్నారు. ఇంగ్లండ్ వికెట్ కీపర్, బ్యాటర్ అమీ జోన్స్ తాజాగా ఐసీసీ మహిళల ర్యాంకింగ్స్లో సత్తా చాటారు. వెస్టిండీస్తో జరిగిన మూడు మ్యాచ్ల సిరీస్లో మొదటి వన్డేలో ఆమె సంచలనాత్మక సెంచరీ సాధించారు. ఈ ప్రదర్శన తర్వాత, జోన్స్ మూడు స్థానాలు ఎగబాకి ఐసీసీ మహిళల వన్డే బ్యాటింగ్ ర్యాంకింగ్స్లో ఏడో స్థానానికి చేరుకున్నారు. అంతటితో ఆమె ఆగిపోలేదు. రెండో వన్డేలోనూ 98 బంతుల్లో 129 పరుగులు సాధించారు. ఈ అత్యుత్తమ ప్రదర్శనతో ఆమె ప్రస్తుతం 689 రేటింగ్ పాయింట్లతో నాలుగో స్థానంలో ఉన్నారు.

738 పాయింట్లతో లారా వోల్వార్డ్ మొదటి స్థానంలో, 727 పాయింట్లతో స్మృతి మంధాన రెండో స్థానంలో, 719 పాయింట్లతో నటాలీ స్కైవర్-బ్రంట్ మూడో స్థానంలో కొనసాగుతున్నారు. ప్రస్తుతం అద్భుతమైన ఆటతీరు ప్రదర్శిస్తున్న జోన్స్ ర్యాంకింగ్లో మరింత దూసుకుపోయే అవకాశం ఉంది. త్వరలో జరగనున్న భారత పర్యటనలో ఆమె.. ర్యాంకింగ్స్లో తన స్థానాన్ని మరింత మెరుగుపరుచుకునే అవకాశం ఉంది.

# ఇలవేనిల్‌కు కాంస్యం



మ్యూనిచ్: షూటింగ్ ప్రపంచకప్లో భారత్ బోణీ కొట్టింది. మంగళవారం మహిళల 10 మీటర్ల ఎయిర్ రైఫిల్లో ఇలవేనిల్ వలరివాన్ కాంస్యంతో మెరిసింది. ఫైనల్లో ఆమె 231.2 పాయింట్లతో మూడో స్థానంలో నిలిచింది. వాంగ్ జిఫీయ్ (252.7) స్వర్ణం, వాన్ యుంజి (కొరియా, 252.6) రజతం సొంతం చేసుకున్నారు. ఆఖరి పోరులో తొలి 12 షాట్ల తర్వాత ఇలవేనిల్ 127.2 పాయింట్లతో అగ్రస్థానంలో నిలిచింది. తర్వాత తడబడి మూడో స్థానానికి పరిమితమైంది. క్వాలిఫికేషన్లో ఈ భారత అమ్మాయి 635.9 పాయింట్లతో రెండో స్థానాన్ని దక్కించుకుంది. ఇదే విభాగంలో రమ్య జిందాల్ (632.6), అనన్య నాయుడు (632.4).. వరుసగా 13, 15వ స్థానాల్లో నిలిచారు. 10 మీటర్ల ఎయిర్పిస్టల్లో వరుణ్ తోమర్ (160.3) ఆరో స్థానంతో సరిపెట్టుకున్నాడు. మహిళల 25 మీటర్ల పిస్టల్ క్వాలిఫికేషన్లో హైదరాబాదీ షూటర్ ఇషా సింగ్ (294 పాయింట్లు) నాలుగో స్థానంలో నిలిచింది. స్టార్ షూటర్ మనకు బాకర్ (290), సిమ్రన్ప్రీత్ కౌర్ (288).. 12, 19వ స్థానాలు దక్కించుకున్నారు. పురుషుల్లో నిశాంత్ రావత్ ((582) అయిదో స్థానంలో నిలిచాడు. 25 మీటర్ల పిస్టల్ విభాగంలో బుధవారం ర్యాపిడ్ ఫైర్ రౌండ్, ఫైనల్ జరుగుతాయి.

# మెకంతోష్ రికార్డుల వేట

## నాలుగు రోజుల్లో మూడు ప్రపంచ రికార్డులు బద్దలు




విక్టోరియా (కెనడా): కెనడా స్టార్ స్విమ్మర్ సమ్మర్ మెకంతోష్ పూల్లో అదరగొడుతోంది. నాలుగు రోజుల వ్యవధిలో ఆమె మూడు ప్రపంచ రికార్డులు సృష్టించింది. కెనడా స్విమ్మింగ్ ట్రయల్స్లో 200 మీటర్ల వ్యక్తిగత మెడ్లేలో మెకంతోష్ 2 నిమిషాల 5.7 సెకన్లలో లక్ష్యాన్ని చేరి అగ్రస్థానంలో నిలిచింది. ఈ క్రమంలో కటింకా హొజు (హంగేరి, 2 నిమిషాల 6.12 సె) రికార్డును బద్దలు కొట్టింది. ఆదివారం 800 మీటర్ల ఫ్రీస్టైల్లో మెకంతోష్ 8 నిమిషాల 5.07 సెకన్లలో రేసు పూర్తి చేసి స్వర్ణం గెలిచింది. అమెరికా తార కేథీ లెడెకి (8 నిమిషాల 4.12 సె) ఆమె రికార్డును అధిగమించింది. శనివారం 400 మీటర్ల ఫ్రీస్టైల్లో మెకంతోష్ (3 నిమిషాల 54.18 సెకన్లు) కొత్త ప్రపంచ రికార్డు నమోదు చేసింది. అరియాన్ టిట్మస్ (ఆస్ట్రేలియా, 3 నిమిషాల 55.38 సె)ను దాటింది. గతేడాది పారిస్ ఒలింపిక్స్లో మెకంతోష్ 400, 200 మీటర్ల వ్యక్తిగత మెడ్లే, 200 మీటర్ల బటర్ఫ్లైలో స్వర్ణాలు నెగ్గింది. 400 మీటర్ల ఫ్రీస్టైల్లో రజతం సాధించింది.

# మెగా157 రెండవ షెడ్యూల్ ప్రారంభం

మెగాస్టార్ చిరంజీవి, బ్లాక్ బస్టర్ హిట్ మెషిన్ అనిల్ రావిపూడి దర్శకత్వంలో మెగా157తో అలరించబోతున్నారు. షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి, సుష్మిత కొణిదెల గోల్డ్ బాక్స్ ఎంటర్‌టైన్మెంట్స్ నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని శ్రీమతి అర్చన సమర్పిస్తున్నారు. ఈ చిత్రంలో చిరంజీవి సరసన నయనతార కథానాయికగా నటిస్తోంది. హైదరాబాద్‌లో మొదటి షెడ్యూల్‌ను ఇప్పటికే ముగించింది టీమ్. ఈ షెడ్యూల్ లో చిరంజీవి పాల్గొన్నారు. రషెస్ అద్భుతంగా ఉన్నాయి. 1990, 2000లలో చిరంజీవి గోల్డెన్ ఎరాలో కనిపించిన వింటేజ్ మెగాస్టార్ కామెడీ టైమింగ్‌ను ఈసారి మళ్లీ చూపించబోతున్నారు. ఇది అభిమానులకు ఒక విజువల్ ట్రీట్. మెగా157 రెండవ షెడ్యూల్ ముస్సోరీలోని బ్యూటీఫుల్ హిల్ స్టేషన్‌లో ప్రారంభమవుతుంది. ఈ 10 రోజుల షెడ్యూల్‌లో మెగాస్టార్ చిరంజీవి, నయనతార, వీటీవీ గణేష్, తదితరులు ప్రధాన తారాగణం పాల్గొంటారు. చిత్ర బృందం కొన్ని కీలకమైన, వినోదాత్మక సన్నివేశాలను చిత్రీకరిస్తుంది. సైరా నరసింహారెడ్డి, గాడ్‌ఫాదర్ తర్వాత నయనతార చిరుతో కలిసి మూడోసారి నటించనుంది. మెగాస్టార్ చిరంజీవి ఒక స్కూల్ గ్రౌండ్ లో టేబుల్ మీద కూర్చొని వుండగా, పిల్లలు తనవైపు పరుగెత్తుకుంటూ వస్తుండగా ఆయన థంబ్స్ అప్ ఇస్తూ ప్రజెంట్ చేసిన ఒక వీడియోను మేకర్స్ విడుదల చేశారు. ఈ విజువల్ చాలా ప్లజెంట్ గా వుంది. భీమ్స్ సిసిరోలియో అద్భుతమైన సంగీతం మరింత జాయ్ ని యాడ్ చేసింది. ఈ వీడియోలో చిరంజీవి చరిస్మాటిక్ ప్రజెన్స్ కట్టిపడేసింది. ఇటీవల వచ్చిన ఫెస్టివల్ఎంటర్‌టైనర్ 'సంక్రాంతికి వస్తున్నాం' తో బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ అందుకున్న దర్శకుడు అనిల్ రావిపూడి, తన ట్రేడ్‌మార్క్, క్రియేట్ ప్రమోషన్స్ తో మెగా157పై ఇప్పటికే ఉత్సాహాన్ని రేకెత్తిస్తున్నారు.



## సూర్య, వెంకీ అట్లూరి కాంబో స్టార్ట్

వైవిధ్యమైన పాత్రలు, చిత్రాలతో వివిధ భాషల ప్రేక్షకులకు చేరువైన తమిళ అగ్ర కథానాయకుడు సూర్య, తన తదుపరి చిత్రాన్ని ప్రముఖ దర్శకుడు వెంకీ అట్లూరి దర్శకత్వంలో చేస్తున్నారు. సూర్య 46వ చిత్రంగా రూపొందుతోన్న ఈ ప్రాజెక్ట్ ను ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తోంది. ఇటీవల హైదరాబాద్‌లో పూజా కార్యక్రమాలతో ఘనంగా ప్రారంభమైంది. ఈ ప్రతిష్టాత్మక ద్విభాషా చిత్ర షూటింగ్‌ను నేడు ప్రారంభించారు. ప్రతిభావంతులు సూర్య, వెంకీ అట్లూరి మొదటి సారి చేతులు కలపడంతో.. కేవలం ప్రకటనతోనే తెలుగు, తమిళ చిత్ర పరిశ్రమలలో భారీ అంచనాలు ఏర్పడ్డాయి. ఈ సినిమా ఎప్పుడెప్పుడు మొదలవుతుందా అని అందరూ ఎంతో ఉత్సాహంగా ఎదురుచూస్తున్నారు. అందరి ఉత్సాహాన్ని రెట్టింపు చేస్తూ చిత్రీకరణ ప్రారంభమైంది. ఈ సందర్భంగా "వేడుక, భావోద్వేగం మరియు వినోదం వైపు తొలి అడుగు" అంటూ సూర్య ముందుకి అడుగు వేస్తున్న అద్భుతమైన పోస్టర్ ను చిత్ర బృందం పంచుకుంది. తమిళ కథానాయకుడు అయినప్పటికీ పలు సంవత్సరాల నుంచి తెలుగు ప్రేక్షకుల ప్రేమను కూడా పొందుతున్న సూర్య.. ఇప్పుడు సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ ప్రొడక్షన్ నెం.33 తో తమిళ మరియు తెలుగు అభిమానులను మరింతగా అలరించడానికి సిద్ధమవుతున్నారు. మొదటి నుంచి పాత్రల ఎంపికలో వైవిధ్యం చూపిస్తూ, ఎప్పటికప్పుడు సృజనాత్మక సరిహద్దులను చెరిపేస్తున్న సూర్య.. ఇప్పుడు 'సూర్య 46'తో మరో వైవిధ్యభరితమైన చిత్రాన్ని అందించబోతున్నారు.



## 'కుబేర' నుంచి రష్మిక మందన్న థర్డ్ సింగిల్

ధనుష్, నాగార్జున, శేఖర్ కమ్ముల 'కుబేర' సినిమా ప్రమోషన్స్ పాన్-ఇండియా స్థాయిలో జరుగుతున్నాయి. మూవీ టీం వివిధ నగరాల్లో పర్యటిస్తూ ప్రేక్షకులను అలరిస్తు న్నారు. ప్రమోషన్లలో భాగంగా, ఈ సినిమా నుండి థర్డ్ సింగిల్ పీ పీ డుమ్ డుమ్ నిన్న ముంబైలో గ్రాండ్ గా లాంచ్ చేశారు. ఈ ట్రాక్‌ను అఫీషియల్ గా పబ్లిక్ కి రిలీజ్ చేశారు. రాక్‌స్టార్ దేవి శ్రీ ప్రసాద్ పెప్పీ బీట్స్ తో ఈ ట్రాక్‌ను అద్భుతంగా కంపోజ్ చేశారు. ఈ కంపోజిషన్ సింగిల్ లైఫ్ ని ప్రజెంట్ చేస్తోంది. ఈ పాట రష్మిక మందన్న పాత్ర చుట్టూ చిత్రీకరించారు. ఆమె గర్ల్స్ హాస్టల్‌లో తన గ్యాంగ్‌తో కలిసి 'సింగిల్‌గా ఉండటమే హాయిగా జీవించడానికే మార్గం' అనే సందేశాన్ని చెప్పడం అలరించింది.

చైతన్య పింగళి రాసిన సాహిత్యం అద్భుతంగా వుంది. ఇంద్రావతి చౌహాన్ తన వాయిస్‌తో పాటకు జీవం పోసింది. రష్మిక తన పాత్రలో ఒదిగిపోయింది. పెళ్లికి ఒత్తిడి చేసేవారి మాటలతో ప్రభావితం కాకుండా ఉండే ప్రతి అమ్మాయి స్ఫూర్తిని ప్రజెంట్ చేసింది. కుబేరలో ప్రతి పాట డిఫరెంట్ గా ఉంటూ కథ నేపథ్యాన్ని అద్భుతంగా ప్రజెంట్ చేస్తోంది. దేవీ శ్రీ ప్రసాద్ సూపర్ హిట్ ఆల్బం అందించారు. ఈ చిత్రానికి తగిన భావోద్వేగాలు, జోనర్‌కు తగ్గట్టు పాటలు రూపొందించి, కథను నెక్స్ట్ లెవల్ కు తీసుకెళ్లేలా చేశారు.



## 'వార్ 2' కోసం మ్యాన్ ఆఫ్ మాసెస్ డబ్బింగ్



అయాన్ ముఖర్జీ దర్శకత్వంతో యష్ రాజ్ ఫిల్మ్స్ నిర్మిస్తున్న ప్రతిష్టాత్మక చిత్రం 'వార్ 2'. ఈ మూవీని ఆగస్ట్ 14న గ్రాండ్‌గా రిలీజ్ చేయబోతోన్నారు. ఇక ఈ ఏడాదిలో అందరూ ఎదురుచూస్తున్న మోస్ట్ అవైటెడ్ ప్రాజెక్ట్‌ల్లో 'వార్ 2' మొదటి స్థానంలో నిలుస్తుంది. ఈ భారీ పాన్-ఇండియా యాక్షన్ దృశ్యాన్ని చూసేందుకు మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్, బాలీవుడ్ స్టార్ హీరో హృతిక్ రోషన్ ఫ్యాన్స్ ఎంతో ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు. ఎన్టీఆర్ బర్త్ డే సందర్భంగా రిలీజ్ చేసిన 'వార్ 2' టీజర్ దేశ వ్యాప్తంగా సంచలనంగా మారింది. ఈ టీజర్ ఒక్కసారిగా సినిమా మీద అంచనాల్ని పెంచేసింది. ఇక తాజాగా వార్ 2 డబ్బింగ్ పనుల్ని షురూ చేశారు. ప్రస్తుతం ఎన్టీఆర్ ఈ మూవీ కోసం డబ్బింగ్ చెప్పేస్తున్నారు. ఈ మేరకు రిలీజ్ చేసిన వీడియో అందరినీ ఆకట్టుకుంటోంది. ఆదిత్య చోప్రా నిర్మిస్తున్న ఈ 'వార్ 2' వైఆర్ఎఫ్ స్పై యూనివర్స్ ఫ్రాంచైజీలో ఆరవ భాగంగా రాబోతోంది. 'వార్ 2'లో హృతిక్ రోషన్, ఎన్టీఆర్, కియారా అద్వానీలు ప్రధాన పాత్రలను పోషిస్తున్న సంగతి తెలిసిందే. ఈ చిత్రంతో అడ్రినలిన్-పంపింగ్ సినిమాటిక్ ఎక్స్‌పీరియెన్స్ ఇవ్వబోతోన్నారు. ఈ చిత్రం ఆగస్టు 14, 2025న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రానుంది.

## "పా పా" ట్రైలర్ లాంచ్

కవిన్, అపర్ణా దాస్ జంటగా నటించిన తమిళ బ్లాక్ బస్టర్ మూవీ "డాడా" తెలుగు ప్రేక్షకుల ముందుకు "పా పా" పేరుతో వస్తోంది. ఈ చిత్రానికి గణేష్ కె బాబు దర్శకత్వం వహించారు. "పా పా" చిత్రాన్ని జేకే ఎంటర్‌టైన్ మెంట్స్ బ్యానర్ పై నిర్మాత నీరజ కోట తెలుగు ఆడియెన్స్ ముందుకు తీసుకొస్తున్నారు. ఈ నెల 13న ఈ



సినిమా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. నటసింహం బాలకృష్ణ పుట్టినరోజు సందర్భంగా "పా పా" చిత్ర ట్రైలర్ ను ప్రముఖ దర్శకులు ఎ. కోదండరామిరెడ్డి, బి. గోపాల్ చేతుల మీదుగా రిలీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో దర్శకుడు ఎ. కోదండరామిరెడ్డి మాట్లాడుతూ - ఇప్పుడే "పా పా" మూవీ ట్రైలర్ చూశాను. చాలా బాగుంది. ఈ చిత్రంలో హీరో హీరోయిన్స్ తో పాటు వారి బాబు పాత్రకు చాలా ఇంపార్టెన్స్ ఉన్నట్లు తెలుస్తోంది. మంచి ఎమోషనల్ ఫ్యామిలీ మూవీగా ప్రేక్షకుల్ని ఈ సినిమా ఆకట్టుకోవాలి. కొత్త ప్రొడ్యూసర్ నీరజ కోటకి "పా పా" చిత్రంతో ఘన విజయం దక్కాలి. సురేష్ కొండేటి ఏ సినిమా సక్సెస్ అవుతుందో బాగా గెస్ చేయగలడు. బర్త్ డే జరుపుకుంటున్న బాలకృష్ణకి శుభాకాంక్షలు చెబుతున్నాం. అఖండ 2 టీజర్ చూశాను. ఫ్యాన్స్ కు పండగ అప్పుడే మొదలైన ఫీలింగ్ కలిగింది. అన్నారు. దర్శకుడు బి.గోపాల్ మాట్లాడుతూ - మా సురేష్ కొండేటి ఎన్నో తమిళ మూవీస్ ను తెలుగులోకి తీసుకొచ్చారు. బడ్జెట్ లో చేసిన తమిళ చిత్రాలు కూడా తెలుగులో మంచి వసూళ్లు చేసిన సందర్భాలు ఉన్నాయి. "డా డా " సినిమా తమిళంలో 42 కోట్ల రూపాయలు వసూలు చేసింది. అలాగే తెలుగులో "పా పా" పేరుతో ఈ సినిమా రిలీజ్ అవుతోంది. సాంగ్స్ బాగున్నాయి, ట్రైలర్ ఆకట్టుకుంది. ఎమోషన్స్, ఫ్యామిలీ డ్రామా బాగున్నాయి. ఈ సినిమా మంచి విజయం సాధించి నిర్మాత నీరజ కోట గారికి పేరు, డబ్బు తీసుకురావాలని కోరుకుంటున్నా. మా నటసింహం బాలకృష్ణకి పుట్టినరోజు శుభాకాంక్షలు అన్నారు.

## ప్రముఖ దర్శకుడు ఆకస్మిక మృతి

తెలుగు చలనచిత్ర పరిశ్రమలో విషాదం నెలకొంది. ప్రముఖ దర్శకుడు, మాటల రచయిత ఏఎస్ రవికుమార్ చౌదరి కన్నుమూశారు. గుండెపోటుతో తుదిశ్వాస విడిచారు. ఆయన స్వస్థలం గుంటూరు. కార్డియాక్ అరెస్ట్ కారణంగా ఆయన మరణించినట్లు తెలుస్తోంది. 1995లో విడుదలైన అమ్మదొంగ సినిమాతో ఆయన టాలీవుడ్ లో అడుగు పెట్టారు. ఆ సినిమా దర్శకుడు సాగర్ వద్ద అసిస్టెంట్‌గా చేరారు. 2004లో యజ్ఞం సినిమాతో గోపీచంద్ ను హీరోగా తెలుగు తెరకు పరిచయం చేశారు. అప్పటివరకు విలన్ పాత్రల్లో నటించిన గోపీచంద్‌కు హీరోగా ఈ మూవీ బ్రేక్ ఇచ్చింది. దర్శకుడిగా రవికుమార్ చౌదరికీ ఇదే తొలి చిత్రం. రెండో ప్రయత్నంలోనే నందమూరి బాలకృష్ణ సినిమాకు దర్శకత్వం వహించే అవకాశం లభించింది. వీరభద్ర సినిమాకు దర్శకత్వం వహించారుగానీ అది డిజాస్టర్‌గా నిలిచింది. బాలయ్య నటించిన సినిమాల్లో బిగ్గెస్ట్ ఫ్లాప్ మూవీల్లో అదీ ఒకటి. ద్వితీయ విఘ్నం నుంచి తప్పించుకోలేక పోయారు. ఆ తరువాత నితిన్‌తో అటాడిస్తా సినిమా తీసినా దాని ఫలితం కూడా అంతంత మాత్రమే. ఆ తరువాత సినిమాల నుంచి బ్రేక్ తీసుకున్నారు. 2014లో పిల్లా నువ్వు లేని జీవితం సినిమాతో రీఎంట్రీ ఇచ్చారు. ఇది యావరేజ్‌గా నిలిచింది. దాని తరువాత మళ్లీ- గోపీచంద్ తో సౌఖ్యం సినిమా తీశారు. అది ఫ్లాప్ కావడంతో ఇక దాదాపుగా చిత్ర పరిశ్రమకు దూరం అయ్యారు.



# దిశా డార్క్ సీక్రెట్స్



**టాప్ మోడల్ కం నటి దిశా పటానీ పరిచయం అవసరం లేదు. ఈ భామ మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ సరసన లోఫర్ చిత్రంతో టాలీవుడ్ కి పరిచయమైంది. ఇటీవలే పాన్ ఇండియా బ్లాక్ బస్టర్ 'కల్కి 2898 ఏడి' చిత్రంలో ప్రభాస్ సరసన కనిపించింది. అటు బాలీవుడ్ లో భారీ చిత్రాల్లో నటించింది. దురదృష్టవశాత్తూ బాలీవుడ్ లో ఈ భామ ఆశించిన రేంజుకు ఎదగలేకపోయింది. అయినా నటిగా దిశా కెరీర్ కి వచ్చిన సమస్య లేదు. అలాగే దిశాకు సోషల్ మీడియా ఫాలోయింగ్ భారీ ఆదాయం తెచ్చిపెడుతోంది.**

దిశా నిరంతర ఫోటోషూట్లు ఇంటర్నెట్ లో హాట్ టాపిక్. ఇప్పుడు అలాంటి ఒక ఫోటోషూట్ ని దిశా ఇన్ స్టాలో షేర్ చేసింది. డార్క్ బ్యాక్ డ్రాప్‌లో యూనిక్ ఫోటోషూట్ ఇది. దిశా తన అందాలను రివీల్ చేసే బికినీ టాప్ ధరించింది. దానిని లూజ్ బ్లేజర్‌తో కవర్ చేసింది. అయితే ఇదంతా చీకటిలో ఫోటోషూట్ కాబట్టి రొటీన్ కి భిన్నంగా కనిపిస్తోంది. బోల్డ్ అండ్ యూనిక్ ఫోటోషూట్లు దిశాకు కొత్తేమీ కాదు కానీ, ఈసారి డార్క్ షేడ్ ఫ్రెష్ ఫీల్ కలిగిస్తోందని నెటిజనులు వ్యాఖ్యానిస్తున్నారు. దిశా డార్క్ సీక్రెట్స్ బయటపడ్డాయంటూ కొందరు కామెంట్ చేస్తున్నారు. ప్రస్తుతం ఈ ఫోటోగ్రాఫ్ ఇంటర్నెట్ లో వైరల్ గా మారుతోంది. వృత్తిపరంగా చూస్తే, దిశా పటానీ తన నటనా జీవితాన్ని తెలుగు చిత్రం లోఫర్‌తో ప్రారంభించింది. బాలీవుడ్‌లో, ఎంఎస్ ధోని: ది అన్‌టోల్డ్ స్టోరీలో సుశాంత్ సింగ్ రాజ్‌పుత్ ప్రేయసిగా నటించింది. చైనీస్ చిత్రం కుంగ్ ఫూ యోగాలో జాకీ చాన్‌తో కలిసి నటించింది.



## '8 వసంతాలు'

### సోల్ ఫుల్ సెకండ్ సింగిల్

పాన్ ఇండియా నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ నిర్మించిన '8 వసంతాలు' ఫణీంద్ర నర్సెట్టి దర్శకత్వం వహించిన కాన్సెప్ట్-సెంట్రిక్ మూవీ. అనంతిక సనీల్‌కుమార్ లీడ్ రోల్ పోషించారు. ఇప్పటికే రిలీజైన ప్రమోషనల్ కంటెంట్ మంచి రెస్పాన్స్ వచ్చింది. ఫస్ట్ సింగిల్ 'అందమా అందమా' చార్ట్ బస్టర్ హిట్ అయ్యింది. ఈ రోజు సెకండ్ సింగిల్ పరిచయమిలా సాంగ్ ని రిలీజ్ చేశారు మేకర్స్. సోల్ ఫుల్ నెంబర్స్ కి పాపులరైన హేషమ్ అబ్దుల్ వహాబ్ ఒక బ్యూటీఫుల్ మెలోడీగా స్వరపరిచారు. వనమాలి రాసిన సాహిత్యం అద్భుతంగా వుంది. వెటరన్ సింగర్ కేఎస్ మెలోడీస్ వాయిస్ ఆడియన్స్ ని మెస్మరైజ్ చేసింది. ఆమె మాగ్నటిక్ వాయిస్ తో సాంగ్ నెక్స్ట్ కి వెళ్ళింది. సాంగ్ లో విజువల్స్ చాలా ప్లజెంట్ గా వున్నాయి. నవీన్ యెర్నేని,వై రవిశంకర్ నిర్మించిన 8 వసంతాలు సోల్ ఫుల్ సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ ఇవ్వబోతోంది. అరవింద్ ములే ప్రొడక్షన్ డిజైన్‌ను, శశాంక్ మాలి ఎడిటింగ్‌ను పర్యవేక్షిస్తున్నారు. బాబాసాయి కుమార్ మామిడిపల్లి ఎగ్జిక్యూటివ్ నిర్మాతగా వ్యవహరిస్తున్న ఈ చిత్రం ప్రేక్షకులను అద్భుతమైన కథనంతో ఆకట్టుకుంటుంది.

**PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD**, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. **PRINTED AT SPR PRINTING PRESS,** SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, **TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD,** SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. **EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232** RNI Registration No. **APTEL/2007/22044**